


మనసులో
# మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 190: సోమవారం 9 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు
# నేనే అంబాసిడర్



### మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ

మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి

వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం

### వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, మార్చి 8 :** ఈ ఏడాదిలో మరో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలు చేశామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటి నుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్ష అని సీఎం అన్నారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన

మిగతా 2 లో

# హిస్టరీ రిపీట్

మూడోసారి టీ20 విశ్వవిజేతగా భారత్




నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్ చారిత్రాత్మక విజయం

255 పరుగుల భారీ స్కోర్‌తో కివీస్‌పై ఒత్తిడి

96 పరుగుల తేడాతో కివీస్‌పై భారత్ ఘనవిజయం

19 ఓవర్లకు కివీస్ ఆలౌట్

టీ20 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించి, భారత్ చారిత్రాత్మక విజయం సాధించింది. వరుసగా రెండోసారి (2024, 2026) టైటిల్ కైవసం చేసుకున్న టీమిండియా, మొత్తం మూడుసార్లు (2007, 2024, 2026) ఈ పొట్టి ఫార్మాట్ ప్రపంచకప్‌ను గెలిచిన మొదటి జట్టుగా రికార్డు సృష్టించింది.

సౌక్ట్ మజిలో..





## ఇంటి కోసం పోరాడిన
# మహిళకు న్యాయం

2

### మహిళా దినోత్సవం రోజున బాధిత మహిళకు న్యాయం చేసిన కలెక్టర్

**మానవత్వంతో పరిమళించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ఒక మహిళ తన ఇంటిని తిరిగి పొందేందుకు చేసిన పోరాటానికి చివరికి న్యాయం లభించింది. అప్పుల పేరుతో జరిగిన అన్యాయానికి చెక్ పెట్టుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చర్యలు తీసుకోవడంతో బాధితురాలైన పేరం విజయకుమారి మళ్లీ తన ఇంటిలోకి చేరగలిగింది.

# రెస్టారెంట్లపై ఐటీ దాడులు

2



# మారణహోమం

పశ్చిమాసియాలో యుద్ధం ఉధృతి

**ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్, అమెరికా**

**16 బాలిస్టిక్ మిస్సైళ్లు, 117 డ్రోన్లతో ఇరాన్ ప్రతిదాడి**

4

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింతగా కమ్ముకున్నాయి. వారం రోజులుగా కొనసాగుతున్న పోరు పరాకాష్టకు చేరింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం కురిపించగా నగరం అగ్నిగుండంగా మారింది. మరోవైపు అమెరికాతో చర్చలు జరపబోమన్న ఇరాన్ ప్రకటనపై అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ప్రకటించారు. ఇరాన్‌కు మందుంది ముసళ్ల పండగ అంటూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు.



# ఇదేం పద్ధతి!

రాష్ట్రపతిని అగౌరవపరుస్తారా..

టీఎంసీ సర్కార్ తీరుపై ప్రధాని మోదీ ఫైర్

4



అక్కాచెల్లెళ్ల
## జలసమాధి

గొర్రెలను కడుగుతూ చెరువులో పడి మృతి గుడుపల్లె మండలంలో విషాదం

.. వివరాలు 2లో



### కల్తీ పాల ఘటనలో మరొకరు మృతి

.. వివరాలు 2లో

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# ఇంటి కోసం పోరాడిన మహిళకు న్యాయం

**మహిళా దినోత్సవం రోజున బాధిత మహిళకు న్యాయం చేసిన కలెక్టర్**

**మానవత్వం తో పరిమళించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, మార్చి 8:** అన్యాక్రాంతం అయిన తన ఇంటిని తిరిగి పొందేందుకు పోరాడిన మహిళకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా న్యాయం చేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం శాంతినగర్‌కు చెందిన పేరం విజయకుమారి తల్లిదండ్రులు ఒకరి వద్ద రూ.70 వేల అప్పు తీసుకున్నారు. వారు మరణించిన తరువాత అప్పు మొత్తం రూ.3 లక్షలుగా చేసి పత్రం రాయించుకున్నట్లు ఆమె తెలిపింది. మూడు సంవత్సరాల పాటు నెలకు రూ.9 వేల వడ్డీ చెల్లిస్తూ మొత్తం రూ.3 లక్షలు చెల్లించినప్పటికీ, ఇంకా రూ.50 వేల ఇవ్వాలని చెప్పి ఇంటి పత్రాలు ఇవ్వకుండా ఇల్లు ఆక్రమించుకున్నారని ఆమె వాపోయింది. దీంతో నాలుగు నెలల పాటు పిల్లలతో కలిసి బంధువుల ఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడిన విజయకుమారి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘ కమిషనర్‌కు విచారణ చేయాలని ఆదేశించారు. అధికారులు విచారణ జరిపి ఆక్రమణలో ఉన్న ఇంటిని విడిపించి విజయకుమారికి అప్పగించారు. ఇల్లు తిరిగి దక్కడంతో విజయకుమారి ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అప్పుల పేరుతో ప్రజలను వేధించడం, అధిక వడ్డీలు వసూలు చేయడం, బలవంతంగా పత్రాలపై సంతకాలు తీసుకోవడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు జరిగితే బాధితులు ధైర్యంగా అధికారులను సంప్రదించాలని సూచించారు.

# రెస్టారెంట్లపై ఐటీ దాడులు




**అమరావతి, మార్చి 8:** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రెస్టారెంట్లపై ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. రాజమండ్రి, నెల్లూరు, విశాఖపట్నం ప్రాంతాల్లోని పలు రెస్టారెంట్లలో ఐటీ సోదాలు చేపట్టారు. ట్యాక్స్ కట్టకుండా బిల్లులు ఎగ్గొడుతున్నారని ఈ రెస్టారెంట్ల, హోటళ్ల యాజమాన్యాలపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఆకస్మిక ఐటీ దాడులు జరిగాయి. ఈ క్రమంలో కంప్యూటర్ డేటాను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రధానంగా ఆన్‌లైన్ పేమెంట్స్, డిజిటల్ డేటాను పరిశీలిస్తున్నారు. ఇటీవల రూ.70వేల కోట్ల అమ్మకాల డిజిటల్ రికార్డులను పలు హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు తొలగించారని సమాచారం. ఈ క్రమంలో కీలక ఆధారాలని ఆదాయపన్ను శాఖ అధికారులు సేకరిస్తున్నారు. ఇటీవల నెల్లూరులోని శ్రీ వెంగమాంబ పంజాబీ ఫ్యామిలీ దాబాపై ఐటీ అధికారులు దాడులు చేశారు. కీలక ఆధారాలు సేకరించి, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అదే తరహాలో పన్ను ఎగ్గొడుతున్న సంస్థలని ఆదాయ పన్ను శాఖ అధికారులు గుర్తిస్తున్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.

# కల్తీ పాల ఘటనలో మరొకరు మృతి

**రాజమహేంద్రవరం:** కల్తీ పాల ఘటనలో మరొకరు మృత్యువాత పడ్డారు. రాజమండ్రి శివారు లాలాచెరువు ప్రాంతానికి చెందిన శానాపతుల రామలక్ష్మి(73) మృతి చెందారు. ఆదివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె ప్రాణం కోల్పోయారు. ఫిబ్రవరి 16వ తేదీ నుంచి డెల్టా హాస్పిటల్‌లో రామలక్ష్మి చికిత్స పొందుతున్న ఆమె.. ఈరోజు తుది శ్వాస విడిచారు. దాంతో కల్తీ పాల ఘటనలో మృతుల సంఖ్య 11కు చేరింది. అయితే అనధికారికంగా మృతుల సంఖ్య 12గా ఉంది. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఐదుగురు రోగులు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ముగ్గురు చిన్నారులున్నారు. కాగా, రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి 21 మంది ఆస్పత్రుల పాలైన విషయం తెలిసిందే. కల్తీ పాలు తాగి అస్వస్థతకు గురై, నగరంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో రోజుకొకరు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. రోజురోజుకూ మృతుల సంఖ్య పెరుగుతూండటం.. బాధిత కుటుంబాలను తీరని విషాదంలో ముంచుతోంది. మరోవైపు చికిత్స పొందుతున్న వారి పరిస్థితి సైతం విషమంగానే ఉంది. వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు. అయితే, వారి విషయంలో విశాఖపట్నం, హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణులు సైతం ఇప్పటికే చేతులెత్తేశారు. ప్రస్తుతం జరుగుతున్న చికిత్సే కొనసాగించాలంటూ ఉచిత సలహా ఇచ్చి వెనుదిరిగారు. తాజాగా మరొకరు మృతి చెందడంతో చికిత్స పొందుతున్న కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# ‘స్వయం’ బ్రాండ్ ఉత్పత్తులకు నేనే అంబాసిడర్

మొదటి పేజీ తరువాయి



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్ వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి ‘స్వయం ఏపీ’ లోగోను ఆవిష్కరించారు. ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ.10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు**

‘తెలుగింటి ఆడపడుచులకు, దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నా. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ఆరాధించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదు. ముఖ్యమంత్రిగానే కాదు..వ్యక్తిగతం గానూ ఆడబిడ్డలనూ అభిమానిస్తా. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి హక్కులు, న్యాయం, చర్యలు అనే కొత్త థీమ్‌ని ప్రవేశపెట్టారు. మహిళా హక్కులు కాపాడటం, చట్టపరంగా న్యాయం చేయడం, వారి ఉన్నతికి చర్యలు తీసుకోవడం ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేలా థీమ్‌ను తీసుకున్నాం. మంత్రివర్గంలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. దేశ అధ్యక్షురాలిగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మన ఆడ పడుచే. ఏటా బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనకు మారుపేరు మహిళలు. కుటుంబానికి వచ్చిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించే మన మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు. త్వరలో ఏపీ హైకోర్టుకు చీఫ్ జస్టిస్ కూడా మహిళే రాబోతున్నారు’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మహిళా సాధికారతకు బాటలు వేసింది ఎన్టీఆర్**

‘కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికే పనిచేస్తోంది. 2019-2024 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగి తీవ్రంగా నష్టపోయాం. పేదలకు న్యాయం చేయాలి, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తేవాలని కూటమిగా ఏర్పడ్డాం. మహిళలకు శక్తి సామర్థ్యాలను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మహిళల పేరుపైన మీద ఇంటి స్థలాలు, రుణాలు, సంక్షేమ పథకాలను ఇస్తున్నాం. మొదటగా ఆడబిడ్డలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. విద్యలో మహిళలను ప్రోత్సహించేందుకు పద్మావతీ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దానికి కొనసాగింపుగా కళాశాలల్లో, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు దీనికి సిద్ధంగా ఉండాలి. మహిళకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెడితే కొందరు వ్యతిరేకించారు. అయినా ఆడబిడ్డలు పైకి రావాలనే ఉద్దేశంతో ముందుకెళ్లాను. మగవాళ్ల కంటే ఎక్కువ ఆదాయం మహిళలు ఆర్జిస్తున్నారు. 1997లో ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే ఆలోచించి ఆడపిల్లల సంరక్షణ పథకం తెచ్చి రూ.5 వేలు డిపాజిట్ చేశాం. స్కూల్‌కు వెళ్లే 8, 9,10 తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించాను’ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**స్త్రీశక్తి ద్వారా ఇప్పటికి 50 కోట్ల బస్సు ప్రయాణాలు**

డ్వాక్రా, మెప్మా సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. . గృహ హింసపై డ్వాక్రా సంఘాల్లో చర్చ జరగాలి. ప్రతీ ఇంట్లో ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలది. ఎంతమంది బిడ్డలున్నా తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చి మహిళల్ని గౌరవించాం. స్త్రీశక్తి పథకంతో బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటికి 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. దీపం పథకంతో మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు 3 సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తున్నాం. అమెరికా-ఇరాన్ యుద్ధం మన మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో సిలిండర్ ధర పెరిగినా ఆడబిడ్డలకు ఉచితంగానే అందిస్తాం. గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పాం. ఇప్పటికి 1,12,686 మంది మహిళలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారు. డ్వాక్రా సభ్యులు, మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తారని, దీనివల్ల బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి’ అని ముఖ్యమంత్రి తెలిపారు.

**స్వయం బ్రాండ్లకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అవుతా**

‘ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని సంకల్పించాం. మన ఆడబిడ్డలు ఏదైనా మంచి పని కోసం సంకల్పం తీసుకున్నారంటే అది సాధించే వరకు వదలరు. ‘స్వయం ఏపీ బ్రాండ్’ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియోగించుకోవాలి. అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది ఉన్న డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది వినియోగించుకుంటారు. మన బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుంది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యం. మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారు. కావాల్సిన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యత నాది. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలది. మీ ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటాము. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. మహిళా పారిశ్రామికవేత్తలుగా నా భార్య, కోడలు సమర్థవంతంగా రాణిస్తున్నారు. హెరిటేజ్ నుంచి వస్తున్న సంపాదనతో నేను, లోకేష్ గౌరవంగా రాజకీయాలు చేస్తున్నాం. వారిలాగే ప్రతీ ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది నా ఆకాంక్ష. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తాం’ అని సీఎం ప్రకటించారు.

**మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సురక్షితం**

‘మహిళల ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళల్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతాం. మహిళా అభివృద్ధి కోసం ఓ బ్లూ ప్రింట్ రూపొందించాం. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలి. అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలన్నది నా కోరిక. మహిళా సంఘాలు, ఎంఎస్ఎంఈలు తయారు చేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన స్వయం బ్రాండ్‌ను ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడతాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పీ4 విధానం తీసుకొచ్చాం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారుచేశారు. మహిళలకు రక్షణ కరవైంది. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలి. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలి. సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయి. విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది’ అని సీఎం అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబమే అతిపెద్ద సంపద**

‘మనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. మన దేశానికి ఉమ్మడి కుటుంబాలే అతిపెద్ద సంపద. రేషన్, పెన్షన్, ఇంటి కోసం కుటుంబం విడిపోకూడదు. కుటుంబం వల్ల మనకు భద్రత వస్తుంది. పెద్ద వయసులో తల్లితండ్రులు ఒంటరిగా ఉండిపోతున్నారు. వృద్ధాప్య రేటు ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితి మారాలి. పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. అదనంగా పెన్షన్, కుటుంబాన్ని బట్టి డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 60 కేజీల వరకూ రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. 58 శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. కొందరు అసలు వద్దనుకుంటున్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొచ్చాం. ఇద్దరు పిల్లలు ఉంటే మహిళలకే కాకుండా మగవారికి కూడా రెండు నెలల పాటు మెటర్నిటీ సెలవులిస్తాం. రాష్ట్రంలో ఆదాయం పెరగాలంటే అభివృద్ధి జరగాలి. అది సుపరిపాలనతోనే సాధ్యం’ అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు.

# అక్కాచెల్లెళ్ల జలసమాధి

**గొర్రెలను కడుగుతూ చెరువులో పడి మృతి**

**గుడుపల్లె మండలంలో విషాదం**

**గుడుపల్లె, మార్చి 8:** సరదాగా తండ్రికి సాయం చేద్దామని వెళ్లిన ఆ అక్కాచెల్లెళ్లను జలగండం బలితీసుకుంది. గొర్రెలను కడిగే క్రమంలో ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఇద్దరు సోదరీమణులు మృతి చెందిన ఘటన యామిగానిపల్లె పంచాయతీ సరిగప్పకొటాలు గ్రామంలో తీరని శోకాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మునివెంకటప్ప, భూలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్దమ్మాయి పునిత (18) కుప్పం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, చిన్నమ్మాయి శ్రావణి (15) యామిగానిపల్లె ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. తండ్రి వృత్తిరీత్యా గొర్రెల కాపరి. ఆదివారం కావడంతో తండ్రికి తోడుగా ఇద్దరు కుమార్తెలు గొర్రెలను మేపడానికి గుట్టలకు వెళ్లారు.



**కాపాడబోయి ఇద్దరూ..**

మధ్యాహ్నం సమయంలో గొర్రెలను సమీపంలోని శెట్టి చెరువు వద్దకు తీసుకెళ్లి నీరు తాగించారు. అనంతరం గొర్రెలను చెరువులో కడగాలని తండ్రి తన కుమార్తెలకు చెప్పారు. ఈ క్రమంలో గొర్రెలను కడుగుతుండగా ప్రమాదవశాత్తూ శ్రావణి కాలుజారి లోతుగా ఉన్న గుంతలో పడిపోయింది. అది గమనించిన అక్క పునిత, తన చెల్లిని కాపాడే ప్రయత్నంలో తను కూడా నీటిలో మునిగిపోయింది. గట్టుపై ఉన్న తండ్రి మునివెంకటప్పకు ఈత రాకపోవడంతో, ఆర్తనాదాలు చేస్తూ పరుగున వెళ్లి గ్రామస్థులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని చెరువులో గాలించి ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. అప్పటికే వారు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కళ్లముందే కన్నబిడ్డలు జలసమాధి కావడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్న తీరు అక్కడి వారిని కలిచివేసింది.

# టీమ్ ఇండియాపై నారా లోకేష్ ప్రశంసల జల్లు!

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించి, వరుసగా రెండోసారి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఈ అద్భుత విజయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, భారత జట్టు ప్రదర్శనను “అద్భుతం” అని కొనియాడారు. స్టేడియంలోని లక్షకు పైగా అభిమానుల మధ్య టీమ్ ఇండియా కప్‌ను కైవసం చేసుకోవడం, స్వయంగా స్టేడియం లో ఆ మధురమైన దృశ్యాన్ని చూడడం మర్చిపోలేని ఘట్టమని ఆయన పేర్కొన్నారు.








# విశాఖ పోర్టు చరిత్రలోనే తొలిసారి..

**నడి సముద్రం నుండి వెనక్కి 10,000 కంటైనర్లు.!**

**హర్మూస్ జలసంధి ఉద్రిక్తతలతో ఆగిపోయిన నౌకలు**

**విశాఖ పోర్టుకు తిరిగి వస్తున్న 10,000 కంటైనర్లు**

**ఎగుమతిదారులకు భారీ నిర్వహణ ఖర్చుల భారం**

**సీఫుడ్ , ఫార్మా ఎగుమతులపై నాణ్యత ఆందోళనలు**

**వైజాగ్:** పశ్చిమాసియాలో మండుతున్న యుద్ధ జ్వాలలు అంతర్జాతీయ సముద్ర వాణిజ్యంపై కోలుకోలేని దెబ్బ కొడుతున్నాయి. హర్మూస్ జలసంధిలో నెలకొన్న అనిశ్చితి కారణంగా, విశాఖ పోర్టు నుండి ఎగుమతి అయిన వేలాది కంటైనర్లు తమ గమ్యస్థానాలకు చేరలేక మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణం ప్రమాదకరమని భావించిన అధికారులు, నౌకలను తిరిగి వెనక్కి రప్పిస్తున్నారు. విశాఖ పోర్టు చరిత్రలోనే ఎగుమతి అయిన సరుకు ఈ స్థాయిలో రివర్స్ రావడం ఇదే మొదటిసారి. సుమారు 10,000 కంటైనర్లు తిరిగి విశాఖ తీరానికి చేరుకోనున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. విశాఖ నుండి ప్రధానంగా సీఫుడ్ (రొయ్యలు, చేపలు), ఫార్మా ఉత్పత్తులు, , జీడిపప్పు వంటి విలువైన సరుకులు ఎగుమతి అవుతుంటాయి. ఈ సరుకులు పాడవకుండా ఉండాలంటే వాటిని నిరంతరం శీతలీకరణ యంత్రాల్లో (=వటతీఅస్త్రవతీఫ్వఎ జశీఙుఱఅవతీం) ఉంచాలి. అయితే, వీటిని యార్డుల్లో భద్రపరచడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఒక్కో కంటైనర్‌కు రోజుకు సుమారు □5,000 వరకు విద్యుత్ బిల్లు అయ్యే అవకాశం ఉందని లెక్కగట్టారు. దీనివల్ల వచ్చే లాభం కంటే నిర్వహణ ఖర్చే ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. ఒకేసారి వేల సంఖ్యలో కంటైనర్లు తిరిగి వస్తుండటంతో పోర్టులో స్థల కొరత ఏర్పడింది. ఈ కంటైనర్లను ఉంచడానికి కనీసం 16,000 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ టెర్మినల్ అధికారులు పోర్ట్ ట్రస్ట్‌కు లేఖ రాశారు. ఈ అసాధారణ పరిస్థితిని ఎదుర్కోవడానికి కస్టమ్స్ చీఫ్ కమిషనర్ ఎగుమతిదారులు , టెర్మినల్ నిర్వాహకులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. సాధారణంగా ఎగుమతి అయ్యే సరుకుపై ఉండే నిబంధనలు, తిరిగి వచ్చే సరుకుకు వర్తించవు కాబట్టి, కస్టమ్స్ విభాగం కొత్త గైడ్‌లైన్స్‌ను రూపొందించే పనిలో పడింది. ఎగుమతిదారుల ప్రధాన ఆందోళన సరుకు నాణ్యతపైనే ఉంది. ముఖ్యంగా సముద్ర ఉత్పత్తులను 3 నుండి 5 రోజులకు మించి నిల్వ చేయడం కష్టసాధ్యం. నౌక ప్రయాణంలో ఉన్నప్పుడు ఉండే అత్యాధునిక ప్రిజర్వేషన్ సౌకర్యాలు, పోర్టులోని యార్డుల్లో ఉండకపోవచ్చు. దీనివల్ల వేల కోట్ల రూపాయల విలువైన ఆహార ఉత్పత్తులు చెడిపోయే ప్రమాదం ఉంది. యుద్ధం కారణంగా అరేబియా సముద్రం , గల్ఫ్ దేశాల వైపు వెళ్లే మార్గాల్లో అనిశ్చితి కొనసాగుతున్నంత కాలం, ఈ ఎగుమతులకు మోక్షం లభించేలా కనిపించడం లేదు.

# టీటీడీ కీలక నిర్ణయం

**ఇకపై ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

**టీటీడీ డిజిటల్ ప్రొక్యూర్‌మెంట్**

**టెండర్ పోర్టల్ అభివృద్ధిపై ఫోకస్**

**టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ, నిత్యాన్నదానం కోసం ఉపయోగించే దినుసుల కొనుగోలు వ్యవస్థను ప్రక్షాళన చేస్తోంది. ఈ మేరకు అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఒక సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంను అభివృద్ధి చేసింది. ఈ మేరకు టీటీడీ అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్ష చేశారు.**



**తిరుమల:** టీటీడీలో వస్తువుల కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో డిజిటల్ ప్రొక్యూర్‌మెంట్, టెండర్ పోర్టల్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 'ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు, టెండర్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు పలు ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేడియంట్ ఇన్ఫోనెట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన వెబ్ సైట్ ప్రోటోటైప్, డిజైన్ పై అధికారులతో కలిసి చర్చించారు' అని టీటీడీ తెలిపింది. 'టెండర్ ప్రక్రియలో పాల్గొనదలిచిన సరఫరాదారులు ముందుగా పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు కావాలి. నమోదైన సరఫరాదారుల వివరాలు, అర్హతలు మరియు నేపథ్యాన్ని పూర్తిగా పరిశీలించి అర్హత కలిగిన సరఫరాదారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారు. భవిష్యత్ కొనుగోలు ప్రక్రియలకు ఉపయోగపడే విధంగా ధ్రువీకరించిన సరఫరాదారుల విశ్వసనీయ డేటాబేస్ రూపొందించబడుతుంది. ఈ వ్యవస్థ ద్వారా నకిలీ సరఫరాదారులు, మధ్యవర్తులను గుర్తించి తొలగించడం సాధ్యమవుతుంది. దీంతో టెండర్లలో నిజమైన సరఫరాదారులకు సమాన అవకాశాలు కల్పించబడతాయి. మార్కెట్ ధోరణులు, ధరల మార్పులు, సరఫరా పరిస్థితులను విశ్లేషించేందుకు ఏఐ సాంకేతికతను ఉపయోగించి మెరుగైన కొనుగోలు నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుంది' అన్నారు. 'టెండర్ ప్రక్రియ, సరఫరా నిర్వహణ, చెల్లింపుల వ్యవస్థలను ఒకే వేదికపై సమగ్రంగా అనుసంధానమవుతాయి. డిజిటల్ విధానంలో చెల్లింపులు వేగంగా జరిగేలా ఈ వ్యవస్థ సహకరిస్తుంది. దీని ద్వారా సరఫరాదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. పారదర్శక వ్యవస్థ కారణంగా ఎక్కువ మంది అర్హత కలిగిన సరఫరాదారులు టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా, సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో అడిషనల్ ఎఫ్ఏసీఏవో రవిప్రసాద్, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ వెంకట రమణ, టీటీడీ ప్రొక్యూర్ మెంట్ జీఎం పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 13వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో మార్చి 17 నుండి 25వ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మార్చి 13న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.



# కేజీహెచ్‌లో దారుణం

**వైద్యుల నిర్లక్షానికి బాలుడు బలి!**

**ఆందోళన చేస్తున్న బాలుడి తల్లిదండ్రులు**

**వైజాగ్:** విశాఖ కేజీహెచ్‌లో దారుణం చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్షానికి ఓ బాలుడి ప్రాణం బలైంది. కాలు విరిగిందని ఆస్పత్రికు తీసుకొస్తే కోమాలోకి వెళ్లాడు బాలుడు. 6 ఏళ్ల బాలుడు ఆర్థోపెడిక్ వార్డులో చికిత్స పొందుతు మృతి చెందాడు. దాంతో పెద్దాసుపత్రిలో మరోసారి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్యం బయటపడింది. బాలుడి మృతితో తల్లిదండ్రులు ఆందోళన చేశారు. వైద్య సేవలు లోపం వల్లే తమ బిడ్డ చనిపోయాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు రోజుల క్రితం ద్వారకానగర్ నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో ఆడుకుంటూ ఆరేళ్ళ అక్షయ్ కుమార్ గోతిలో పడి ప్రమాదానికి గురయ్యాడు. ఈనెల 4 సాయంత్రం కేజీహెచ్‌కు కుటుంబ సభ్యులు అతడ్ని తరలించారు. ఆపరేషన్ తర్వాత కూడా తమ బిడ్డ కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాలుడికి ఫిట్స్ వచ్చినా సరిగ్గా రెస్పాండ్ అవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలుడి తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# ముహూర్తం వేళ వధువు షాక్

**పెళ్లి పీటల మీద నుంచి ప్రియుడి చెంతకు..**



**మైలవరం, మార్చి 8:** పెళ్లి వేడుకలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. మంగళ సూత్రం కట్టే సరిగ్గా అదే సమయంలో వధువు పెళ్లి పీటల మీద నుంచి లేచి ప్రియుడి చేయి అందుకోవడంతో వివాహం అర్థాంతరంగా నిలిచిపోయింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఒక గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ఉత్కంఠభరిత ఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలోని ఒక కళ్యాణ మండపంలో వివాహ వేడుక అట్టహాసంగా జరుగుతోంది. బంధువుల కోలాహలం, మంగళ వాయిద్యాల మధ్య వధూవరులు జీలకర్ర బెల్లం కూడా పెట్టుకున్నారు. పురోహితుడు మంత్రోచ్చారణల మధ్య వరుడికి మంగళసూత్రాన్ని అందిస్తుండగా.. ఒక్కసారిగా ఓ యువకుడు మండపం వద్దకు వచ్చాడు. అతడిని చూడగానే వధువు తన పెళ్లి పీటలను వదిలి, నేరుగా వెళ్లి ఆ యువకుడి పక్కన నిల్చుంది. తామిద్దరం ప్రేమించుకుంటున్నామని, తనని పెళ్లి చేసుకోలేనని వధువు స్పష్టం చేయడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.

**రూ. 20 లక్షల ఖర్చు.. కన్నీరు మున్నీరైన వరుడి కుటుంబం**

ఈ హఠాత్పరిణామంతో వరుడి తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. పెళ్లి కోసం ఇప్పటికే సుమారు రూ. 20 లక్షలు ఖర్చు చేశామని, వేల మందికి విందు భోజనాలు కూడా ఏర్పాటు చేశామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతా అయ్యాక తమ పరువు తీశారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వధువు తీరుతో ఆగ్రహించిన వరుడి బంధువులు యువకుడిపై దాడికి దిగడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. పెద్దల సమక్షంలో జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం వివాదం ఒక కొలిక్కి వచ్చినప్పటికీ, లక్షల రూపాయల ఆర్థిక నష్టం, అంతకు మించి జరిగిన పరువు నష్టం ఆ కుటుంబంలో తీరని వేదనను మిగిల్చింది.

# భానుడి భగభగలు

**మార్చిలోనే ఇలా అయితే.. ఏప్రిల్, మేలో ఎలా?**




**తెలుగు రాష్ట్రాలపై భానుడు ప్రతాపం చూపుతున్నాడు. మార్చి నెలలోనే పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏమిటనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు ఆదివారం రోజున ఏపీలో అత్యధికంగా నంద్యాలలో 41.59 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పలు సూచనలు చేసింది. ఎండల కారణంగా పలు జాగ్రత్తలు సూచించింది.**

**అమరావతి:** తెలుగు రాష్ట్రాలలో మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెల మొదటి వారంలోనే భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం నుంచే ఎండ తాకిడి మొదలైపోతోంది. మధ్యాహ్నానికి సూర్య ప్రతాపం మరింత పెరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కబోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పది గంటలు దాటితే ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం రోజు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాలలో అత్యధికంగా 41.59 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పార్వతీపురం మన్యంలో 41 డిగ్రీలు, తిరుపతిలో 40 డిగ్రీ, కర్నూలులో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటితే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు పలు సూచనలు చేసింది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, అలాగే వేడిగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చి నుంచే ఎండలు పెరుగుతాయని.. వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చిలో శ్రీకాకుళం, మార్కాపురం, నంద్యాల, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, అన్నమయ్య ,శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. గుంటూరు, కృష్ణా, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మార్చి, మే నెల మధ్యలో ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు తప్ప.. మిగతా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో.. ఇంటి వాతావరణం చల్లగా ఉండేలా చూసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. పైకప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ వంటి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచటం సహా గాలి తగిలేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగులు వెంట తీసుకెళ్లాలని.. కాటన్ వస్త్రాలు ధరించాలని సూచించింది. కర్చీఫ్, టోపీలు ధరించాలని, కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని సూచించింది. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఇంట్లోనే ఉండాలని జాగ్రత్తలు చెప్పింది. డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఓఆర్ఎస్, ద్రవపదార్థాలు స్వీకరించాలని సూచించింది.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## సంపాదకీయం

# భారత్‌తో స్నేహం కోరుతున్న చైనా..

### భారత్‌తో స్నేహం కోరుకుంటున్న చైనా..

### ప్రత్యర్థులం కాదంటూ డ్రాగన్ మంత్రి కీలక వ్యాఖ్యలు

**భారత్, చైనాలు ప్రత్యర్థులుగా కాకుండా స్నేహపూర్వక దేశాలుగా ఉండాలని డ్రాగన్ ఆకాంక్షించింది. రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సహకారం పెరగాలని.. ఒక దేశ అభివృద్ధిని మరో దేశం అవకాశంగా చూడాలని తెలిపింది. మోదీ-జిన్‌పింగ్ భేటీల తర్వాత మంచి సంబంధాలు పెరిగాయని.. వాణిజ్యం గరిష్ఠ స్థాయికి చేరున్నట్లు తెలిపింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయ ఉద్రిక్తతల వేళ భారత్‌తో స్నేహం కోసం ఆరాటపడుతున్న చైనా.. సరిహద్దుల్లో శాంతిని కొనసాగిస్తూ, అభివృద్ధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చింది.**

అంతర్జాతీయ రాజకీయాల్లో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు సరిహద్దుల్లో కత్తులు దూసిన చైనా.. ఇప్పుడు భారత్‌తో స్నేహం కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు.. ప్రపంచ ఆర్థిక పరిణామాలతో చైనాను ఆలోచనలో పడినట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీజింగ్‌లో జరిగిన 14వ నేషనల్ కాంగ్రెస్ సెషన్ సందర్భంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా భారత్, చైనాలు ఒకరినొకరు శత్రువులుగా చూసుకోవాల్సిన అవసరం లేదని వాంగ్ యీ తేల్చి చెప్పారు. భారత్, చైనాలు ప్రత్యర్థులు కాదని.. అభివృద్ధిలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. ఒకరికి మరొకరు ముప్పు అని భావించకుండా.. ఒకరి అభివృద్ధి మరొకరికి అవకాశంగా మారాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు గ్లోబల్ సౌత్‌లో కీలక సభ్యులు అని.. సాంస్కృతికంగా మంచి సంబంధాలను కలిగి ఉన్నాయని గుర్తు చేశారు.

### మోదీ-జిన్‌పింగ్ భేటీతో మారిన చిత్రం

2020 గల్వాన్ లోయలో ఉద్రిక్తతల తర్వాత భారత్-చైనా మధ్య సంబంధాలు దారుణంగా పడిపోయాయి. అయితే గతేడాది కజాన్ వేదికగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అయిన తర్వాత పరిస్థితుల్లో మార్పు ప్రారంభమైంది. ఆ తర్వాత గతేడాది తియాంజిన్‌లో జరిగిన సమావేశం భారత్, చైనా సంబంధాలను మరింత బలోపేతం చేసిందని వాంగ్ యీ తెలిపారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య వాణిజ్యం గరిష్ట స్థాయికి చేరుకోవడం విశేషమని అన్నారు. సరిహద్దుల్లో శాంతిని కొనసాగిస్తూ.. అభివృద్ధిపై దృష్టి సారించాలని చైనా కోరుకుంటోంది. ప్రస్తుతం ఆర్థిక ఒత్తిడితో చైనా సతమతం అవుతోంది. అదే సమయంలో అగ్రరాజ్యం అమెరికా విధిస్తున్న ఆంక్షలు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం వంటి పరిణామాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో భారత్ వంటి అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశంతో కయ్యానికి దిగడం మరింత ప్రమాదకరమని భావిస్తున్న చైనా.. మనతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడమే లాభదాయకమని యోచిస్తోంది. ఈ ఏడాది బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. వచ్చే ఏడాది చైనా ఆ బాధ్యతలు చేపట్టనుంది. ఈ వేదిక ద్వారా భారత్ చైనా దేశాలు కలిసి పనిచేయాలని వాంగ్ యీ పిలుపునిచ్చారు. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా.. పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే ఆసియా పునరుజ్జీవనం సాధ్యం అవుతుందని వాంగ్ యీ అభిప్రాయం వ్యక్తం చేశారు.





**డాక్టర్ కంచర్ల అచ్యుత రావు**
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# టెహ్రాన్‌లో మారణహోమం

- పశ్చిమాసియాలో యుద్ధం ఉధృతి
- ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్, అమెరికా
- 16 బాలిస్టిక్ మిస్సైళ్లు, 117 డ్రోన్లతో ఇరాన్ ప్రతిదాడి



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడమే కాదు, ఇప్పుడు అగ్నిపర్వతంలా బద్దలయ్యాయి. గత వారం రోజులుగా సాగుతున్న ఉద్రిక్తతలు ఆదివారంతో పరాకాష్టకు చేరాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం కురిపించడంతో ఆ నగరం ఒక్కసారిగా అగ్నిగుండంగా మారిపోయింది. ఎటు చూసినా పేలుళ్ల శబ్దాలు, మంటల పొగలతో యుద్ధ భయానక దృశ్యాలు కళ్లముందు కదలాడుతున్నాయి. ముఖ్యంగా టెహ్రాన్ తూర్పు, దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు కనికరం లేకుండా విరుచుకుపడ్డాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన అనేక యుద్ధ విమానాలు నేలమట్టమవడమే కాకుండా, ఆ దేశ ఆర్థిక మూలధారమైన భారీ చమురు నిల్వ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధంలో మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు. అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదన్న ఇరాన్ ప్రకటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని, ఆ దేశాన్ని బేషరతుగా లొంగిపోయేలా చేస్తామని శపథం చేశారు. భూమిపై ఉన్న ఒక పెద్ద క్యాన్సర్‌ను తాము తొలగిస్తున్నామని, తాము చేస్తున్న ఈ పని కేవలం అమెరికా, ఇజ్రాయెల్‌కు మాత్రమే కాకుండా యావత్ ప్రపంచానికి మేలు చేస్తుందని ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం. మినాబ్‌లోని బాలికల పాఠశాలపై ఇరానే దాడి చేసిందన్న తీవ్ర ఆరోపణలు చేసిన ట్రంప్, ఇరాన్ నౌకాదళాన్ని తాము ఇప్పటికే పూర్తిగా తుడిచిపెట్టేశామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెన్యామిన్ నెతన్యాహు తనదైన శైలిలో హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌కు "ముందుంది ముసళ్ల పండగ" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు యుద్ధం ఎంత తీవ్రస్థాయికి చేరుతుందో సూచిస్తున్నాయి. కేవలం శనివారం ఒక్క రోజే ఇరాన్‌లోని 300 లక్ష్యాలపై దాడులు చేశామని ప్రకటించిన ఇజ్రాయెల్, యుద్ధం ఇక్కడితో ఆగదని స్పష్టం చేసింది. తదుపరి దశలో ఇరాన్‌కు ఊహించని "సర్ప్రైజ్‌లు" ఇస్తామని నెతన్యాహు ప్రకటించడంతో, పశ్చిమాసియాలో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధ తంత్రంలో బ్రిటన్ సహకరించకపోవడంపై ట్రంప్ అసహనం వ్యక్తం చేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. యుద్ధం కేవలం ఇరాన్, ఇజ్రాయెల్ సరిహద్దులకే పరిమితం కాకుండా గల్ఫ్ దేశాలకు కూడా పాకింది. ఆదివారం ఉదయం ఇరాన్ నుంచి ప్రయోగించిన 16 బాలిస్టిక్ క్షిపణులు, 117కు పైగా డ్రోన్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైపు దూసుకొచ్చాయి. అయితే యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ అప్రమత్తంగా వ్యవహరించి అన్ని క్షిపణులను విజయవంతంగా అడ్డుకుంది. మెజారిటీ డ్రోన్లను కూల్చివేసినా, నాలుగు డ్రోన్లు తమ భూభాగంలో పడ్డాయని యూఏఈ అధికారులు ధ్రువీకరించారు. ఇటువంటి ముప్పులను ఎదుర్కోవడానికి తమ సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ దాడుల ప్రభావంతో దుబాయ్‌లోని ప్రసిద్ధ 23 మెరినా టవర్ దెబ్బతినడం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. గత రాత్రి బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరం, ఇరాక్‌లోని అమెరికా ఎంబసీ, ఇర్బిల్ విమానాశ్రయంపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. పొరుగు దేశాల నుంచి తమపై దాడులు జరిగితే తాము ఊరుకోబోమని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఇతర దేశాల ప్రజలకు హాని చేయడం తమ ఉద్దేశం కాదని, కేవలం తమ ఆత్మరక్షణ కోసమే స్పందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన ఆయన, తమ పొరుగు దేశాలకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరడం విశేషం.

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణలు



**టెహ్రాన్, మార్చి 7:** గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణలు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆ దేశం తాజా ప్రకటనతో ఉద్రిక్తతలు సడలే అవకాశం ఉంది. ఘర్షణల కారణంగా పొరుగుదేశాల్లో అనిశ్చితి తలెత్తడంపైనా పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సంక్షోభం మరింత విస్తరించాలని ఇరాన్ కోరుకోవడం లేదని అన్నారు. 'ఇరాన్ జరిపిన దాడులకు పొరుగు దేశాలకు వ్యక్తిగతంగా, ఇరాన్ తరఫున క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను' అని ఆయన పేర్కొన్నట్టు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. పొరుగుదేశాలపై దాడులు చేయమని ఇరాన్ అధ్యక్షుడు ఓవైపు చెబుతూనే మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నడూ లొంగిపోరని, ఇరాన్‌ను లొంగదీసు కోవచ్చని అనుకునే వాళ్లు ఎప్పటికీ సక్సెస్ కారని, తమ దేశాన్ని తాము కాపాడుకుంటామని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాగా, పొరుగుదేశాలపై దాడి చేయమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించిన ప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్లు వినిపిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్‌లను ఎయిర్ డిఫెన్స్ సిస్టంలు అడ్డుకుంటున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయం సమీపంలో పెద్ద శబ్దం వినిపించడంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆపరేషన్లను శనివారం నాడు నిలిపివేశారు. ఇది చిన్న ఘటనేనని, అయితే ప్రయాణికుల భద్రత రీత్యా విమాన సర్వీసులను రద్దు చేశామని అధికారులు తెలిపారు. తాజా ఘర్షణల్లో ప్రాణనష్టం కూడా భారీగానే ఉన్నట్టు చెబుతున్నారు. ఇరాన్‌లో 1,200మంది ప్రాణాలు కోల్పోగా, లెబనాన్‌లో సుమారు 200 మంది ఇజ్రాయెల్‌లో డజను మంది ప్రాణాలు కోల్పోయారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఆరుగురు అమెరికా సైనికులు మరణించినట్టు చెబుతున్నారు. గల్ఫ్ వ్యాప్తంగా ఎయిర్ ట్రావెల్‌కు అంతరాయం కలగడంతో వేలాది విమానాలు రద్దవుతున్నాయి. క్షిపణులు, డ్రోన్ దాడుల భయంలో పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి.

# ఇదేం పద్దతి!

### రాష్ట్రపతిని అగౌరవపరుస్తారా..

## టీఎంసీ సర్కార్ తీరుపై ప్రధాని మోదీ ఫైర్



**ఢిల్లీ:** బెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అగౌరవపరిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ఇది సిగ్గుచేటు అని అన్నారు. బెంగాల్‌లోని సిలిగురిలో రాష్ట్రపతి సమావేశానికి వేదిక లేకపోవడం, ప్రోటోకాల్ లేకపోవడంపై రాష్ట్రపతి కలతచెందారు. "బహుశా రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల సంక్షేమం గురించి పట్టింపు లేదు, అందుకే ఇక్కడికి రాకుండా అడ్డుకున్నారు." అని రాష్ట్రపతి ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రకటనపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డారు. "ఇది సిగ్గుచేటు, ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు. ప్రజాస్వామ్యంలో గిరిజన వర్గాల సాధికారతపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ నిరాశ చెందారు. గిరిజన సమాజం నుండి వచ్చిన రాష్ట్రపతి వ్యక్తం చేసిన బాధ, ఆవేదన భారతదేశ ప్రజలను తీవ్రంగా బాధపెట్టింది" అని ప్రధాని అన్నారు. బెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం నిజంగా అన్ని పరిమితులను దాటిందని ఆయన అన్నారు. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానానికి వారి ప్రభుత్వం బాధ్యత వహించాలి. శాంతల్ సంస్కృతి వంటి ముఖ్యమైన అంశాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని ప్రధాన మంత్రి మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతిని స్వాగతించడానికి ముఖ్యమంత్రి కానీ, మరే ఇతర మంత్రి కూడా హాజరు కాలేదు. బాగ్డోగ్రా విమానాశ్రయానికి సమీపంలోని గోసాయ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి రాష్ట్రపతి హాజరయ్యారు. కానీ రాష్ట్ర యంత్రాంగం అక్కడ కార్యక్రమానికి అనుమతి నిరాకరించారు. భద్రత, ఇతర లాజిస్టికల్ కారణాలను చూపుతూ అధికారులు వేదికను బాగ్డోగ్రా విమానాశ్రయం సమీపంలోని గోసాయిపూర్ కు మార్చారు. అంతేకాదు విమానాశ్రయంలో రాష్ట్రపతిని స్వాగతించడానికి హాజరైన ఏకైక ప్రతినిధి సిలిగురి మేయర్ గౌతమ్ దేబ్. ప్రోటోకాల్ ప్రకారం, ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర ప్రభుత్వ మంత్రి సాధారణంగా రాష్ట్రపతిని స్వాగతించడానికి హాజరవుతారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. రాష్ట్రపతి పదవి రాజకీయాలకు అతీతమని, ఈ పదవి పవిత్రతను ఎల్లప్పుడూ గౌరవించాలని ప్రధాని మోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం, ఇప్పటికైనా జ్ఞానానికి వస్తాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం: ధర్మేంద్ర ప్రధాన్

డార్జిలింగ్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యక్తం చేసిన ఆందోళనలు పరిపాలనా వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతున్నాయి అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి స్వయంగా ఏర్పాట్లపై బాధ వ్యక్తం చేయాల్సి రావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని పేర్కొన్నారు. రాష్ట్రపతి కార్యాలయంపై నిర్లక్ష్యం లేదా అవమానం దేశ గౌరవానికే భంగం కలిగిస్తుందని ఆయన అన్నారు. రాజ్యాంగ పదవుల గౌరవం ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉండాలని, ఆదివాసీ సమాజాన్ని గౌరవించే కార్యక్రమాలు మరింత బాధ్యతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని ట్వీట్‌లో తెలిపారు.

### ఇది టీఎంసీ ప్రభుత్వంలోని కుళ్ళు బయటపడింది: అమిత్ షా

బెంగాల్ సర్కార్ తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఘాటుగా విమర్శించారు. రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించడం దారుణమన్నారు. "రాష్ట్రపతి ప్రోటోకాల్ పట్ల స్పష్టమైన నిర్లక్ష్యం చూపించారని, దేశ ప్రథమ పౌరురాలిని అవమానించారని" ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్‌ఖాతాలో లో ఒక పోస్ట్‌లో, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అరాచక ప్రవర్తనగా అభివర్ణించారు. ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వ పనితీరును బయటపెట్టిందని, ఇది రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించినట్లే అన్నారు. రాష్ట్రపతిని అగౌరవపరిచారని ఆరోపించారు. "ఇది టిఎంసి ప్రభుత్వంలోని కుళ్ళును బయటపెడుతుంది. ఇది పౌరుల రాజ్యాంగ హక్కులను ఇష్టానుసారంగా ఉల్లంఘించడమే కాకుండా, భారత రాష్ట్రపతిని నిరంకుశత్వంతో వ్యవహరించారు" అని కేంద్ర హోం మంత్రి అన్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవికి చూపిన అగౌరవం.. దేశానికి, భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అమిత్ షా అన్నారు. నేడు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి పౌరుడు తీవ్ర బాధతో ఉన్నారు" అని ఆయన అన్నారు. అయితే , బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీకి వివాదాలు కొత్త కాదు.. కేంద్రంతో మొదలైన వివాదం ఈసీకి చేరుకుంది. తరువాత గవర్నర్‌తో కూడా ఆమె చాలా సార్లు గొడవ పడ్డారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్రపతి ప్రోటోకాల్ వివాదంలో దీదీ ఇరుక్కోవడం సంచలనం రేపింది.

# అనకాపల్లి లో ఆధ్యాత్మిక సందడి

- అత్యంత వైభవం గా శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం
- రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు చే ప్రత్యేక పూజలు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధ్వర్యంలో పలువురు ప్రముఖులకు మేళతాళాలు, పూర్ణకుంభంతో సాదర స్వాగతం
- విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎంపీ సిఎం రమేష్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్ లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్యబాబు, మళ్ళ సురేంద్ర,- పి.వి.జి కుమార్ తదితరులు చే పూజా కార్యక్రమం





**అనకాపల్లి, మార్చి 8 (మనసులో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి నూతన ఆలయ పునఃప్రతిష్ట, రాజగోపుర కలశ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రతిష్టా మహోత్సవాలతో అనకాపల్లి లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ముందుగా స్థానిక గవరపాలెం లో వెలసిన అమ్మవారి ఆధ్యాత్మిక వేడుక లలో రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు హజరయ్యారు. ఆలయ ప్రాంగణాని కి చేరుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులకు అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మేళతాళాలు, పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన ప్రధాన ఆలయ మండపంలో నిర్వహించిన పసిడి కలశాల నీరాజనం, కలశ ప్రతిష్టా కార్యక్రమాల్లో వారు శాస్త్రోక్తంగా పాలుపంచుకుని, అమ్మవారి ని దర్శించుకున్న స్పీకర్ దంపతులు పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు సమర్పించి విశిష్ట పూజలు నిర్వహించారు. శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు, రేజేటి సీతారామాచార్యులు, రేజేటి గోప అప్పలాచార్యులు (చక్రవర్తి ) తదితర వేదపండితులతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మెన్ పి.వి.జి కుమార్, డిసిఎంఎస్ ఛైర్మెన్ కోట్ని బాలాజీ, అనకాపల్లి జనసేన ఇంచార్జి భీమరశెట్టి రాంకీ తదితరులు హజరయి, అమ్మవారి కి ప్రత్యేక పూజలు జరిపారు. కాగా ఈ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో పులకించింది. కోలాటాలు, శక్తి వేషధారణలు, భరతనాట్య ప్రదర్శనలు, కేరళ డప్పు వాయిద్యాల హోరుతో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో అనకాపల్లి పురవీధులు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో దేవదాయ శాఖ ఆర్ జె సి వేంద్ర తినాధరావు, దేవాదాయ ధర్మదాయ డిప్యూటీ కమిషనర్ ఎస్ సుజాత, ఆలయ సహాయ కమిషనర్, ఈఓ యాళ్ళశ్రీధర్,జిల్లా సహాయ కమిషనర్ కె.ఎల్ సుధారాణి, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, అలయ సిబ్బంది,అర్చకులు, అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి..

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**విజయనగరం : (మనసులోమాట జిల్లా ప్రతినిధి:) మార్చ్ 08 ::** మహిళలు బలంగా ఉంటేనే కుటుంబం, జిల్లా, రాష్ట్రం మరియు దేశం బలంగా ఉంటాయని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను గత రెండు సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్నానని, మహిళలతో నిరంతరం మాట్లాడే అవకాశం లభించిందని అన్నారు. తన జీవితంలో తల్లి, అక్క, భార్య, చిన్న కుమార్తె ఉన్నారని, మహిళలు కుటుంబానికి ఎంతో ముఖ్యమని చెప్పారు. మహిళలు లేకుండా ఏ పండుగ కూడా పూర్తి కాదని, అలాంటి మహిళలను ఇచ్చిన భగవంతుడిని ఎప్పటికీ మరవలేమని అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక ఇంటర్ప్రెన్యూర్ తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అప్పట్లో పదిమంది మహిళలు కలిసి పొదుపు చేసే చిన్న సంఘాలుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు భారీ ఉద్యమంగా మారిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 90 లక్షల మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తోందని తెలిపారు. మహిళల విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనదని పేర్కొన్నారు. గతంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేక మంది విద్యార్థినులు ఇంటర్మీడియట్ తర్వాత చదువును ఆపివేసేవారని, అయితే ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో వారు తమ చదువును కొనసాగిస్తున్నారని గుర్తు చేసారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ రూపొందించిన శక్తి యాప్ మహిళల్లో ధైర్యాన్ని పెంచుతుందన్నారు. అదేవిధంగా మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం పథకం ద్వారా ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ అందించారని గుర్తుచేశారు. ప్రస్తుతం దీపం-2 పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తూ మహిళలకు ఉపశమనం కలిగిస్తున్నారని చెప్పారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం సింగిల్ ఉమెన్ పెన్షన్ వంటి పథకాల ద్వారా కూడా తోడ్పడుతోందన్నారు. మహిళల అభివృద్ధి మరియు రక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, సంక్షేమ కార్యక్రమాల వల్ల రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు మరియు మాటలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు మరింతగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళా సాధికారత కోసం ఉద్యమాలు చాలా కాలం క్రితమే ప్రారంభమయ్యాయని, 1908 సంవత్సరంలో మహిళలకు ఓటు హక్కు కోసం ప్రారంభమైన ఉద్యమాలు, 1917లో రష్యాలో మహిళలు శాంతి కోసం చేసిన నిరసనలతో మహిళా దినోత్సవానికి ఆవిర్భావం కలిగిందన్నారు. మహిళల గురించి మాట్లాడితే తనకు మొదటగా తన తల్లి గుర్తుకు వస్తారని కలెక్టర్ అన్నారు. కుటుంబాన్ని చూసుకుంటూనే వ్యవసాయం నిర్వహిస్తూ ఎంతో సమర్ధవంతంగా వ్యవహరించిన తన తల్లి వంటి మహిళలు ప్రతి కుటుంబానికి వెన్నుముకలుగా ఉంటారని చెప్పారు. మహిళలను ఆర్థికంగా స్వావలంబకులుగా తీర్చిదిద్దేందుకు చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా అదే భావనతో మహిళలు సంఘాలుగా ఏర్పడి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మహిళా సాధికారతలో మనం ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, రాబోయే కాలంలో మహిళలు మరింతగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సమాజంలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమం లో ముందుగా మంత్రివర్యులు, కలెక్టర్, ఎమ్మెల్యే తదితర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమం లో భాగంగా సిఐఎఫ్, బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి, పిఎంఎజెవై పథకాలకు సంబంధించి 1566.68 కోట్ల రూపాయలు చెక్కును లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా 2601 సంఘాలకు రూ. 336.83 కోట్ల విలువ గల చెక్కును పంపిణీ చేసారు. ఈ సందర్భంగా స్వయం సహాయ సంఘ సభ్యులు, అంగన్వాడీ సహాయకులు, క్రీడాకారిణిలు, శక్తి టీమ్ తదితర 25 మంది మహిళా అచీవర్స్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రసంగం ప్రత్యక్షంగా తిలకించేందుకు వీలుగా పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం శాసనసభ్యురాలు అదితి గజపతిరాజు తూర్పు కాపు రాష్ట్ర చైర్మన్ పాలవలస యశస్వి, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, సంయుక్త కలెక్టర్ ఎస్ సేదు మాధవన్, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ ఫణి, పలువురు జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు



## విద్యార్థులకు విలువలుతో కూడిన

# విద్యా అవసరం

## అనకాపల్లి ఆదినారాయణ ఏడి స్కూల్ కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్

**అనకాపల్లి, మార్చి 8 (మనసు లో మాట ):**విద్యార్థులకు చదువు తోపాటు క్రమశిక్షణ, క్రీడలు, కల్చరల్ యాక్టివిటీస్ వంటి వాటికి ఏడి స్కూల్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ అన్నారు. అనకాపల్లి లో ఆదినారాయణ ఏ డి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథి రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఫ్రీడం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఒత్తిడి లేని చదువు అందించాలన్నారు. 1974లో ఆదినారాయణ మహిళా కళాశాలను తన తండ్రి కొణతాల సుబ్రహ్మణ్యం ప్రారంభించారన్నారు. మహిళలకు విద్య ప్రధాన ఆశయంగా ఏర్పరిచిన కళాశాలను స్ఫూర్తిగా తీసుకొని ఏడి పాఠశాలను అనకాపల్లి లో ప్రారంభించడం జరిగిందన్నారు. 38 మందితో ప్రారంభమైన స్కూలు 478 మందితో నేడు అందరి ఆదరాభిమానా లను పొందిందన్నారు. అనూష సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పేరెంట్స్, సిబ్బంది సమిష్టి కృషితో పాఠశాల ఈ స్థాయికి ఎదిగిందన్నారు. విద్యార్థులకు భగవద్గీత, హనుమాన్ చాలీసా వంటివి కూడా బోధిస్తూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అలాగే స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసంగించారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విషయాలను వివరించారు. పాఠశాల అభివృద్ధి చేస్తున్న కృషిని తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. అనంతరం ఉత్తమ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. తదనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్థానికులు పాల్గొన్నారు.

# ఫేస్ బుక్ పరిచయంతో బంగారం చైను దోచేసారు

- జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత
- సోషల్ మీడియాలో ఎంపిక చేసుకున్న వ్యక్తులను లక్ష్యం చేసుకొని 'హాని ట్రాప్'కు పాల్పడిన దంపతులు



**విజయనగరం :(మనసులోమాట :జిల్లాప్రతి నిధి) మార్చ్ 08:** ఫేస్ బుక్ లో పరిచయం పెంచుకుని, తీయగా మాట్లాడుతూ ఒక వ్యక్తిని 'హాని ట్రాప్' ఉచ్చులోకి దింపి, విజయనగరం జిల్లా జామి మండలం అలమండ సంత వద్దకు రప్పించి, ఒక పథకం ప్రకారం అతడిని బెదిరించి, కొట్టి, డబ్బులు డిమాండు చేయడంతోపాటు, బలవంతంగా అతడి మెడలోని బంగారు చైనును దోచుకొని పోయిన కేసులో ఒక మహిళతోసహా నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి బంగారు చైను, మొబైల్ ఫోను, ఒక పల్సర్ బైకును రికవరీ చేసినట్లుగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, పురుషోత్తమపురంకు చెందిన భార్య, భర్తలు అయిన (ఎ-2) పాండ్రంకి ఉష (27 సం.లు), (ఎ-1) పాండ్రంకి కిరణ్ సోషల్ మీడియాలో ప్రొఫైల్స్ ను పరిశీలించి, ఎంపిక చేసుకున్న కొంతమంది వ్యక్తులకు మెసేజ్లు చేస్తూ, వారితో తీయగా మాట్లాడుతూ, హనీ ట్రాప్ కు పాల్పడేవారు. (ఎ-1) పాండ్రంకి కిరణ్ స్వయంగా దగ్గర ఉండి తన భార్య అయిన (ఎ-2) పాండ్రంకి ఉషతో వాట్సాప్ కాల్స్ మాట్లాడించేవాడన్నారు. ఇదే తరహాలో భీమిలికి చెందిన వెలవలపల్లి సాయి రమేష్ (28 సం.లు) అనే వ్యక్తితో ఫేస్ బుక్ తో పరిచయం చేసుకొని, అతడితో వాట్సాప్ కాల్స్, చాట్స్ చేస్తూ, అతడిని కలిసేందుకు ఫిబ్రవరి 14న జామి మండలం అలమండ సంత వద్దకు రావాలని కోరారు. ఫిర్యాది వెలవలపల్లి సాయి రమేష్ ఆమె మాటలు నమ్మి, ఫిబ్రవరి 14 సాయంత్రం అలమండ సంత వద్దకు రాగా, (ఎ-2) పాండ్రంకి ఉష భర్త (ఎ-1) పాండ్రంకి కిరణ్, అతని సోదరుడు అయిన (ఎ-4) పాండ్రంకి ప్రసాద్ మరియు మరో స్నేహితుడు అయిన (ఎ-3) జామి గ్రామానికి చెందిన బోని ఎర్నిబాబుతో కలిసి, ఫిర్యాది వెలవలపల్లి సాయి రమేష్ పై దాడికి పాల్పడ్డారు. తన భార్యకు మెసేజ్ లు, వాట్సాప్ కాల్స్ చేస్తున్నాడని బహిరంగంగా హడావిడి చేసి, అతడిని బలవంతంగా బైకుపై భీమసింగి వైపు తీసుకొని వెళ్ళి, చేతులతో కొట్టి, కత్తితో బెదిరించి, అతడి మెడలోని 18 గ్రాముల బంగారు చైనును బలవంతంగా తీసుకొని, అదనంగా మరో రూ.70-80 వేలు ఇవ్వాలని డిమాండు చేసారన్నారు. చివరకు ఫిర్యాది ఫేస్ బుక్ ఖాతాలోని మరియు మొబైల్ ఫోనులోని వాట్సాప్ చాట్స్ ను, కాల్స్, మెసేజ్ లను డిలీట్ చేసి, ఎక్కడా ఫిర్యాదు చేయవద్దని భయపెట్టి, హెచ్చరించి, చివరకు విడిచిపెట్టారని అదనపు ఎస్పీ పి.సౌమ్యలత తెలిపారు.

తన తప్పు లేకున్నా, నిందితులు తనపై దాడి చేసి, బంగారు చైను దోచుకున్నారన్న కారణంతో మార్చి 3న జామి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయడంతో జామి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి, ఫేస్ బుక్ ఖాతా ఆధారంగా నిందితులను గుర్తించి, అరెస్టు చేసారని, వారి వద్ద నుండి మొబైల్ ఫోను, పల్సర్ బైకు, బంగారు చైను స్వాధీనం చేసుకున్నారన్నారు. డిఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో క్రియాశీలకంగా పని చేసిన ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పనాయుడు, జామి ఎస్ఐ వై.వీర జనార్ధన్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని అదనపు ఎస్పీ అభినందించారు. సోషల్ మీడియాలో పరిచయాలను నమ్మవద్దని, గుర్తు తెలియని వ్యక్తుల ప్రలోభాలకు గురి కావద్దని, వారి ఉచ్చులో చిక్కుకొని నగదు, విలువైన వస్తువులను నష్టపోవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సూచనలమేరకు ప్రజలకు అదనపు ఎస్పీ పి.సౌమ్యలత విజ్ఞప్తి చేసారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పల నాయుడు, జామి ఎస్ఐ వై.వీర జనార్ధన్ పాల్గొన్నారు.



# కాలుష్య కోరల్లో అన్ రాక్ పరిశ్రమ పరిసరాలు

- కాలుష్య కట్టడికి చర్యలు తీసుకోకపోతే ఆందోళన
- జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు బొంతు రమణ హెచ్చరిక

**మాకవరపాలెం, మార్చి 8, (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలంలో స్థాపించిన అన్ రాక్ పరిశ్రమ కారణంగా చుట్టుపక్కల గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. పెరుగుతున్న కాలుష్య కారక సమస్యలపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలి, నీటి కాలుష్యంతో తాగునీటి సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు పెరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ మాట్లాడుతూ, "ఆన్ రాక్ కంపెనీ వెంటనే పరిశ్రమ మూలంగా ఏర్పడుతున్న కాలుష్యాన్ని నియంత్రణ చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టకపోతే కంపెనీపై పెద్ద ఎత్తున ఆందోళన తప్పదు" అని హెచ్చరించారు. భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు కల్పించకపోవడం ఒకవైపు, ఇప్పుడు కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడటం మరోవైపు అన్యాయమని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించాలని, కాలుష్య నివేదికలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఉద్యమానికి దిగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

## - సిపిఎం




**అచ్యుతాపురం మార్చి 8 మనసులో మాట.** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిన్నటి నుండి వంటగ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ పై 115 పెంపును నిరసిస్తూ అచ్చుతాపురం లో ఖాళీ సిలిండర్ పెట్టి పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము, సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, ప్రజలు నడ్డి విరిచే విధంగా వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలకు తీవ్ర బారాలు వేసిందని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ కలిపి చేస్తున్న యుద్ధం వలన ప్రజలపై భారం వేసిందని ఇరాన్ పై యుద్ధం వద్దని అమెరికా పై భారతదేశం ఒత్తిడి తేవాలని వంట గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి, చిల్లర వర్తకులు తీవ్ర అబ్బందులు పడతారని తక్షణమే వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ఒకరు కాదు ముగ్గురు పిల్లల కణాలని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారని ఒకరిద్దరు పిల్లలతోనే కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు ఉపేత్తంగా పెరిగాయని కార్మికుల ఉద్యోగులు వేతనాలు మాత్రం పెంచడం లేదని వెంటనే ధరలు తగ్గించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కెవి సూర్యప్రభ, కే రామ సదాశివరావు ,ఐద్వా నాయకులు నారాయణమ్మ, ఆర్ లక్ష్మీ కాసులమ్మ, కే సోమనాయుడు, కాకి రాజు సువా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దినోత్సవం వేడుకలు..



**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు,మనసులో మాట మార్చి 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాడేరు మేజర్ పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన అతి వైభవంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి లేకపోతే ఈ భూ ప్రపంచం మనుగడే లేదని ఇంటికి వెలుగు అభివృద్ధి మహిళా శక్తి వల్లే జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పెద్దలకు సన్మానిస్తూ మాజీ మంత్రి మత్యరాస మణి కుమారి,మాజీ జడ్పీ చైర్మన్ కాంతమ్మ , మాజీ ఎంపీపీ వర్తన ముత్యాలమ్మ , అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి , అంగన్వాడి టీచర్ లోచలు పుట్టు విజయ, వార్డ్ మెంబర్ అమరావతి, వార్డు మెంబర్ గంగాభవాని కొంతలి, వర్తాన వసంతి, మనీ, గ్రామ పెద్దలు వర్ధన పిన్ని దొరగారు అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక




## అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**విజయనగరం,(మనసులోమాట.. జిల్లా ప్రతినిధి ),మార్చ్ 8:** అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక బాలాజీ నగర్, ప్రజా గ్రంథాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నడక ఉద్యమానికి నడుంబిగిస్తున్న మహిళా సేవామూర్తులు వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షురాలు ఎం. ప్రభావతి కు,డిస్ట్రిక్ట్ 102 డిప్యుటీ గవర్నర్ దంతులూరి నాగలక్ష్మి కు, దుస్సాలువాలతో సత్కరించారు.
ఈ సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళను ఒకప్పుడు వంటింటి కుందేలుగా చూసేవారని, ఇప్పుడు ఆమె అంతరిక్షపు అంచులను తాకి వస్తోందని,పురుషుడే బలవంతుడని... స్త్రీ బలహీనురాలని భావించే రోజులు పోయాయని, పురుషులతో సమానంగా మహిళలు కూడా ముందడుగు వేస్తూ విజయాలు సాధిస్తూ.. ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని, మహిళ అడుగుపెట్టని రంగమే నేడు లేదని, మనిషి ఉనికికి కారణమైన మహిళ కోసం ఎంత చెప్పినా తక్కువే అని మహిళలు యొక్క గొప్ప తనాన్ని కొనియాడుతూ.. బాలాజీ వాకర్స్ క్లబ్ నందు జరిగిన కార్యక్రమంలో సత్కారానికి అవకాశం ఇచ్చిన క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు కు, డిప్యుటీ గవర్నర్ నాగలక్ష్మి కు, వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ బోర్డు సభ్యులు జి. కృష్ణ రాజు కు ధన్యవాదములు తెలిపారు.

## మహిళా దినోత్సవంలో ఉద్యోగులకు అవార్డులు



**విజయనగరం : (మనసులోమాట జిల్లా ప్రతినిధి:) మార్చ్ 08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం భబిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సామాజిక ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో ఉన్న ప్రాధాన్యత గురించి వివరించారు. మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న వివక్షను నివారించేందుకు సమాజం మొత్తం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళ విద్య ఆరోగ్యం స్వయం ఉపాధి మరియు భద్రతపై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి కూడా వివరించారు .ప్రతి మహిళ శక్తి యాప్ ను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ సిబ్బందికి వకృత్వ మరియు పాటల పోటీలు నిర్వహించినారు. అదేవిధంగా ఉద్యోగం పట్ల ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు ఘనంగా సత్కరించి సన్మానించారు . సందర్భంగా ఉత్తమ మహిళా ఉద్యోగులకు ధ్రువపత్రాలను అవార్డులను అందించారు . మహిళా న్యాయమూర్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ఫ్యానుకు ఉరివేసుకుని విద్యార్థిని మృతి

**గొలుగొండ,మార్చి 9,( మనసులో మాట):** గోలుగొండ మండలం ఏ.ఎల్. పురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. అదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వింజరపు వీర వెంకట దుర్గా లక్ష్మి అనే విద్యార్థిని తరగతి గదిలో ఫ్యాన్‌కు తన చున్నీతో ఉరేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. శనివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ఈ విషయమై మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేడీపేట పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేయడం జరిగింది. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్, నర్సీపట్నంకు తరలించి డాక్టర్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. పోస్టుమార్టం ప్రక్రియను పారదర్శకంగా ఉండే విధంగా ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ చేయించడం జరిగింది. సంఘటన స్థలంలో మృతురాలు వ్రాసిన సూసైడ్ లెటర్ ఆమె వ్యక్తిగత డైరీను తదుపరి దర్యాప్తు నిమిత్తం సీజ్ చేయడం జరిగింది. ఈ సంఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం జరుగుతోంది. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానికుల వద్ద నుండి వివరాలు సేకరిస్తూ విచారణ కొనసాగుతోంది. జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేయడం జరుగుతోంది. పూర్తి వివరాలు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన తరువాత తెలియజేయబడతాయని ఎస్ . ఐ.రుషికేశ్వరావు తెలిపారు.

### ఏజెన్సీ ప్రాంతంలో మహిళల అభ్యున్నతికి అంకితమైన సేవా దీపం

# బ్రహ్మాకుమారి కేదార్ గౌరీ

- సముచిత స్థానం సమానత్వ గౌరవం - ఆడపిల్లలే అవనికి వెలుగు.
- ఏజెన్సీ మరో మదర్ తెరిసా బ్రహ్మాకుమారి కేదార్ గౌరీ!





**హుకుంపేట మార్చి 8 మనసులో మాట..** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని జ్ఞాన సాగర్ అకాడమీ ద్వారా గిరిజన మహిళల జీవితాల్లో వెలుగు నింపుతున్న సేవా వ్యక్తిత్వం బ్రహ్మకుమారి కేదార్ గౌరీ. ఎం.ఏ, బీఈడీ, ఎల్ఎల్బీ, జర్నలిజం వంటి ఉన్నత విద్యలను అభ్యసించిన ఆమె, ఉద్యోగ మార్గాన్ని ఎంచుకోకుండా సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు.
మహిళలు ఎదుర్కొనే కష్టాలు, ఇబ్బందులు, అసమానతలను దగ్గరగా గమనించిన ఆమె, వారికి విద్యా మరియు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే సంకల్పంతో 2003లో జ్ఞాన సాగర్ అకాడమీ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించారు. 16 మంది సిబ్బందితో కలిసి వేలాది మంది మహిళలకు ఆధ్యాత్మిక, సామాజిక, ఆర్థిక అభివృద్ధి దిశగా మార్గనిర్దేశం చేస్తున్నారు.
ఏజెన్సీ ప్రాంతంలో ఒక తల్లి ప్రేమతో, భూమాత సహనంతో మహిళలను ముందుకు నడిపిస్తూ ఆమె సేవలు అందిస్తున్నారు. చదువు లేక జీవనోపాధి లేని గిరిజన మహిళలకు విద్యా అవకాశాలు కల్పించడం ఆమె ముఖ్య లక్ష్యంగా నిలిచింది. 2003 నుండి 2016 వరకు సుమారు 4000 మంది విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించి, పదో తరగతి వరకు ఓపెన్ విద్యా వ్యవస్థ ద్వారా చదివే అవకాశం కల్పించారు.
2008లో వోకేషనల్ జూనియర్ కళాశాలను, 2019లో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం కేంద్రంను ఏర్పాటు చేసి విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారు. తండ్రి లేని పిల్లలు, చదువుకోలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న బాలికలకు ఆమె స్వంత ఖర్చులతో సహాయం చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేశారు.
అదే విధంగా 2009 నుండి నిరంతరం కుట్టు మిషన్ శిక్షణ అందిస్తూ దాదాపు 200 మంది గిరిజన మహిళలకు స్వయం ఉపాధి కల్పించారు. పంచాయతీరాజ్ శిక్షణలు, నైతిక విలువల బోధన, ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో చైతన్యం కలిగిస్తున్నారు.
ఏజెన్సీ ప్రాంతంలో ఒక మహిళగా ప్రారంభమైన ఈ సేవా ప్రయాణం నేడు వేలాది జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. తల్లి ప్రేమ, కోకిల మాధుర్యం, వెన్నెల చల్లదనంతో అందరినీ ఆదరించే బ్రహ్మకుమారి కేదార్ గౌరీ ఏజెన్సీ ప్రాంతానికి నిజమైన "మదర్ తెరిసా"గా నిలిచారు....

### శంకర్ ఫౌండేషన్ మరియు కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా కంటి వైద్యశిబిరం..



**రోలుగుంట మనసులో మాట, మార్చి - 08..** అనకాపల్లి జిల్లా రోలుగుంటలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం వారి చేత మార్చి 8, 2026, ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కో-ఆపరేటివ్ బిల్డింగ్ వద్ద, గవర్నమెంట్ ఆసుపత్రి ప్రక్కన ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, అనకాపల్లి మరియు కో-ఆపరేటివ్ సొసైటీ (పిఎసిఎస్), రోలుగుంట గ్రామం సహకారంతో జరిగే ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచిత పరీక్షలు చేస్తారు. శుక్లము (క్యాటరాక్ట్) ఆపరేషన్లకు ఎంపికైన నిరుపేదలకు ఉచిత ఆపరేషన్, లెన్సు అమర్చడం; కంటి మీద కండ, మెల్లకన్ను సరిచేయడం, కంటి శుక్లాలకు పెద్దలు, పిల్లలకు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా ఉచిత చికిత్స అందుతుంది. శిబిరానికి వచ్చేవారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డు, ఫోన్ నంబరు, రెండు జతల బట్టలు, కంచం, గ్లాసు తప్పనిసరిగా తీసుకురావాలి. మగవారు గడ్డం చేసుకొని రావాలి; మధుమేహం, రక్తపోటు, ఆయాసం ఉన్నవారు మందులు, చీటీలు, పైకము తీసుకురావాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ( ఈ హెచ్ ఎస్, ఆధార్ కార్డులు తప్పనిసరి), ఆరోగ్యభద్రత, ఏపీ ఈపీడీసీఎల్, ఈ సి హెచ్ ఎస్, ఉద్యోగుల కుటుంబాలకు (మెడికల్ హెల్త్ కార్డు తప్పక) అన్ని తనిఖీలు, ఆపరేషన్లు ఉచితం. ఆపరేషన్కు ఎంపికైనవారికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో ఉచిత రవాణా, తిరిగి క్యాంప్ స్థలానికి చేర్చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మద్దు మహేశ్వరరావు (సెక్రటరీ, పిఎసిఎస్) సుర్ల బాబులు నాయుడు (ఛైర్మన్, పిఎసిఎస్) క్యాంప్ డెప్యూటీ మేనేజర్ ఎమ్. అరుణ్కుమార్, (శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి) పాల్గొన్నారు. చుట్టుపక్కల పరిసర గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు,మనసులో మాట మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని ఎస్.ఆర్. శంకరన్ ఆడిటోరియంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (+జజ) ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలక శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. "మహిళలు బలపడితే సమాజం బలపడుతుందిడ మహిళల అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాదిఅని ఆయన అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పి అమిత్ బర్దార్, పాడేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర జానపద సృజనాత్మక కళల ఛైర్మన్ గంగులయ్య, జీసీసీ డైరెక్టర్ నాగరాజు, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గన్నెల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం



**అరకులోయ, మార్చి 8 (మనసులో మాట):** అరకులోయ మండలం మారుమూల గన్నెల ఆశ్రమ ఉన్నత పాఠశాల ( బాలికల)ను అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం సందర్శించారు. ఆదివారం వైసిపి నేతలతో కలిసిఎమ్మెల్యే మత్స్య లింగం గన్నెల ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల ) ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేసి వసతులపై ఆరాతీసి పాఠశాలలోని ఉపాధ్యాయుల విద్యా బోధన మరియు స్టాక్ రూమ్,వంటగది పరిశీలించి,భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు విద్యా పరంగా గానీ,మౌలిక వసతుల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల రికార్డ్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల సూపర్ జెడ్పిటిసి కమ్మిడి అశోక్, అరకులోయ వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,అరకులోయ మండలం సూపర్ ఎంపీపీ నరసింహమూర్తి, వైసీపీ అరకులోయ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పల్టా సింగ్ విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**విజయనగరం( మనసులో మాట 8..** నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విజయనగరం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శక్తి పంచకం కార్యక్రమంలో ముఖ్య ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు,విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు పూసపాటి అధితి విజయలక్ష్మీ గజపతిరాజు హాజరయ్యారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వష్ఠ నారి శక్తి పరివార్ నినాదం ఆధారంగా కార్యక్రమలు జరుగుతున్నాయని, ఆరోగ్యవంతమైన మహిళ ద్వారా శక్తివంతమైన కుటుంబం, సమాజ నిర్మాణం సాధ్యమని ప్రధాని భావన, మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ శక్తి పంచకం అనే ఐదు సూత్రాలపై అవగాహన కలిగించారు. మహిళా సాధికారతే దేశ ప్రగతికి మూలస్తంభం. ప్రధాని నరేంద్ర మోదీ 'నారీ శక్తి' సంకల్పం మహిళలకు సమాన అవకాశాలకు మార్గదర్శి. ప్రతి మహిళ స్వాభిమానం, స్వావలంబనతో ముందుకు సాగాలి,రాబోయే తరాలకు స్త్రీ శక్తి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.




## ఘనంగా ఎమ్మార్వో ఆఫీస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అచ్యుతాపురం

**అచ్యుతాపురం మార్చి 8 మనసులో మాట..** అచ్యుతాపురం మండలంలో, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, అచ్చుతాపురం లో వివిధ రంగాల్లో పనిచేస్తున్న, స్కీం వర్కర్స్, శ్రామిక మహిళలతో సిఐటియు ఆధ్వర్యంలో అచ్చుతాపరి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి, కూండ్రపు సోము నాయుడు మాట్లాడుతూ, నేటి సమాజంలో సగభాగంగా ఉన్న, మహిళలు అన్ని రంగాలలో ఉన్నప్పటికీ, మహిళలకు తగిన ప్రాధాన్యత గాని, గుర్తింపు గానీ, సమాన వేతనాలు కానీ చెల్లించడంలో వివక్షత కొనసాగుతుందని అన్నారు. సంపద ఉత్పత్తిలో, సమాజ అభివృద్ధిలో, మానవ అభివృద్ధిలో మహిళలు శ్రమ ఉన్నప్పటికీ, మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం గానీ, మహిళలను గుర్తించడంలో గాని ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలను పొగడడం తప్ప, వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్క లేదు అని సోమునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, శ్రామిక మహిళలను అన్ని విధాల ఆదుకుంటామని, ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన, కనీస వేతనాలు పెంచడంలో, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో, మహిళలు అన్ని రంగాలలో, మరింత ఐక్యమత్యంతో పోరాడి, మహిళా హక్కులు, కనీస వేతనాలు సాధించుకోవాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కన్వీనర్ రొంగలిలక్ష్మీ పి నారాయణమ్మ ఎన్ వరలక్ష్మి మంగ తదితరులుపాల్గొన్నారు.

### మహిళల భద్రతపై కొయ్యూరులో

# భారీ అవగాహన ర్యాలీ




**కొయ్యూరు మార్చి 8 (మనసులో మాట):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంగా ఆదివారం కొయ్యూరులో పోలీసుల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొదటగా కొయ్యూరు సంత వద్ద సమావేశం ఏర్పాటు చేసి సంతకు వచ్చిన మహిళలు, కొయ్యూరు ప్రాంత ప్రజలు, మారుమూల గ్రామాల నుండి వచ్చిన మహిళలకు అవగాహన కల్పించారు. మహిళల భద్రత, హక్కులు, చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం కొయ్యూరు సంత నుండి గుడ్లపల్లి సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న మహిళలు మహిళా భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ర్యాలీ అనంతరం గుడ్లపల్లి సెంటర్ వద్ద మహిళలు, ప్రజలతో కలిసి భారీ మానవహారం ఏర్పాటు చేసి మహిళల భద్రతకు సమాజం మొత్తం కలిసి నిలబడాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే వేధింపులు, నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, మహిళల భద్రతకు కొయ్యూరు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ, పోలీస్ సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రమౌళి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది : భీశెట్టి



**విజయనగరం (మనసులోమాట :జిల్లా ప్రతినిధి):మార్చ్ 08:** విశాఖపట్నానికి చెందిన యువ న్యాయవాది పట్నాయకుని చంద్రమౌళి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర హైకోర్టు లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల కేసుల పరిశీలన,పరిష్కారం కోసం జీపీ గా నియమించడం చాలా ఆనందంగా ఉందని విజయనగరం జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జీపి గా బాధ్యతలు చేపట్టిన పట్నాయకుని చంద్ర మౌళి ని ఆదివారం విజయనగరం లోని దుర్గ గుడి ఆలయం ఆవరణలో జిల్లా పౌర వేదిక, శ్రీ విజయ దుర్గ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ అత్యంత సామాన్య కుటుంబంలో పుట్టిన మౌళి న్యాయ వాదిగా సివిల్,క్రిమినల్ కేసుల్లో అద్భుతమైన విజయం సాధించారని అందరి ప్రశంసలు అందుకున్నారని క్రిమినల్ కేసులు వాదించి విజయం సాధించడంలో చంద్ర మౌళి కి ఒక ప్రత్యేకత ఉత్తరాంధ్ర లో ఉందని కొనియాడారు కేంద్ర ప్రభుత్వం మౌళి కి అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూనే సామాన్యులకు న్యాయం అందేలా చూడాలని భీశెట్టి మౌళి ని కోరారు సన్మాన గ్రహీత మౌళి మాట్లాడుతూ ప్రతి నిత్యం పేద వారికి న్యాయం అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ సత్కార సభలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దవడ కొండబాబు,మహిళా అధ్యక్షురాలు రమ్య,హెల్పింగ్ హ్యాండ్స్ ఇగ్రాస్ అసోసియేషన్ ప్రతినిధులు మీనా నాయక్,స్రవంతి నాయక్,జిల్లా పౌర వేధిక కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,మమ్ముల తిరుపతి రావు,జాగరపు ఈశ్వర ప్రసాద్,ప్రసాద్ పట్నాయక్, ఇప్పలవలస గోపి,దుక్క శేఖర్,పతివాడ చంద్రరావు,బోర రమేష్,రవి,దివాకర్,సిమ్మశ్రీను, పట్నాన శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## ఇంటి పన్నులు వసూల్లో ఉద్యోగులు బిజీబిజీ

**- ఆదివారం సైతం విధులకు హాజరు**

దేవరాపల్లి, మార్చి 8 (మనసులో మాట) : మండలంలోని 27 పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నుల వసూళ్ల కోసం పంచాయతీ కార్యదర్శులు ఆదివారం సైతం విధులు నిర్వహించి, స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పెండింగ్ పన్నుల్లో కనీసం 50 శాతం వసూలు చేయాలనే కమిషనర్ ఆదేశాల మేరకు కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పన్నులు వసూలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు ఇతర సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, పారిశుధ్య కార్మికులు కూడా వసూళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. పెండింగ్ పన్నుల వసూళ్ల లక్ష్యాలు ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించి సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం...

**- లోయలో పడిన ఆటో**

**- ఇద్దరి పరిస్థితి విషమం**

**- గొలుగొండ మండలం కొత్త జోగం పేట గ్రామంలో రోడ్డు ప్రమాదం**

**గొలుగొండ,మార్చి 9,(మనసులో మాట):** నర్సీపట్నం కేడీపేట రహదారిపై కొత్త జోగంపేట ఆలయం సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నర్సీపట్నం నుంచి కేడీపేట వైపు వెళ్తున్న ఆటో ముందుగా వచ్చిన బైక్‌ను తప్పించబోయే ప్రయత్నంలో అదుపుతప్పి రోడ్డు పక్కనున్నలోయలోపడిపోయింది.. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని బయటకు తీసి చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆటో కొత్త మల్లంపేట ప్రాంతానికి చెందినదిగా ప్రాథమిక సమాచారం. ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ు

## పదవ తరగతి విద్యార్థులకు ద్విముఖ వినాయకునికి ప్రత్యేక పూజలు



**అచ్యుతాపురం మార్చి 8 మనసులో మాట..** భగవత్ భక్తి ప్రచార ట్రస్ట్ పంచ దార్ల అధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులు కి విజయహోమం తేదీ 8.3.2026. (ఆదివారం) జరిగింది. శ్రీ ద్విముఖ కళ్యాణ వినాయక స్వామివారి ఆలయం పంచదార్లలో ఈ సంత్సరం 10 వ తరగతి పరీక్షలు వ్రాసే విధ్యార్డులుకు మార్చి8వ తేదీ 2026 న 10వ తరగతి విధ్యార్డులుకు విజయహోమం నిర్వహించడం జరిగినది . ఈ విజయ హోమంలో రాంబిల్లి , ఎలమంచిలి ,అచ్చుతాపురం,మునగపాక కశింకోట ఎస్ రాయవరం మండలాలు హై స్కూల్ నుండి సుమారు 480 మంది 10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు చేత లక్ష్మీగణపతి పూజ, గణపతి హోమం చేయించడంతో పాటుగా పూజ లో పాల్గొన్న విద్యార్థులు అందరికీ వారికి పెన్,పెన్సిల్, ఎరేజర్ ,మెండర్ స్వామి వారి ఫోటో,అక్షింతలు కుంకం విభూది అందజేసినారు . అనతరం విద్యార్దులుకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరగినది. ఈ కార్యక్రమమ లో బి సి టి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మురళీ మోహన్ నాయుడు ౦౦౩ తరువాత విద్యార్థులు ఉండే అవకాశం లు గురించి వివరించారు. మరియు ఉపాధ్యాయలు బిసిటి సామాజిక కార్యకర్తలు శ్రీ ఎస్ వి రమణ ఎస్ నాగేశ్వరరావు పి ఏ నాయుడు బిసి టి ఐటిఐ స్టాఫ్, దేవాలయ అర్చకులు శ్రీ బి లక్ష్మీ నారాయణ, యు వి ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు .

# హుకుంపేటలో అక్రమ నిర్మాణంపై అఖిలపక్ష నేతల ఆగ్రహం

**- గిరిజన పేరుతో నిర్మాణాలు - సమగ్ర విచారణకు డిమాండ్**



**హుకుంపేట మార్చి 8 మనసులో మాట..** మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ వెనుక గిరిజనేతరుడు సన్నిధి ఈశ్వర రావు చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని అఖిలపక్ష నాయకులు, గిరిజన ప్రజా సంఘాల నేతలు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులను కాపాడేందుకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడిచినా అవి సమర్థంగా అమలుకావడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. హుకుంపేట మండలంలో గిరిజనేతరుడు సన్నిధి ఈశ్వర రావు గిరిజన యువతిని వివాహం చేసుకొని గిరిజనుల పేరుతో ఇప్పటికే రెండు అంతస్తుల ఇల్లు నిర్మించుకుని, మరొక ఇల్లు ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు.

గిరిజన రాయితీలు పొందుతూ ఈ విధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదని నాయకులు ప్రశ్నించారు. వెంటనే ఈశ్వర రావు కుటుంబ వివరాలను సేకరించి, గిరిజనుల పేరుతో పొందుతున్న రాయితీలను రద్దు చేసి, అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేయాలని వారు డిమాండ్ చేశారు.

గిరిజనేతరుడు గిరిజన యువతిని వివాహం చేసుకున్నంత మాత్రాన గిరిజనుడిగా ఎలా పరిగణిస్తారని నాయకులు ప్రశ్నించారు. అలాగే గిరిజనుల పేరుతో సర్టిఫికెట్లు పొందడం, ఆ పేర్లతో విద్యను అభ్యసించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇలాంటి విధంగా గిరిజనుల పేర్లతో జీవనం సాగిస్తున్న వారిపై కూడా సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో వేలాది మంది గిరిజనులతో రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, ఆదివాసి సేన జిల్లా కన్వీనర్ చుంచు రాజు, కిల్లో రామారావు, నాయకులు సంతోష్, నర్సింగరావు, ఎం. అప్పలకొండ, కర్రీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా అతల్‌టిక్ పోటీలు



**విజయనగరం : (మనసులోమాట జిల్లా ప్రతినిధి:) మార్చ్ 08 ::** మై భారత్ విజయనగరం జిల్లా మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అస్మిత స్పోర్ట్స్ ఫర్ వుమన్ ఇనీషియేటివ్ కార్యక్రమం భాగంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం విజయనగరం బాబామెట్టలోని విజ్జీస్టేడియంలో ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమం మహిళలు , యువతిలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, శారీరక దృఢత్వం ,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు ,కళాశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీలు అండర్--13 సంవత్సరాలు, 13--18 సంవత్సరాలు , 18 సంవత్సరాల పైబడిన వయో విభాగాలలో నిర్వహించబడ్డాయి. ఈ వయో విభాగాల వారీగా 100 మీటర్లు, 200 మీటర్లు మరియు 400 మీటర్ల పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను మై భారత్ జిల్లా యువ అధికారి ఎన్. ప్రేమ్ భారత్ కుమార్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో దాసరి తిరుపతి (బాక్సింగ్ కోచ్), కోరాడ గోపాల్ (ఫిజికల్ డైరెక్టర్, కాంటోన్మెంట్ హై స్కూల్ మరియు ఎస్.జి.ఎఫ్. ఐ కార్యదర్శి), సత్యగోపాల్ (టెన్నిస్ కోచ్) మరియు ఎస్.ఎ.ఐ. విశాఖపట్నం ప్రతినిధులు పాల్గొన్నారు. పోటీలలో విజేతలైన క్రీడాకారిణులకు పతకాలు మరియు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం మహిళల్లో క్రీడల పట్ల అవగాహన పెంచడంతో పాటు మహిళా సాధికారతకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

**మునగపాక పోలీస్ స్టేషన్లో**

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- పలువురు మహిళా కానిస్టేబుల్ లను సత్కరిస్తున్న ఎస్ఐ ప్రసాద్ రావు**



**మునగపాక, మార్చి 8, మనసులో మాట..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మునగపాక పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని అలాగే జి.ఎం.ఎస్.కే (జీఎం ఎస్.కె) సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళల సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి సత్కరించారు. పోలీస్ శాఖలో మహిళలు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తున్నారని ఎస్ ఐ ప్రసాద్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్‌లో పాల్గొన్న మహిళా సిబ్బందికి ప్రత్యేకంగా మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటలు, శిక్షణలు



**పాడేరు రూరల్( హుకుంపేట ) మార్చి 8 మనసులో మాట..** ఆఫ్ హోల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాడేరు అడ్డారిమెట్ట, చింతలవీధి పంచాయతీ పరిధిలోని పాటి మామిడి గ్రామంలోని ఉచిత ఎత్తిన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వంతల సీతమ్మ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముందుగా మహిళలకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. వీల్ చైర్ రేస్, రన్నింగ్, ఖోఖో, కబడ్డీ వంటి ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ వంతల సీతమ్మ మాట్లాడుతూ గిరిజన మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు తమ హక్కులను తెలుసుకుని ప్రశ్నించి సమాధానాలు రాబట్టాలని సూచించారు. కుటుంబ విలువలను కాపాడుకుంటూ పొదుపు అలవాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆఫ్ హోల్డ్ సంస్థ చైర్మన్ అంజూరి ఫిలిప్ తిమోతి మాట్లాడుతూ టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఇప్పటివరకు 15 బ్యాచ్‌లలో సుమారు 400 మంది మహిళలకు శిక్షణ అందించామని తెలిపారు. శిక్షణ పొందిన కొంతమంది నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందజేసినట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నీటి సౌకర్యం లేని గ్రామాల్లో బోర్లు వేయిస్తున్నామని తెలిపారు. ఇంకా నీటి సమస్య ఉన్న గ్రామాలు ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. గిరిజన కుటుంబాల ముఖాల్లో చిరునవ్వులు చిందించడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సుధాకర్, కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలు మచ్చమ్మ, సులోచనదేవి, వసంతకుమారి, బ్రాంచ్ మేనేజర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే రద్దు చేయాలి

**- దేవరాపల్లిలో సిపిఎం నిరసన**



**దేవరాపల్లి, మార్చి 8, (మనసులో మాట) :** పెంచిన వంట గ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమే రద్దు చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర డిమాండ్ చేశారు. ఆదివారం దేవరాపల్లి ఆర్ టి సి కాంప్లెక్స్ ఆవరణలో గ్యాస్ ధరలు పెంపు నిరసనగా ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. గృహ వినియోగ సిలిండర్ పై రూ.60, వాణిజ్య సిలిండర్ పై రూ.115 అదనపు భారం వేయడం దుర్మార్గమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలతో ఇప్పటికే సతమత మవుతున్న సాధారణ ప్రజల జీవితాలు గ్యాస్ ధరల పెంపుతో మరింత అతలాకుతలం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . ఇరాన్ పై యుద్ధం ఆపేలా ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ అక్రమ యుద్ధం నిలిపివేసి, శాంతిని నెలకొల్పేలా చర్యలు తీసుకొని దేశ ప్రతిష్టను కాపాడాలన్నారు. అసంఘటిత కార్మికులు, రైతులు, కూలీలు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే వారు టిఫిన్, కూరలు తదితర ఆహార ధరలు కూడా విపరీతంగా పెరుగుతాయని తెలిపారు. అన్ని విధాలా ప్రజా జీవితాన్ని నష్ట పరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. దేముడు, చిన్నబాబు, ఏ.అర్జున తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను గౌరవిస్తే దేశాన్ని గౌరవించినట్టే,పలువురు మహిళలను సన్మానించి చీరలు పంపిణీ చేసిన దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులో మాట మార్చి 8 :** అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి చేతుల మీదుగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ సమాజ ప్రగతిలో భాగ స్వామియులైన మహిళలందరికీ'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు,మహిళా శక్తికి సాటిలేదని అన్నారు.ప్రతి అడుగులో ధైర్యం, ప్రతి సంకల్పంలో దృఢత్వం వెలకట్టలేనివని,సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కేవలం కీలకమే కాదని , అది అద్భుతమైన మార్పుకు నాంది అని అన్నారు.మన ఆడబిడ్డల భద్రత, గౌరవం మరియు సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తూ,వారి కళలు సాకారమయ్యే దిశగా అడుగులు వేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ..ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేద్దాం నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుదామని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చవితియా గోపాలం, మహిళలు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం నమోదు



అనకాపల్లి జిల్లా మనసులో మాట ప్రతినిధి....మునగపాక జనసేన సభ్యత్వం కార్యక్రమంలో ఎలమంచిలి మీూా సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆడారి శ్రీకాంత్ ( జనసేన జిల్లా సహాయ కార్యదర్శి ) అధ్యక్షతన జనసేన సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింగింది. ఇప్పటి వరకు మునగపాక గ్రామం నుండి సుమారు 850 మంది సభ్యత్వం తీసుకోవటం జరిగింది. ఇంకా మునగపాక నుండి ఎక్కువగా సభ్యత్వలు చేయించాలని మీూా కేదర్కి దిశనిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల్ పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరసురిరాం కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, జనసేన నాయకులు ఆడారి వెంకట సత్యనారాయణ, బొడ్డేడా అప్పలనాయుడు,మొల్లేటి ఆనంద్, యెల్లపు సంతోష్, వేగి కృష్ణ, అల్లవరపు రమణబాబు, ఆడారి గణేష్, ఎలక రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే సమాజానికి తొలి మార్గదర్శకులు - భీశెట్టి



విజయనగరం(మనసులోమాట :జిల్లాప్రతినిధి ):మార్చ్ :08::పుట్టిన ప్రతి బిడ్డకీ మహిళలే తొలి మార్గదర్శకులుగా ఉంటారని తరగతి గది కంటే ముందు తల్లి ఒడి తీపి గొప్పదని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సుఖీభవ ఆసుపత్రిలో మాతృభూమి సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహిళలు ఊహించని రీతిలో ఉన్నతి స్థాయికి చేరుకుంటున్నారని ఇటీవల భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సిందూర్ లో ఆర్మీ,నేవీ, వైమానిక రంగాల్లో మహిళలే ముందుండి తమ దళాలను నడిపి మహిళా శక్తిని ప్రపంచ దేశాల ముందు ఉంచారని,టెక్నాలజీ వలని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెంచుకుంటున్నారని అన్నారు,సుఖీభవ ఆసుపత్రి అధినేత డాక్టర్ పి.వి.ఎస్.రామారావు మాట్లాడుతూ వైద్య రంగంలో మహిళల పాత్ర పెరిగిందని రోగులకు సేవలు అందించడంలో అసమాన ప్రతిభతో,సహనం,ఓర్పుతో రోగులకు గొప్ప సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు మాతృభూమి సేవాసంఘం వారు ఎంపిక చేసిన వివిధ రంగాల మహిళలను ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో మాతృభూమి కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు,అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మమ్ముల తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు పెంపును నిరసిస్తూ సిపిఎం అందోళన



**ఎస్. రాయవరం, మార్చి8,(మనసులో మాట):** పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ లో ఆదివారం సిపిఎం అధ్వర్యంలో అందోళన చేపట్టారు. ఎస్ రాయవరం మండల సిపిఎం కన్వీనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలు లో గ్యాస్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య ప్రజలుపై భారంమోపారన్నారు. పెంచిన గ్యాస్ ధరలును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 820 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర 960 రూపాయలుకుపెంచారన్నారు. రాత్రికి రాత్రే గ్యాస్ పై 80 రూపాయలు పెంచడం దుర్మార్గమన్నారు. ఒకపక్క కూలీపనులులేక రైతాంగం వలసలు బాట పట్టిందన్నారు.పెంచిన ధరలను ఉపసంహరించు కోవాలని కోరారు.

మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
KANCHARLA



## అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్ నాయుడు

**అనకాపల్లి, మార్చి 8 (మనసు లో మాట ):** అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ని ఆదివారం రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్ నాయుడు దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనకాపల్లి పర్యటనలో భాగంగా సతీ సమేతంగా అనకాపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్ ని ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవస్థానం తరఫున శాలువా కప్పి సన్మానించడం జరిగింది. అదేవిధంగా విశాఖపట్నం అదనపు ప్రభుత్వ న్యాయవాది కన్నూరు అప్పల నాయుడు తన స్వస్థలమైే పాత కన్నూరుపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న శ్రీ ముత్యమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు కలిసి ఆయనను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల విశాఖపట్నంలో అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన సందర్భంగా కన్నూరు అప్పలనాయుడు ని గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తూ ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను రాష్ట్ర సమాచార కమిషనర్ కి తెలియజేశారు. ముఖ్యంగా పాత కన్నూరుపాలెం గ్రామానికి స్వంత పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ప్రత్యేక పంచాయతీ అవసరమని వారు వివరించారు.అదేవిధంగా ఈ సందర్భంగా ప్రజలకు రైటు ఇన్ఫర్మేషన్ యాక్ట్ 2005 గురించి అవగాహన కల్పించడం జరిగింది. సమాచార హక్కు చట్టం ద్వారా సాధారణ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల నుండి అవసరమైన సమాచారాన్ని పొందే హక్కు కలిగి ఉన్నారని, ప్రజలు ఈ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత రైతులు 35 రోజున మోకాళ్ళపై నిరసన



**రాంబిల్లి మార్చి 8 ( మనసులో మాట )** మండలంలోని పంచదారల దళిత డి ఫారం పట్టా రైతులు చేపట్టిన నిరసన ఆదివారం మహిళా దినోత్సవం నాటికి 35 రోజులు కావడంతో నిరసన శిబిరంలో మోకాళ్ళపై నిలుచుని తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ నిరసన కార్యక్రమానికి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, జి దేవుడు నాయుడు, మండల నాయకులు, చందక రామకృష్ణ, సిహెచ్ శివాజీ తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ 50 ఏళ్ళ క్రితం ప్రభుత్వం, పంచదారల దళిత రైతులను, పేదలుగా గుర్తించి, ఒక్కో కుటుంబానికి, రెండెకరాల 78 సెంట్లు భూములు ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు, అనేక ప్రభుత్వాలు మారిన, వారి భూములు జోలికి ఎవరూ రాలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం, అధికారుల్ని పంపించి, ఈ భూములు తీసుకునే ప్రయత్నం చేస్తుందని, వారికి ప్రభుత్వం ఇచ్చిన ఈ భూములు లాక్కుంటే, పట్టాదారులు ఎలా బ్రతకాలో అధికారులు, నాయకులు చెప్పాలని, దళిత రైతుల వాపోతున్నారని, దేవుడు నాయుడు ప్రశ్నించారు. ప్రభుత్వం, ప్రజా అవసరాల కోసమే అయితే, ఈ పంచాయతీలో ఇంకా వందల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయని, వారి భూములే ఈ ప్రభుత్వానికి దొరికాయా అని, దళిత రైతులు తరపున ప్రశ్నిస్తున్నా మని అన్నారు. బాధిత దళిత రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా మమ్మల్ని ఇలా బ్రతకనీయాలని, మా భూములు లాక్కొని, మా పొట్టలు కొట్టొద్దని, మా పిల్లల జీవితాలు నాశనం చేయొద్దని, పెద్దపెట్టిన నినాదాలు చేశారు. బాధితులు తమ కుటుంబాలు సైతం నిరసనలో పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలి

- పదివేల నుంచి 10 కోట్ల రూపాయలు వరకు షూరిటీ లేకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాలను మహిళా పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలి
- కలెక్టరేట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్



**అనకాపల్లి, మార్చి 08 (మనసు లో మాట) :** మహిళలు పారిశ్రామిక వేత్తలుగా అంతర్జాతీయ స్థాయిని చేరాలని, పదివేల నుంచి 10 కోట్ల రూపాయలు వరకు షూరిటీ లేకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాలను మహిళా పారిశ్రామికవేత్తలు వినియోగించు కోవాలని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సి. ఎం. రమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ సిఎం రమేష్ కి జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ బొకే అందజేసి స్వాగతం పలికారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎంపీ పరిశీలించి వారు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, మాడుగుల హల్వాను రుచి చూసి మహిళలను అభినందించారు. ముందుగా ఎంపీ సిఎం రమేష్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. మునగపాక మండలం నుంచి అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ లోన్ ద్వారా చిరుధాన్యాల వ్యాపారం ప్రారంభించామని, వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రజలకు మరింతగా తెలియజేయాలని కోరారు. పరవాడ మండలం నుంచి లక్ష్మీ మాట్లాడుతూ పాల వ్యాపారం ద్వారా నెలకు సుమారు 60 వేల రూపాయలు వరకు ఆదాయం పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించిన ఈ వ్యాపారం విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. నక్కపల్లి నుంచి రమణి మాట్లాడుతూ డిఆర్డిఏ సహకారంతో ఉపాధి కల్పిస్తూ నెలకు సుమారు 30 వేల రూపాయలు వరకు సంపాదిస్తున్నామని తెలిపారు. చిన్న గ్రామం నుంచి ఢిల్లీ స్థాయి వరకు వెళ్లే అవకాశం అనకాపల్లి జిల్లా అధికారుల సహకారంతో సాధ్యమైందని చెప్పారు. పీఎంఈజీపి పథకం ద్వారా లోన్ తీసుకుని ఫిజియోథెరపీ క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో 10 లక్షలతో క్లినిక్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మరో 20 లక్షల రూపాయలు లోన్ మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వనికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సి. ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమం ద్వారా బాలికల విద్యకు ప్రాధాన్యం పెరిగిందని స్కూల్ స్థాయిలో డ్రాప్ అవుట్ తగ్గించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు ఇప్పుడు కేవలం ఇంటికే పరిమితం కాకుండా విద్య, ఐటీ, వ్యాపారం, సేవా రంగాలు వంటి ప్రతి రంగంలో ముందుండేందుకు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడటమే కాకుండా స్వయం ప్రతిష్ఠతో జీవించాలనే ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, ప్రభుత్వం చేయూత మాత్రమే ఇవ్వగలదని దాన్ని అవకాశంగా తీసుకుని మహిళలు పట్టుదలతో ముందుకు సాగితే సమాజంలో ఉన్నత స్థానాన్ని సాధించగలరని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్ మేరకు షూరిటీ లేకుండా పదివేల రూపాయల నుంచి 10 కోట్ల రూపాయలు వరకు వివిధ పథకాల ద్వారా లోన్లు అందిస్తూ పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. స్థానికంగా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహిళలు బ్యాంకు రుణాలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడాల్సిన అవసరం లేదని, అలాంటి సందర్భాల్లో నేరుగా తనను లేదా తన కార్యాలయాన్ని సంప్రదించాలని ఎంపీ సూచించారు. మహిళలు చిన్న స్థాయిలో వ్యాపారం ప్రారంభించి భవిష్యత్తులో ఇతరులకు అప్పులు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ధైర్యంగా కలలు కనాలని, మనసుపెట్టి పనిచేస్తే విజయం ఖచ్చితంగా సాధ్యమవుతుందని అన్నారు. పట్టుదలతో ముందుకు సాగి తమ కుటుంబానికి, గ్రామానికి, జిల్లాకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ మహిళలకు ఆత్మవిశ్వాసమే ఆయుధం కావాలని అన్నారు. మహిళలు భయం వీడి, స్థిరమైన గొంతుతో తమ సమస్యలపై మాట్లాడాలని, అదే వారిని విజయపథంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం ఒక డ్రైవ్ లా జరుగుతోందని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చే ఏడాది మహిళా దినోత్సవం నాటికి మనం సాధించిన ప్రగతిని గణాంకాలతో సహా వివరించేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని, గత ఏడాదికి, ఈ ఏడాదికి మధ్య స్పష్టమైన మార్పు కనిపించాలని ఆకాంక్షించారు. నేటి తరం మహిళలను చూసి రాబోయే తరం పిల్లలు స్ఫూర్తి పొందుతారని, అందుకే ప్రతి మహిళ తలెత్తుకుని, ధైర్యంగా సమాజంలో ముందుకు సాగాలని కోరారు. మహిళా అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా గ్రామీణ అభివృద్ధి పథక సంచాలకులు శచి దేవి, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి మంజులవాణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గిరి రైతులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలి

**అరకు ట్రైబల్ డెవలప్మెంట్ అండ్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సంస్థ ను ప్రారంభించిన అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**



**అరకులోయ, మార్చి 8 (మనసులు మాట):** అరకులోయ నియోజకవర్గం, గన్నెల గ్రామపంచాయతీ,రామకృష్ణ నగర్ గ్రామ సమీపంలో అరకు ట్రైబల్ సస్టైనబుల్ అండ్ అగ్రికల్చర్ సొసైటీ నిర్వహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొనిసంస్థ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనరైతులుకష్టపడినాణ్యమైనపంటలనుపండిస్తున్నారని,కానీ ఆ పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక, మార్కెట్ ఎక్కడుందో తెలియక,తక్కువ ధరకే గిరిజన రైతులు దళారులను ఆశ్రయిస్తూ నష్టపోతున్నారన్నారు.కష్టపడిపంటలు పండిస్తున్న రైతులకు ప్రాథమికంగా నష్టం తప్ప లాభం లేదని ఎమ్మెల్యేవాపోయారు. నేడు సంతల్లో టమాట ధర 2 రూపాయలకి ఇస్తున్న ప్రజలు తీసుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటైన అనేక సంస్థలు మూలన పడిన దాఖలాలు ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఇటువంటి పరిస్థితులలో గిరిజన రైతులు నష్టపోకుండా ఉండేందుకు ట్రైబల్ డెవలప్మెంట్ అండ్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సంస్థ కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేసి,కొన్ని రోజులు పంటలు స్టోరేజ్ చేసిన తర్వాత, మార్కెట్లో ధర పెరిగినప్పుడు అమ్ముకుంటే రైతులకు లాభాలుబాటపట్టొచ్చని సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే మత్స్య లింగం సూచించారు. చింతపల్లి మండలానికి చెందిన పడాల్ అనే గిరిజనుడు అరకులోయ మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులే సంస్థ పేరుతో అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి,కోట్లాది రూపాయలు మోసం చేసిన సందర్భం ఉందని గుర్తు చేశారు.

జెన్యూన్ గా గిరిజన ప్రజల యొక్క అభివృద్ధికి త ో డ ్ ప డ ే సంస్థలపైప్రజలకుఅవగాహనపరిచే ఆవశ్యకత ఉందనన్నారు.

సంస్థ మీద రైతులకు ముందు నమ్మకంకలిగించివారికిఅందాల్సిన చేయూత అందించి,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటే ఏజెన్సీ ప్రజలు సంస్థను ఎల్లవేళలా నమ్ముతారన్నారు. గిరిజన రైతులను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తే అరకు ట్రైబల్ డెవలప్మెంట్ అండ్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సొసైటీ నిర్వహకుల లక్ష్యాలు పూర్తవుతాయనన్నారు.అనంతరం ఎమ్మెల్యే ను సంస్థ ప్రతినిధులు జ్ఞాపిక ను అందజేసి దుస్సాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ మండల సూపర్ జడ్పీటీసీ సభ్యులు కమ్మిడి అశోక్,వైసీపీ అరకులోయ మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,అరకులోయ మండలం సూపర్ ఎంపీపీ నరసింహమూర్తి, వైసీపీ అరకులోయ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పల్టాసింగ్ విజయ్ కుమార్, సంస్థప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీలో గృహ యజమానులే పారిశుధ్య కార్మికులు

- గృహ యజమాని కాలువలోకుళ్ళి పోయిన బురదను తొలగిస్తున్న దృశ్యం



**మునగపాక, మార్చి 8, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక మేజర్ పంచాయితీ లో గృహ యజమానులే పారిశుధ్య కార్మికుల అవతారం ఎత్తి కాలువల్లో పేరుకుపోయిన కుళ్ళి పోయిన బురదను తొలగించుకునే పరిస్థితి ఇక్కడ పంచాయితీ పాలకవర్గం కల్పిస్తున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. మేజర్ పంచాయితీ 6 ,7 వార్డుల్లో పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం వల్ల నెలల తరబడి మురుగు కాలువల్లో పారిశుధ్యం చేయకపోవడంలా అక్కడ ప్రజలు బాధలు వర్ణాతీతం, అవార్డుల్లోకి సంబంధించిన నీరు పక్కనే ఉన్న చెరువులోకి వెళ్లడంతో చెరువులోని నీరు మురిగిపోయి దోమల ఉత్పత్తి కేంద్రంగా తయారవుతుంది. ఫలితంగా రాత్రులు దోమలు విపరీతంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఆయా వార్డుల్లో దోమకాటుకు బలైన వారు సుమారు పది మంది వరకు బోదకాలు వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ పాలకవర్గానికి అనేక పర్యాయాలు విన్నవించిన వారిలోని చలనం అంతంత మాత్రమే, తూతూ మంత్రంగా నాలుగు నెలలకు ఒకసారి పారిశుధ్య కార్మికులను పంపించి మమ అనిపిస్తున్నారు. ఆరో వార్డులో నివాసం ఉంటున్న వానపల్లి నూకరాజు అనే టైలర్ పాలకవర్గానికి చెప్పినా పట్టించుకోవట్లేదు అని నెలకు రెండుసార్లు అయినా స్వయంగా కాలువల్లోకి దిగి మురిగిపోయిన చెత్తను తానే స్వయంగా పారిశుధ్య కార్మికుల అవతార వ్యక్తి తొలగించుకుంటున్నారు. 6 7 వార్డులోకి వచ్చే మంచినీటి పైప్ లైన్ మరమత్తులకు గురి కావడంతో కుళ్ళి కాలువల్లోని నీరు పైపులైన్ ద్వారా ప్రవహించి, ఆ నీటిని వాడడం వల్ల ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆయా అవార్డులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రజారోగ్యానికి భంగం కలవకుండా చర్యలు చేపడతారని ఆయా అవార్డు ల ప్రజలు కోరుకుంటున్నారు.



## సంఘ అభివృద్ధికి సంఘ సభ్యులు కృషి చేయాలి

**చీడికాడ, మార్చి 8, (మనసులో మాట)** నియోజకవర్గం సత్యవరం గ్రామంలో శ్రీ అరుంధతి వి.మాడుగుల మండల యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం అధ్యక్షులు చెవ్వేటి రవికుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనువాసరావు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కీ సంఘం సభ్యులు కృషి చేయాలని కోరారు.కృష్ణ అన్న ద్వారా సాధించిన వర్గీకరణ ఫలాలు మన పిల్లలు అందించాలంటే మించి చదువులు చదివించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఎలుసూరి గాటీలు ఎమ్మార్పీఎస్ సీనియర్ మండల నాయకులు ఎలకా శ్రీనువాసరావు సంఘం ఉపాధ్యక్షులు ఎలుసూరి ఈశ్వరరావు సంఘం కార్యదర్శి ఎత్తుల పెంటయ్య గారులి సంఘం కోశాధికారి బిరుదు కోట వరాహమూర్తి సంఘం సభ్యులు కన్నయ్య, ప్రసాద్, సూర్యనారాయణ, నాగారాజు,మంజేటీ లక్ష్మీపాల్గొన్నారు.

## బంగారమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



దేవరాపల్లి, మార్చి 8, (మనసులో మాట) : మండలంలోని ఎం.అలమండ గ్రామంలో గొర్లి వారి ఇంటి ఇలవేల్పు అయిన బంగారమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. తిమిరాం శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయ అర్చకుడు పాకల కామేశ్వరరావు, విశ్వనాథం వేదమంత్రోచరణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం శరవేగంగా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవం...



కె.కోటపాడు,మార్చి8( మనసులో మాట): అంతర్జాతీయ మహిళా దినోత్సవంను స్థానిక అయ్యన్న విద్యాసంస్థల మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆదివారం వేడుకగా నిర్వహించారు. విద్యా సంస్థల మహిళా డైరెక్టర్ నూర్జహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమెన్స్ డే సందర్భంగా కేక్ ను మండలంలోని రామయోగి అగ్రహారం మాజీ సర్పంచ్ చల్లా శకుంతల కట్ చేశారు. అధ్యాపకులకు ఉపాధ్యాయులకు సిబ్బందికి తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాశీం మహిళా అధ్యాపకులకు ఉపాధ్యాయులకు, సిబ్బందికి బహుమతులను అందచేశారు. ఈ వేడుకల్లో విద్యాసంస్థల పరిపాలన అధికారి దాట్ల చంద్రశేఖరవర్మ, ఉపాధ్యాయులు మల్లాది కామేశ్వరరావు, అముజూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంతం కుటుంబానికి ఆర్థిక చేయూత



దేవరాపల్లి, మార్చి 8, (మనసులో మాట) : మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన బల్లంకి కాంతంకు ఇటీవలే కాలు విరిగిపోవడంతో విషయం తెలుసుకున్న కాశీపురం యువత ఆ కుటుంబానికి రూ.7,620 ఆర్థిక సాయం చేసి, ఆర్థిక చేయూతను అందించారు. ఈ విషయంపై గ్రామస్తులు ఆ యువతకు అభినందనలు తెలిపారు.

## ద్విముఖ గణపతి సన్నిధిలో విద్య హోమం



రాంబిల్లి మార్చి 8 ( మనసులో మాట ) వివిధ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థులతో ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన పంచదార సమీపంలో గల ద్విముఖ గణపతి స్వామి సన్నిధిలో బిసిటి పాఠశాల యాజమాన్యం భక్తిశ్రద్ధలతో విద్యా హోమాన్ని నిర్వహించింది. గత ఎనిమిది ఏళ్లగా ఈ విద్యహోమాన్ని బిసిటీ పాఠశాల నిర్విస్తూ వస్తుంది. ఈ హోమంలో పాల్గొన్న విద్యార్థులు తప్పనిసరిగా పాస్ అవుతారని విశ్వాసం విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేస్తారు. ఐదేళ్లుగా పాల్గొంటున్న విద్యార్థులందరూ పదవ తరగతిలో ఉత్తీర్ణతను సాధిస్తున్నారని నిర్వాహకులు చెప్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అనకాపల్లిలో వాడ వాడల మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలను సత్కరించిన వివిధ సంఘాలు**

**మహిళల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకర్షించాయి**

**వేడుక వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే**

**అనకాపల్లి రూరల్, మార్చ్ 8 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం, పరిసర ప్రాంతాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని వివిధ సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆదివారం ఘనంగా జరిగాయి.

ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అనకాపల్లి గాంధీనగర్ ఏ ఎస్ ఆర్ శంకరన్ మీటింగ్ హాలులో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. సృష్టికి మూలం మహిళలే. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ప్రేమించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదన్నారు. దేశంలో స్త్రీలను దేవతలు పోల్చి కొలవడం మనదేశంలో మాత్రమే జరుగుతుందన్నారు. స్త్రీని ఆదిపరాశక్తి అని మహిళలకు ఉంటుందని, దేశంలో అతి పెద్ద ఆర్థిక శాస్త్రవేత్త మహిళ అని, షకల కళామ్మతల్లిగా ఉన్నారన్నారు. ప్రపంచంలో అతిపెద్ద దేశాలు ఉన్న మన దేశం నుంచే మొట్టమొదటి ప్రధానిగా, రాష్ట్రపతిగా, అంతరిక్షంలోకి వెళ్లిన మొదట మహిళగా ఉండడం మన అదృష్టం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'తల్లికి వందనం' ద్వారా ఎంతమంది బిడ్డలున్నా రూ. 15 వేల ఆర్థిక సాయం అందించి మహిళలను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ గౌరవించారని తెలిపారు. అతి త్వరలోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేదిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అడుగులు పడుతున్నాయన్నారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఇప్పటివరకు 50 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలను మహిళలు వినియోగించుకున్నారన్నారు. గతంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఇప్పుడు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామని, ప్రత్యేకంగా మహిళల కోసం ప్రత్యేక వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని. అనంతరం కసింకోట అనకాపల్లి మండలం 1782 స్వయం సహాయక సంఘాలు 19602 మంది మహిళలకు గాను బ్యాంకు లింకేజీ ద్వారా సుమారు 182,88 కోట్ల రూపాయలు చెక్కుని మహిళలకు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మండల సమాఖ్య అధ్యక్షులకు, మహిళా సీసీలు సిబ్బందికి, మండల స్థాయి అధికారులకు, గ్రామస్థాయి అధికారులకు వివో ఏళకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా సత్కారాలు చేసి బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి, ఎంపీడీవో ఆశాజ్యోతి, ఏఈ హిమబిందు, బంటు రవి, కర్రిసత్యనారాయణ, తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరావు, గంగుపాం జగదీష్ పాల్గొన్నారు. అలాగే గవరపాలెం పార్క్ కూడలి మల్ల జగనాధం కళ్యాణ మండపంలో మహిళా గవర సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు భారీ ఎత్తున జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర ఈ సందర్భంగా మన పిల్లలని 13 సంవత్సరాలు లోపు ఉన్న వారిని సెల్ ఫోన్స్ కు దూరంగా ఉంచి, విద్య రంగం లో మంచి భవిష్యత్తు ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం సేవలు అందించిన ప్రముఖ మహిళలను ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సంఘం మహిళా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లాలో గల సిటీ పబ్లిక్ స్కూల్ వేదికగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గశీ ఆధ్వర్యంలో జరిగాయి. 30 మంది మహిళా ఉపాధ్యాయునిలను శాలువా, పండ్లు, పూలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తుంపాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దడల శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ వేచలపు నాగేశ్వరరావు, నూకేశ్వరరావు, కొల్లు రాంప్రసాద్, సాలాపు వెంకటరావు, ూ ఎ కృషవేణి, సౌజన్య , అచ్యుత, సన్యాసినాయుడు, అర్జున్, సతీష్, సన్యాసిరావు, సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వ్యక్తుల సంక్షేమ సంఘం మాతృభూమి సేవాసంఘం ఆధ్వర్యంలో వేడుకలు సూర్య తేజ పోలీ క్లినిక్ లో జరిగాయి. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం అపోలో హాస్పిటల్స్ వారి సౌజన్యంతో డా అమృత అజారా మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరం క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. క్యాన్సర్ స్క్రీనింగ్ కొరకు పాప్స్ పరీక్ష, మేమోగ్రామ్ పరీక్ష అవసరమైన రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. 80 మంది మహిళలు ఈ కార్యక్రమంలో ఉచిత పరీక్షలు ద్వారా సంతృప్తి పొందారు అని నిర్వాహకులు భీమరశెట్టి మణి తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు అల్లక రాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వీరభద్ర రావు, శివకోటి, మహేష్, నీలిమ, కృష్ణవేణి, నాగమణి పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం**





**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మనసులో మాట మర్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడించారు. ఆదివారం ఉదయం ఎస్ ఆర్ శంకరన్ ఆడిటరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ భార్గ్, పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, జిసిసి చైర్మన్ కె శ్రవణ్, జిసిసి డైరెక్ట్ బి నాగరాజు, రాష్ట్ర సంస్కృతి, జానపద కలల చైర్మన్ వి. గంగులయ్య, ట్రైకర్ చైర్మన్ కృష్ణారావు వివిధ శాఖల అధికారులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను

ఇంటికి వెలుగు – మహిళే ఇంటికి శక్తి: "మహిళ ఇంటిలో చదువు కొని ఉంటే ఆ ఇంటి నిండా వెలుగని,ప్రతి కుటుంబం వెనుక ప్రతి విజయం వెనుక ఒక స్త్రీ శక్తి దాగి ఉంటుంది. స్త్రీలు కేవలం గృహిణులుగానే కాక, సమాజ గమనాన్ని మార్చగలిగే గొప్ప శక్తి సామర్థ్యాలు కలిగినవారు" అని కలెక్టర్ కొనియాడారు.

పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్ ఈశ్వరి మాట్లాడుతూ మహిళలకు సమాజంలో సరైన గుర్తింపు, ఆత్మగౌరవం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. "ఎప్పుడైతే మహిళకు ఆత్మగౌరవం పెరుగుతుందో, అప్పుడే వారు అన్ని రంగాలలో వెనకడుగు వేయకుండా రాణిస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు విద్యారంగంలో రాణించినప్పుడు మాత్రమే ఉన్నత స్థాయికి ఎదగగలరని అప్పుడు వారికి గౌరవం, గుర్తింపు పొందుతారని తెలియజేశారు.

రాష్ట్ర సంస్కృతి, సృజనాత్మక అకాడమీ చైర్మన్ ఒంపూర్ గంగులయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో అగ్రగామి నేటి సమాజంలో విద్య, వైద్యం, సాంకేతికత, పరిపాలన వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ముద్ర వేస్తున్నారని, వారికి మరిన్ని అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులను, సిబ్బందిని కలెక్టర్ గారు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

ముందుగా విద్యార్థినిలచే సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్,పాడేరు డిఎస్పీ అభిషేక్, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర జానపద కళలు మరియు సాంస్కృతిక, సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణారావు , పాడేరు ఎంపీపీ రత్నాలమ్మ, పాడేరు జడ్పీటిసి కిముడు గాయత్రీ దేవి, లగిశపల్లి సర్పంచ్ పార్వతమ్మ, పాడేరు ఎంపీటీసీ కళావతి, పాడేరు మెడికల్ కాలేజి మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హేమలతా దేవి, డిఆర్డిఏ పిడి వి. మురళి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీరామ్ పడాల్ , గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ, ఆహార భద్రతా అధికారిణి గ్రీష్మ , పాడేరు ఐటిడిఏ ఏవో హేమలత, ఉన్నతాధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- హైదరాబాద్ గో హాస్పిటల్ సీఈవో డాక్టర్ సువర్ణ**

**- నర్సీపట్నంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**




**నర్సీపట్నం రూరల్, మార్చి 8, ( మనసులో మాట) :** డీఆర్డీఏ వెలుగు విభాగం ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సతీమణి, జూబ్లీహిల్స్ 'గో' ఆసుపత్రి సీఈఓ డాక్టర్ సువర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ.. ఒక ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. అందుకే మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా ఎంతో శ్రద్ధ వహించాలన్నారు. ప్రతిరోజూ ప్రొటీన్లు అధికంగా ఉండే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి, విటమిన్ లోపాలు తలెత్తకుండా ఉండటానికి పాటించాల్సిన ఆహార నియమాలపై ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. ఆర్థిక స్వావలంబనతో పాటు ఆరోగ్యపరమైన చైతన్యం ఉన్నప్పుడే మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధించగలుగుతారని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్ తరాలను ఉన్నత స్థాయిలో నిలపడంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమని ఆమె ఉద్ఘాటించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం వచ్చే మహిళలకు తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళా నాయకులను, స్వయం సహాయక సంఘాల సభ్యులను, మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో నర్సీపట్నం జెడ్పీటీసీ సుకల రమణమ్మ, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, మండల టీడీపీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, నాతవరం టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓలు, వెలుగు సిబ్బంది మరియు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు సమాజంలో ధైర్యంగా ముందడుగు వేయాలి

**- రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ**



**నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 8, ( మనసులో మాట) :** మహిళలు సమాజంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా స్థానిక బాలికల హాస్టల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్దినులకు మహిళలపై జరిగే నేరాలు, ఆత్మ రక్షణ తదితర అంశాలపై వివరించారు. మన జీవితంలో కొన్నిసార్లు కోపం, బాధ, నిరాశ వస్తాయని, ఆ సమయంలో కొందరు క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారన్నారు. కానీ అలాంటి నిర్ణయాలు ఒక క్షణంలో తీసుకున్నప్పటికీ, చాలా పెద్ద ప్రభావం చూపుతుందన్నారు. పరీక్షలు, చదువు, కుటుంబ సమస్యలు, స్నేహితులతో చిన్న గొడవలు ఇవన్నీ జీవితంలో సాధారణ విషయాలని, సమస్య వచ్చినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, గురువులు లేదా మంచి స్నేహితులతో మాట్లాడాలని సూచించారు. జీవితం చాలా విలువైనదని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని, కాబట్టి క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని

# అనకాపల్లి లో ఘనంగా ముగిసిన బాలోత్సవ్ వేడుకలు

**సాంస్కృతిక, సామాజిక, సాంఘిక, విజ్ఞానదాయక పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం**






**అనకాపల్లి, మార్చి 8 (మనసు లో మాట ):** అనకాపల్లి న్యూకాలనీ లోని రోటరీ సమావేశ మందిరం లో ఆదివారం బాలోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక, సామాజిక, సాంఘిక, విజ్ఞానదాయక అంశాలకు సంబందించిన పోటీలకు జిల్లాలో గల వివిధ పాఠశాలలలో గల 1 నుండి, 10 వ తరగతి వరకు చదువుతున్న 1650 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై తమ ప్రజ్ఞా, పాఠవాలను ప్రదర్శించారు. ఈ బాలోత్సవ్ ముగింపు వేడుకలలో బాలోత్సవ్ కమిటీ గౌరవాధ్యక్షులు , రామాబాలానంద సంఘం చైర్మన్ బి.ఎస్.గుప్తా, కమిటీ అధ్యక్షులు, సిటీ పబ్లిక్ స్కూల్ అధినేత కె.వి.ప్రకాశరావు, కార్యదర్శి బొప్పే ఉమామహేశ్వరరావు, కమిటీ కన్వీనర్ కడిమిశెట్టి త్రిమూర్తులు రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, కమిటీ ఉత్సవ కన్వీనర్ కడిమిశెట్టి సుభాషిణి, తెలుగు భాషా సమితి అధ్యక్షులు కె.రామమోహన రావు, సాహితీ సంస్థల కన్వీనర్ డాక్టర్ ఐ. చక్రపాణి ప్రసంగించారు. కమిటీ గౌరవాధ్యక్షులు బి.ఎస్.గుప్తా మాట్లాడుతూ ఈ 2026 అనకాపల్లి బాలోత్సవ రెండు రోజుల వేడుకలలో జిల్లా లోని 1800 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. అలాగే రామాబాలానంద సంఘం, రోటరీ క్లబ్, భవ్యశ్రీ, ఎమ్.ఎమ్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఇతర 20 స్థానిక సేవా,సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు, కమిటీ అధ్యక్షులు కె.వి ప్రకాశరావు మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా అనకాపల్లి జిల్లా లో ఈ ఏడాది అనకాపల్లి బాలోత్సవ్ పండుగ వేడుకలను నిర్వహించుకోవడం , అలాగే ప్రస్తుత సమాజములో విద్యార్థులు చెడుత్రోవలకు పోకుండా ఉండటానికి ఇటువంటి బాలోత్సవ్ వేడుకలు ఎంత గానో ఉపయోగపడతాయని అన్నారు. కమిటీ కార్యదర్శి బొప్పే ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్ని విధాల సహకరించిన అందరికీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ కన్వీనర్ కడిమిశెట్టి త్రిమూర్తులు రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏటా కూడా ఈ అనకాపల్లి బాలోత్సవ్ వేడుకలను నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని అన్నారు. కమిటీ ప్రోగ్రామ్ చైర్మన్ , సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ జిల్లాలో గల అన్ని పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సహకరించి తమ విద్యార్థిని విద్యార్థులను 32 రకాల వివిధ పోటీలకు తీర్చిదిద్దటమే గాక ఈ పోటీలకు హాజరయ్యేలా సహకరించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు బి.ఎస్.గుప్తా, కె.వి ప్రకాశరావు ప్రశంసా పత్రాలు, మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఎస్.వి.వర్మ, శిష్టల తమ్మిరాజు, శంకర వరప్రసాద్, జి.ఎల్ ఎన్.శాస్త్రి, కోరాడ అప్పలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## మునగపాక ప్రాంతాన్ని కప్పేస్తున్న పొగ మంచు



**మునగపాక, మార్చి 8, మనసులో మాట..** గత నాలుగు రోజులుగా మునగపాక మండల పరిసరాల్లో పొగ మంచు దుప్పటిలా కప్పేస్తుంది. ఫలితంగా ఆ పొగ మంచులో ప్రయాణం సాగించే వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగించవలసింది పరిస్థితి ఏర్పడుతుంది. అసలే ఇరుకుగా ఉన్న అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పనులు చేపట్టడం వల్ల ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించడంలో వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణం సాగించే వాహనదారులు అనేక పర్యాయాలు ప్రమాదాలకు గురవుతున్నారు. విపరీతంగా కురుస్తున్న ఈ ముంచు వల్ల ఉద్యా వన పంటలు వ్యవసాయం దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. పూతకు వస్తున్న మామిడి, జీడి, నువ్వు పంటలపై ఈ ప్రభావం ఎక్కువగా కొనసాగుతుంది. పగలంతా విపరీతమైన ఉష్ణోగ్రతలతో వేడెక్కిపోతున్న తెల్లవారు 3 గంటల నుండి విపరీతమైన పొగ మంచు కురవడంతో ప్రజలు నానా అగసాట్లు పడుతున్నారు. ఈ పొగ మంచులో ప్రయాణం చేసే ప్రయాణికులు అనారోగ్యానికి గురవుతున్నారు.ఏ

## ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ పాటిస్తే అదే సంపూర్ణ ఆరోగ్యం

**- శ్రీ సుఖీభవ వెల్నెస్ వరల్డ్ ఆధ్వర్యంలో వాకింగ్**



**మునగపాక, మార్చి 8, మనసులో మాట..** మనం తినే ఆహారమే మందుల పని చేయాలి కానీ మందులే ఆహారం కాకూడదు, ఈరోజుల్లో ప్రతి ఒక్కరినీ బాధిస్తున్న మరియు భయపెడుతున్న అనేక అనారోగ్య సమస్యలు అధిక బరువు, బీపీ, షుగర్, థైరాయిడ్, ఎసిడిటీ ,గ్యాస్ట్రిక్, అరుగుదల మరియు వ్యాధి నిరోధక శక్తి లోపాలు మలబద్ధకం ఫైల్స్ కొలెస్ట్రాల్, కీళ్ల నొప్పులు, స్పాండిలైటిస్ వెన్నునొప్పి, చర్మసమస్యలు మహిళల్లో హార్మోన్స్ ఎంబ్యాలన్స్ వల్ల కలిగే పిసిఓడి లాంటి అనేక గైనికల్ సమస్యలకు కారణం పోషకాహారం లోపమని శ్రీ సుఖీభవ వెల్నెస్ వరల్డ్ కోచ్ నలిని ముత్యాలరావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆదివారం అనకాపల్లి అచ్చుతాపురం మెయిన్ రోడ్ లో సభ్యులంతా వాకింగ్ చేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యం గా బరువు తగ్గాలన్న, ఆరోగ్యంగా బరువు పెరగాలన్న, ప్రతిరోజు శరీరానికి కావలసిన పౌష్టికాహారం, రోజు మొత్తం ఉత్సాహంగా ఉండడం, చర్మ సౌందర్యాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యం గురించి అవగాహన తరగతులు స్టేట్ బ్యాంక్ దగ్గర వాడ్రాపల్లి రోడ్ లో మునగపాక గ్రామంలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్పకు ఘన సత్కారం

**- జిల్లా టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**



**దేవరాపల్లి, మార్చి 8, (మనసులో మాట) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్పాను ఘనంగా సత్కరించారు. విశాఖపట్నం కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నాగయ్యపేట సర్పంచ్ కర్రీ పుష్ప చేసిన సేవలను గుర్తించి నారీమణులంతా ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబ వ్యవస్థ నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమన్నారు. మహిళలు శక్తివంతంగా ఎదిగినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల శక్తి, ప్రతిభ, సాధనలను గుర్తుచేసుకునే ప్రత్యేక సందర్భంగా నిలుస్తుందన్నారు . రాష్ట్రంలోని మహిళలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, బొడ్డేపల్లి లలిత, బోయి రమాదేవి, తోట శ్రీదేవి, వై ఆదిలక్ష్మి, సౌజన్య, అప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 9 మార్చి 2026


## మహిళా సాధికారత నినాదం కాదు

# ప్రతి మహిళ జీవితంలో ఆచరణ కావాలి

- బాలికా విద్యతోనే సమాజ మార్పు
- ఘనంగా జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం








**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాకుండా ప్రతి మహిళ జీవితంలో ఆచరణలో ఉండాల్సిన అంశమని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొన్ని చోట్ల మహిళలు వివిధ రకాల సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ విద్య, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన ద్వారా వాటిని అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా బాలికా విద్య సామాజిక మార్పుకు నాంది అన్నారు. ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబాలు అభివృద్ధి చెందితే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితే దేశం ప్రగతి సాధిస్తుందని చెప్పారు. అందు వల్ల ఆడపిల్లల పెళ్లి, బంగారం కోసం ఖర్చు చేసే డబ్బును వారి విద్య కోసం కేటాయిస్తే వారు అద్భుతాలు సృష్టించగలరన్నారు. తన జీవితాన్ని కూడా ఉదాహరణగా ప్రస్తావిస్తూ మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఎంతో ముందుకు వెళ్తారని చెప్పారు. మహిళా సాధికారతకు డొక్కా సీతమ్మను ఒక గొప్ప ఉదాహరణగా కలెక్టర్ అభివర్ణించారు. కుల, మత విభేదాలు అధికంగా ఉన్న కాలంలో కూడా ఎటువంటి వివక్ష లేకుండా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి మానవత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. మహిళ తన జీవితానికి అవసరమైన లక్ష్యాలను స్వయంగా నిర్ణయించి వాటిని సాధించగల శక్తి వచ్చిన రోజునే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. అటువంటి స్థితి వచ్చినప్పుడు మహిళా దినోత్సవం నిర్వహించాల్సిన అవసరం కూడా ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేడు ప్రతి రంగంలో మహిళలు తమ వంతు భాగస్వామ్యాన్ని సమర్థవంతంగా చాటుకుంటున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ పదవి నుంచి శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పారిశ్రామిక వేత్తలు, జిల్లా కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవుల వరకు మహిళలు తమదైన ముద్ర వేశారని అన్నారు. అలాంటి మహిళలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. తన ఎదుగుదలలో కూడా పలువురు మహిళల ప్రేరణ ఉందని, ముఖ్యంగా తన తల్లి, జీవిత భాగస్వామి, స్నేహితులు, స్కూల్ సమయంలో మ్యాథ్స్ టీచర్ జయశ్రీ మేడమ్ ప్రోత్సాహం ఎంతో కీలకమని తెలిపారు. యూపీఎస్సీ పరీక్షలకు మ్యాథ్స్‌ను ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకోవడానికి ఆమె ఇచ్చిన ధైర్యమే కారణమని, నేడు ఐఏఎస్ అధికారిగా నిలవడానికి వారి ప్రేరణ ఎంతో తోడ్పడిందన్నారు. కలెక్టరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్ల నుంచి సిబ్బంది వరకు అనేక మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని, వారి ప్రతిభ, పనితనం ఎంతో నమ్మకం కలిగించేలా ఉందని చెప్పారు. ఏ పని అప్పగించినా అర్ధరాత్రి అయినా స్పందిస్తూ బాధ్యతతో నిర్వర్తిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళల పట్ల ఉన్న వివక్ష భావన పూర్తిగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ సమాజ సమగ్రాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగితే ఆర్థిక స్వావలంబన పెరగడంతో పాటు కుటుంబం, సమాజం అభివృద్ధి కూడా వేగవంతమవుతుందని చెప్పారు. మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నదని, పరిశ్రమల స్థాపనకు రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సహాయం వంటి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చి పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పాఠశాల దశ నుంచే ఆడపిల్లల పట్ల గౌరవంగా ఎలా ప్రవర్తించాలో మగపిల్లలకు బోధించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. రూడా చైర్‌పర్సన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ మహిళా శక్తికి వందనాలు తెలియజేశారు. జిల్లాలో అత్యున్నత పరిపాలనా పదవిలో కలెక్టర్ కీర్తి చేకూరి ఉన్నారని, రాజకీయ రంగంలో పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి ఉన్నారని అన్నారు. ఆధునిక ప్రజా జీవితంలో అధికారిక, రాజకీయ, పారిశ్రామిక రంగాలతో పాటు న్యాయ, పోలీసు తదితర రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందంటే భారం అనే భావన ఉండేదని, నేడు ఆడపిల్ల భరోసా అనే స్థాయికి సమాజం చేరుకుందని చెప్పారు. బాలికల చదువుపై అవగాహన పెరగడంతో డ్రాప్ అవుట్లు తగ్గాయన్నారు. మహిళల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, బాలురు బాలిక అనే వివక్ష భావనను సమాజం పూర్తిగా విడనాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయగా, విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టీ శ్రీదేవి, మహిళా అధికారులు పీ భాగ్యవతి, బీకేఎన్ జ్యోతి, నాతి బుజ్జి, వీ శాంతామణి, వీ పార్వతి, పీ వీణాదేవి, శైలజావల్లి, వీ వినూత్న తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు, రెవెన్యూ మహిళా ఉద్యోగులకు

# క్రీడా పోటీలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా..
- జిల్లా పోలీసు కార్యాలయంలో అత్యంత ఉత్సాహంగా క్రీడా పోటీలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ పర్యవేక్షణలో జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, షాట్ పుట్, రన్నింగ్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ ఉద్యోగుల మధ్య నిర్వహయించిన టగ్ ఆఫ్ వార్ పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆటల పోటీలలో డీఎస్పీ (ఈస్ట్ జోన్) బీ విద్య, డీఎస్పీ (మహిళా పోలీస్ స్టేషన్) వీ సుభద్ర, ఇన్స్పెక్టర్ (మహిళా పోలీసు స్టేషన్) కే మంగాదేవి, ఇతర పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బొమ్మూరులో భయపెట్టిన పొగలు..

## ఉలిక్కిపడ్డ గ్రామస్థులు..

-ఫైర్ ఇంజన్ల సహాయంతో అదుపులోకి మంటలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు గ్రామం ఒక్కసారిగా వణికిపోయింది. ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు, ఆకాశాన్ని కమ్మేస్తూ కారు మబ్బుల్లా దట్టంగా పొగలు..ఇది చూసి గ్రామస్థులు కలవరపాటుకు గురయ్యారు. విద్యుత్తు శాఖ జిల్లా స్టోర్ లో పొగలతో కూడిన మంటలు వ్యాపించాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ కొన్ని గంటల పాటు మంటలు, దట్టమైన పొగ తగ్గలేదు. ఉండీ కొద్దీ ఎక్కువ కావడంతో ప్రజలు కంగారుపడ్డారు. స్క్రాప్ గా పడవేసిన పాత మీటర్లు విద్యుత్తు ప్రమాదం కారణంగా దహనం అవ్వటం వల్ల మంటలు వ్యాపించి..దట్టంగా పొగలు వ్యాపించాయి. టీడీపీ రూరల్ అధ్యక్షుడు మత్సేటి శివ సత్య ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేయడంతో హుటాహుటిన అయిదు ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపుచేశాయి. ఎస్ఈ తిలక్ డీఎఫ్ఓ, డీఈ నక్కపల్లి శామ్యూల్, బొమ్మూరు సీఐ కాశీ విధ్వనాథ్, ఆర్ఐ ప్రసాద్, ఎస్ఐ రమేష్, విద్యుత్ శాఖ అధికారులు మంటలు అదుపయ్యే వరకూ సంఘటనా స్థలంలో ఉండి పర్యవేక్షించారు.



# రాజమండ్రి 47వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** స్థానిక 47వ డివిజన్లోని పద్మశాలి పేట, సిద్ధార్థ నగర్లో రూ.16.4 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 47వ డివిజన్‌లో ప్రస్తుతం సుమారు 17 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులతో కలిపి మొత్తం రూ. 32 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేశాం, ప్రారంభించామని వివరించారు.

**అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు..**

అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు వేస్తున్నామన్నారు. ఇక్కడి అర్బన్ హెల్త్ సెంటర్‌ను పూర్తిగా అభివృద్ధి చేశామని వైద్యావసరాలు కోసం గతంలో రోజుకు 10–15 మంది మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు 100 మంది వస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, వైద్యం, అభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యత అన్నారు.

**మరిన్ని పనులు... పుష్కరాలకు..**

ఈ వార్డులో ఇంకా రూ.2.21 కోట్లతో ముఖ్య రోడ్లు, డ్రెయినేజ్ పనులు పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామన్నారు. పుష్కరాల నాటికి సదరు పనులు పూర్తి చేస్తామన్నారు. సిద్ధార్థ నగర్‌లో సారా వల్ల ప్రాణ నష్టాలు జరిగాయని ఆడవారి పుస్తెలు తెగిన పరిస్థితులు చూశామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రలోభాలు, ఒత్తిళ్లను పక్కనపెట్టి సారాను సంపూర్ణంగా నిషేధించామన్నారు. ఈ ప్రాంతంలో సారాను అరికట్టేందుకు ఉక్కుపాదం మోపామన్నారు.

**అల్లరి మూకలకు హెచ్చరిక..**

ఈ ప్రాంతంలో అల్లరి మూకల బెడద చాలా ఎక్కువగా ఉంటుందని, వారు సమస్యలు సృష్టిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సాగినట్టు ఈ కూటమి ప్రభుత్వంలో సాగదని, అన్నీ విడిచిపెట్టి జాగ్రత్తగా ఉండాలని సిద్ధార్థ నగర్, టీవీ రోడ్డు దగ్గర ఉన్న అల్లరి మూకలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

- మార్చి 09న జిల్లాలో యధావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ - కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** మార్చి నెల 9 వ తేదీన కాకినాడ జిల్లాలో పీజీఆర్ఏ, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా సోమవారం ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు తమ సమస్యలకు సంబంధించిన న్యాయ సలహాలు సూచనలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ప్రాముఖ్యంగా అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీఖిఎ. ఖజా.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చుని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# 'కల్తీ పాల' ఘటనలో మరొకరు మృతి -11కు చేరిన మృతుల సంఖ్య

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** నగరంలో 'కల్తీ పాల' ఘటనలో ఆదివారం మరొకరు మృతిచెందారు. దీనితో మృతుల సంఖ్య 11కు చేరింది. నగరంలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రస్తుతం 9మంది చికిత్స పొందుతున్నారు. స్థానిక లాలా చెరువు కు చెందిన సేనాపతి రామలక్ష్మి (73) నగరంలోని డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 10.43 గంటలకు మృతి చెందినట్టు హెల్త్ బులెటిన్ ద్వారా వైద్య వర్గాలు వెల్లడించాయి. మూత్రపిండ వైఫల్యంతో దురదృష్టవశాత్తు ఆమె మరణించినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కే వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 9మంది వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచి, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగిస్తున్నామని డీఎంహెచ్ఓ తెలిపారు. స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో నలుగురు, డెల్టా హాస్పిటల్ లో ఒకరు, రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆసుపత్రిలో ముగ్గురు, రవి చైతన్య ఆసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నట్టు తెలిపారు. రోగులు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో సముచిత వైద్య చికిత్స పొందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డీఎంహెచ్ఓ కే వెంకటేశ్వరరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని దగ్గరగా పర్యవేక్షిస్తున్నట్టు డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు సతీమణికి నాన్ బెయిల్ బుల్ వారెంట్ జారీ

- డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసు (డోర్ డెలివరీ)లో ఈ నెల 5న రాజమండ్రి ఎస్సీ ఎస్టీ కోర్టు లక్ష్మీ దుర్గ నాన్ బెయిల్ వారెంట్ జారీ చేస్తూ న్యాయమూర్తి సునంద ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దళిత డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు భార్య లక్ష్మీ దుర్గ భర్త కూడా పాల్గొన్నారని అడిషనల్ ఛార్జి షీట్ లో సిట్ పేర్కొంది. ఈ కేసులో ఆమెను ఏ 2 గా చేర్చి ఆధారాలు న్యాయ స్థానం ముందు ఉంచారు పోలీసులు. అడ్డతీగల, కాకినాడ లలో లక్ష్మీ దుర్గ లేరని పరారీలో ఉన్నట్లు గుర్తించారు. హత్య జరిగినప్పుడు తాను బంధువులను పరామర్శించడానికి హాస్పిటల్ కి వెళ్లానని గతంలో ఇచ్చిన వాంగ్మూలంలో లక్ష్మీదుర్గ పేర్కొన్నారు. అయితే ఆమె తప్పుడు సమాచారం ఇచ్చిందని.. సుబ్రహ్మణ్యం హత్య జరిగిన మే 19, 2022 రాత్రి అనంత బాబుతో పాటు ఆమె కూడా కారులో ఉందని సిట్ సీసీ కెమెరా విజువల్స్ కలెక్ట్ చేసింది. ఇప్పటికే ఈ కేసులో లక్ష్మీ దుర్గని సిట్ విచారణకు పిలిచారు. ఈ నెల 5 వ తేదీన ఎస్సీ ఎస్టీ కోర్టు లక్ష్మీ దుర్గకు నాన్ బెయిల్ వారెంట్ ను న్యాయమూర్తి సునంద ఆదేశాలు జారీ చేశారు. ఆనాటి పాలకులూ పోలీసులూ ఏకమై తాత్కాలికంగా ఉపశమనం పొందొచ్చేమో తప్ప న్యాయపోరాటం చేస్తే చట్టం నుంచి తప్పించుకోవటం సాధ్యం కాదని, వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు ఒక ఉదాహరణ అని బాధితులకు అండగా ఉండి న్యాయ పోరాటం చేస్తున్న సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జగన్నాధపురం జే.రామారావుపేట మక్కా మసీద్ కమిటీ వారు ఎం ఎం ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కొండబాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ దాతృత్వం, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీక అని, కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, వారి విద్యా ఉద్యోగ అవకాశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనారిటీల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంజాన్ పండుగ ప్రజల మధ్య ప్రేమ, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముస్లిం మైనారిటీలంతా ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానని కొండబాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మక్కా మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆశ్రిఫ్ ఆలీ, వల్లీ బాషా, మైనారిటీ నాయకులు ఎండీ ఖాన్, ఎస్ కే రహీమ్, ఎం ఏ తాజుద్దీన్, ఎండీ ఆన్సర్, సయ్యద్ అలీ, అన్వర్, ఇమామ్ సాహెబ్, అయేషా, అర్బన్ భాష, స్థానిక నాయకులు పసగడుగుల శేషగిరిరావు, బొడ్డు శివాజీ, పిర్ల రాంబాబు, మండపాక దుర్గాప్రసాద్, తెప్పల రామలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



# గ్యాస్ ధరల పెంపు అమానుషం

## - అప్పలకొండ

**సామర్లకోట (మనసులో మాట) మార్చి 8 ;** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ వంటగ్యాస్ ధరలు పెంచడం అమానుష్యమని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ అన్నారు. ఆదివారం సామర్లకోటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహ అవసరాల నిమిత్తం వాడే సిలిండర్లకు 65 రూపాయలు, వాణిజ్య సిలిండర్లకు 115 రూపాయల వంతున ధరలు పెరగటంతో ప్రజలు, ప్రధానంగా మహిళలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరాలు ఇవ్వాల్సింది పోయి, గ్యాస్ ధరల పెంపుతో షాక్ ఇవ్వటం దారుణం అన్నారు. యుద్ధం షాకుతో ఆకస్మాత్తుగా ధరలు పెంచడం వల్ల మహిళలు, చిరు వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి కావటం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందిస్తూ పెంచిన ధరలను తగ్గించి, మహిళా దినోత్సవ కానుకగా అందించాలని అప్పలకొండ డిమాండ్ చేశారు. ప్రజల ఆర్థిక సంక్షోభాన్ని గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అప్పలకొండ అన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## - సుధామ జిల్లెళ్ల మాజీ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ & సహాయ సొసైటీ ఫౌండర్



**భీమవరం, (మనసులో మాట) మార్చి 8 :** మహిళలు స్వతహాగా దీశాలులు వారికి సమస్య పరిష్కారం, వారితో మెలగడం, సంస్కారవంతంగా ప్రవర్తించడంతోపాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ మెరుగ్గా కలిగి ఉంటారని. అవకాశాల్లో సగానికి పైగా ఇప్పటికే మహిళలు చేరుకున్నారని వీటన్నిటి మహిళలలో ఉన్నటువంటి పట్టుదల అంకితభావం ఇస్తుందని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు సుధామ. జిల్లెళ్ళ అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఇటీవల సైబర్ క్రైమ్ బారిన పడే అనేకమంది మహిళలు, యువత చాలా ఇబ్బందులకు, మానసిక అలజడికి లోనయ్యే పరిస్థితుల్లో చిక్కుకున్నారని గణాంకాలు తెలుపుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు అపరిచితులతో వివిధ సామాజిక మాధ్యమాల్లో ఎంత తక్కువ పరిచయం పెంచుకుంటే అంత శ్రేయస్కరం అన్నారు. అంది వచ్చిన అవకాశాలను అందుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఒక ఉద్యోగిగా వివిధ రంగాలలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా మహిళలకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు తూర్పు గోదావరి జిల్లా ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా విభాగం చైర్‌పర్సన్ ఎం నాగలక్ష్మి వందన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై ఆమె ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో ఏపీజేఏసీ అమరావతి నాయకులు, మహిళా విభాగం సభ్యులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మహిళల ఐక్యత, సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# సాయి హాస్పటల్స్ లో ఆర్థ్రోస్కోపి సదస్సు

## - గోదావరి జిల్లాల్లో తొలిసారి







**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** ఇండియన్ ఆర్థ్రోస్కోపి సొసైటీ రాజమహేంద్రవరం నగరంలోని సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యాపురం సాయి హాస్పటల్స్ సినాప్స్ ఆడిటోరియంలో కోస్తా జిల్లాల్లో తొలిసారి ఆర్థ్రోస్కోపి సదస్సు నిర్వహించారు. మోకాలి శస్త్ర చికిత్సా విధానాల్లోని అత్యాధునిక పద్ధతులపై నిర్వహించిన ఈ వైద్య విజ్ఞాన సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్య నిపుణులు మాట్లాడారు. కీ హూల్ (ఆర్థ్రోస్కోపి) ద్వారా మోకాలి సర్జరీలను చేసే విధానాల్లో కొత్త కొత్త ఆవిష్కరణలు జరిగాయని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ఏ పూర్ణచంద్ర తేజస్వి, డాక్టర్ నాగరాజ్ శెట్టి, డాక్టర్ గంగవరపు శ్రీధర్, డాక్టణ షమీర్ షేక్, డాక్టర్ కే విజయ్ కుమార్ వివరించారు. ఏసీఎల్, పీసీఎల్, మెనిస్కస్ రూట్ రిపేర్, మెనిస్కస్ రిపేర్, ఏసీఎల్ రివిజన్ వంటి సర్జరీల్లోనే అత్యంత క్లిష్టమైన సర్జరీలను వైద్య నిపుణులు సాయి హాస్పటల్స్ లోని ఆపరేషన్ థియేటర్లో చేస్తూ సినాప్స్ ఆడిటోరియంలోని స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులకు ప్రదర్శిస్తూ, మెళకువలను వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 100 మందికి పైగా వైద్య నిపుణులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ప్రతి 3 నెలలకు ఒకసారి విధిగా వైద్య విజ్ఞాన సదస్సును నిర్వహించటం ద్వారా వైద్య విధానాల్లోని కొత్త ఆష్కరణలను వైద్య నిపుణులకు అందించాలన్న లక్ష్యంతో సాయి హాస్పిటల్స్ నిర్వహిస్తున్న వైద్య విజ్ఞాన సదస్సుల్లో భాగంగానే ఈ సదస్సును నిర్వహించినట్లు సాయి హాస్పటల్స్ అధినేత డాక్టర్ కే విజయకుమార్ తెలిపారు. వైద్య విజ్ఞాన రంగంలో కొత్త సాంకేతిక ఆవిష్కరణలు జరిగినపుడు వాటిని అందివచ్చుకోవటంలో సాయి హాస్పిటల్స్ ఎప్పుడూ ముందుంటుందని, అదే సమయంలో గోదావరి జిల్లాల్లోని వైద్యులకు కూడా ఆధునిక ఆవిష్కరణలను అందించాలన్నది సాయి హాస్పటల్స్ లక్ష్యమని డాక్టర్ విజయకుమార్ చెప్పారు.ఖంం

# సంకల్ప బలమే లక్ష్యంగా..

## - విషాదంలోనూ "విశ్వ" విజయం
## - కన్నీటిని మింగుతూ..ముందుకు సాగిన ఓ యువతి కథ ఇది








**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** విషాదంలోనూ 'విశ్వ' విజయం ఆమె సొంతం. ఈ విజయమేమీ ఎగురుకుంటూ వరించలేదు. ఎన్నో కష్టాలు, అవరోధాలు.. వీటన్నిటినీ అధిగమించుకుంటూ..సంకల్ప బలంతో లక్ష్యం దిశగా పడ్డ అడుగులు అవి. తండ్రిని కోల్పోయిన బాధ ఒక పక్కడ జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పం మరో పక్క. ఈ రెండు భావాల మధ్య కన్నీటిని మింగుకుంటూ ముందుకు సాగిన ఓ యువతి కథ ఇది. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా లక్ష్యం మీద నమ్మకం ఉంటే విజయం సాధించవచ్చని తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం దుళ్ళ గ్రామానికి చెందిన దూడల విశ్వశ్రీ ప్రియ నిరూపించింది. రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం దుళ్ళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దూడల నాగేశ్వరరావు గత ఏడాది సెప్టెంబర్ లో అనారోగ్యంతో కన్నుమూశారు. తండ్రి మరణం విశ్వశ్రీ ప్రియను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఏకైక కుమార్తెగా అన్నీ తానై తండ్రి అంత్యక్రియలు నిర్వహించింది. వారణాసికి వెళ్లి హస్తికల నిమజ్జనం చేసి కుమారుడి బాధ్యతను కూడా నిర్వర్తించింది. నాగేశ్వరరావు దంపతులకు సంతానం లేకపోవడంతో 2003లో తమ మేనకోడలు సరిత కుమార్తె విశ్వశ్రీ ప్రియను చిన్న వయసులోనే దత్తత తీసుకున్నారు. కన్నకూతురి కంటే ఎక్కువ ప్రేమతో పెంచారు. ఎల్కేజీ నుండి ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ విద్య అందించి మంచి భవిష్యత్తు కోసం కృషి చేశారు. తండ్రి ఆశయాన్ని నిలబెట్టాలని విశ్వశ్రీ ప్రియ వైద్య విద్యను లక్ష్యంగా ఎంచుకుంది. నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి శ్రీకాకుళంలోని జెమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతోంది. బీ కేటగిరీ సీటు కావడంతో చదువు పూర్తయ్యేసరికి భారీగా ఖర్చు అవుతుందని తెలిసినా తండ్రి నాగేశ్వరరావు వెనకడుగు వేయలేదు. తన కుమార్తె డాక్టర్ కావాలని కలలు కంటూ చదువుకు పూర్తి మద్దతు ఇచ్చారు. అయితే విధి వేరేలా తీర్మానించింది. నాగేశ్వరరావుకు క్యాన్సర్ నిర్ధారణ కావడంతో విశ్వశ్రీ ప్రియ తన చదువుకంటే తండ్రి ఆరోగ్యానికే ప్రాధాన్యం ఇచ్చింది. కళాశాల నుండి ఇంటికి వచ్చి నెల రోజుల పాటు తండ్రికి సేవలు అందించింది. అయినప్పటికీ "నువ్వు చదువు ఆపకూడదుడ డాక్టర్ అయి ఊర్లో ఆసుపత్రి నిర్మించి పేదలకు వైద్య సేవలు అందించాలి" అని తండ్రి చెప్పిన మాటలు ఆమెకు ధైర్యం ఇచ్చాయి. తండ్రి మరణంతో మూడు నెలలు కళాశాలకు వెళ్లలేకపోయినా విశ్వశ్రీ ప్రియ తన లక్ష్యాన్ని మర్చిపోలేదు. ఇంట్లోనే చదువుకుంటూ ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం పరీక్షలకు హాజరైంది. కన్నీటిని దిగమింగుకుంటూ రాసిన ఆ పరీక్షల్లో ఆమె ఉత్తీర్ణత సాధించింది. విషాదాన్ని జయించి సాధించిన ఈ విజయం ఆమె సంకల్పానికి నిదర్శనం. అయితే ప్రస్తుతం విశ్వశ్రీ ప్రియ జీవితంలో మరో పరీక్ష ఎదురవుతోంది. తండ్రి తన చదువు కొనసాగేందుకు నాలుగో సంవత్సరానికి అవసరమైన రూ.16 లక్షల విద్యా రుణం ముందుగానే బ్యాంకులో ఖరారు చేయించారు. కానీ ఆ రుణం పొందేందుకు అవసరమైన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఆమె గత ఆరు నెలలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతోంది. తండ్రి ఆస్తి దక్కకూడదన్న కారణంతో కొందరు బంధువులు ఆమెను కుటుంబ సభ్యురాలిగా నమోదు చేయడానికి నిరాకరిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆమె చదువు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఒక వైపు తండ్రి కోల్పోయిన బాధఉ మరో వైపు చదువు కొనసాగించాలనే పట్టుదలఉ ఈ రెండింటి మధ్య పోరాడుతున్న విశ్వశ్రీ ప్రియ కథ మనసును కదిలించేలా ఉంది. మానవతా దృక్పథంతో అధికారులు స్పందించి ఆమెకు అవసరమైన ధ్రువపత్రాలు అందించి వైద్య విద్య కొనసాగేందుకు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తండ్రి కలను నిజం చేసి పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విశ్వశ్రీ ప్రియకు సమాజం అండగా నిలిస్తే మరో మంచి వైద్యురాలు దేశానికి లభించే అవకాశం ఉందనడంలో సందేహం లేదు.

# రాజమండ్రి పీఎంపీలచే ఘనంగా మహిళా దినోత్సవం





**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి 8:** మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధికారతను పురస్కరించుకుని అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడుతోందని ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ నిర్వాహకురాలు కంతా స్వాతి అన్నారు. స్థానిక దానవాయిపేట ఆర్ఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంతా స్వాతి మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించడంతో పాటు, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దినోత్సవం ప్రేరణగా మహిళలకు అవకాశాలను కల్పించడం, మహిళల ఆరోగ్య పరిరక్షణ కు ఆరోగ్య శిబిరాలు, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ అన్నీ మంచి విజయాలను పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా కంతా స్వాతిని సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళా పీఎంపీ సభ్యులను కంతా స్వాతి చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ దేవానందం, మండల కార్యదర్శి మట్టా రమేష్, సరోజిని, శైలజ, రాజ్యలక్ష్మి, హీరా, కే దుర్గ, వీ శ్రీదేవి, బీ లక్ష్మి, డీ రత్నం, విజయ, మహాలక్ష్మి, జోషి ప్రియ తదితరులు హాజరయ్యారు.



# కష్టార్జితంతోనే ఆత్మ విశ్వాసం

- ప్రతి మహిళా స్వశక్తితో జీవించాలి - సమాజానికి ఆదర్శంగా నిలవాలి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మాలే విజయలక్ష్మి పిలుపు
- మాజీ కార్పోరేటర్ కప్పల వెలుగుకుమారి, కుట్టు మిషన్ శిక్షణ టీచర్లకు సత్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** మహిళలు తమ స్వార్జితంతో జీవించినప్పుడే ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, సమాజంలో గౌరవం ఏర్పడుతుందని శ్రీ రాజరాజేశ్వరి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి అన్నారు. మనం కష్టపడుతూ తోటి మహిళలకు ఉపాధి కల్పించినప్పుడే పది మందికి ఆదర్శంగా నిలుస్తామన్నారు. స్థానిక 13వ వార్డు తాడితోట కమ్యూనిటీ హాలులో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ అంటర్జాతీయ మహిళా దినోత్సవం ఎలా ఏర్పడింది, దాని ప్రాధాన్యత వివరించారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు సంఘ సంస్కర్త వీరేశలింగం మహిళల అభ్యున్నతికి కృషి చేశారని విజలయలక్ష్మి గుర్తు చేశారు. అయితే మహిళలకు ప్రాధాన్యత కల్పించిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టి, బడుగు బలహీన వర్గాల మహిళలను పైకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని ఆమె అన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారని ఆమె కొనియాడారు. ఇలాంటి కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడడానికి ఎంతగానో చేయూతనిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని మనం ఎల్లవేళలా వెన్నంటి ఉంటూ కృతజ్ఞత చాటుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగుకుమారిని, అలాగే కుట్టు శిక్షణ కేంద్రం టీచర్లు కిలపర్తి సూర్యకుమారి, అల్లూరి లక్ష్మి లను మహిళా దినోత్సవం సందర్భంగా మాలే విజయలక్ష్మి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కప్పల వెలుగు కుమారి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిని పూజించాలని, భార్యను ప్రేమించాలని, చెల్లిని దీవించాలని సమాజ పరంగా మహిళకు ఇచ్చిన గౌరవమన్నారు. మహిళ ఉంటేనే సృష్టి అని, సృష్టి ఉంటేనే గమనమని ఆమె అన్నారు. దేనికైనా ఆడదే మూలమన్నారు.ఆడదే ఆధారం పాటను ప్రస్తావించారు. ఆడదానిపై ఎన్నో పాటలు, ఎన్నో కథలు, అనేక మంది దేవతలుగా పూజలందుకుంటున్నారని, అందుకే సృష్టిలో మహిళ పూజనీయురాలని అన్నారు. కుట్టు శిక్షణ ఇస్తున్న టీచర్లను స్ఫూర్తిగా తీసుకుని, మీరు కూడా మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని వెలుగు కుమారి పిలుపునిచ్చారు. బోను ఈశ్వరి, కర్ణం లక్ష్మి నాయుడు, సీహెచ్ ధనలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జీజీహెచ్ ఆసుపత్రి పల్మనరీ వైద్యురాలు మేరి వసంతకి ఘన సత్కారం

## - బీఎంపీ రూరల్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఎంపీ రాజమహేంద్రవరం రూరల్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పల్మనరీ డాక్టర్ మేరి వసంత కి చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మేరీ వసంత రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారన్నారు. మహిళలు తమదైన శైలిలో కుటుంబాలను నడుపుతూ సమాజాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే శ్రీనివాస్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, రూరల్ అధ్యక్షుడు ఎస్కే సిద్దు, ప్రధాన కార్యదర్శి పీవీ వెంకటేశ్వరరావు, కోశాధికారి ఆర్ ఈశ్వర్ ప్రభు, ఉపాధ్యక్షురాలు బీ సరోజిని దేవి, సంయుక్త కార్యదర్శి కే రవి కుమార్, కార్యవర్గ సభ్యులు జీ శ్రీనివాస్, ఎస్ వీ మోహన్, ఎం సింహాద్రి నాయుడు, టీ సూర్యకృష్ణ పాల్గొన్నారు.

# ఇంటర్ నుంచి ఐఐటీ, మెడిసిన్ వరకు ఉచిత విద్య కోసం..

## -'స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ ట్రస్టు' ప్రవేశ పరీక్ష

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** ఇంటర్మీడియట్లో ఉచిత కార్పొరేట్ విద్య.. ఆ తర్వాత ఐఐటీ, మెడిసిన్ వంటి చదువుల్లో స్కాలర్ షిప్ లను అందించేందుకు 'స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ ట్రస్టు' ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోందని మేనేజింగ్ ట్రస్టీలు డీ మధుసూదనరావు, ఎం కూర్మారావు, జే రూపస్ రావు, ఎన్ డేవిడ్ రాజు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ రెండో తేదీన ఉదయం 10 గంటలకి రాజమండ్రిలో పలు కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల ఏడో తేదీ నుంచి ఆన్ లైన్లో అప్లికేషన్ల దరఖాస్తు ప్రక్రియ మొదలైందని 23వ తేదీ వరకు అభ్యర్థులు అప్లై చేసుకోవచ్చు అన్నారు. https://spruha.org/వెబ్ సైట్ లో క్యూఆర్ కోర్ట్ స్కాన్ చేసి ద్వారా అప్లికేషన్లను ఆన్ లైన్లో సబ్మిట్ చేయాలని వారు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అంటే 2025-26 విద్యా సంవత్సరంలో ప్రీ ఫైనల్ లో 500 మార్కులు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులైతే తల్లిదండ్రుల వార్షికాదాయం లక్షా ఇరవై వేలు, పట్టణ ప్రాంత విద్యార్థులైతే వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,44,000లు లోపు ఆదాయం కలిగిన విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ఏఎస్ఆర్, అనకాపల్లి, విశాఖపట్నం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు, కాకినాడ జిల్లాల పరిధిలో ఉండే విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష రాయాలని వారి పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన సమానత్వపు ఫలాలు అనేక కులాలకు కాకపోయినా కనీసం ప్రతిభ ఉండి ఆర్థిక వెసులుబాటు, సరైన మార్గదర్శకత్వం లేక అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతున్న అట్టడుగు వర్గాల అనాథ పిల్లలు, సింగిల్ పేరెంట్ ఉన్న పిల్లలు, పేద పిల్లలను గుర్తించి వారికి ఉన్నత విద్య అందించటం, కెరియర్ గైడెన్స్ ఇప్పించటం తద్వారా ఉత్తమ, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దటం ఈ ట్రస్టు యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. క్వాలిఫై అయిన అభ్యర్థులకు కార్పొరేట్ కాలేజీలలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ ఉచిత విద్యతో పాటు ఐఐటీ, జేఈఈ, నీట్లకు కూడా కోచింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఐఐటీ, ఎన్ఐటీ, జేఎన్టీయూ, ఎయిమ్స్, జిప్మర్ వంటి జాతీయ కళాశాలలో చదివేటప్పుడు స్కాలర్ షిప్ లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9959 50 7507, 93900 59900 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవచ్చు అన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేడు పీజీఆర్ఎస్ - 'మీకోసం', రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదే విధంగా డివిజన్ మండల కేంద్రంలో "మీ కోసం" కార్యక్రమం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక), రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నేడు (సోమవారం) నిర్వహించబడనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే నమోదైన అర్జీల ప్రస్తుత స్థితి తదితర వివరాల కోసం 1100 కు నేరుగా కాల్ చేయవచ్చని ఆమె సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల స్థాయిలలో కూడా "మీ కోసం", రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్‌కు హాజరవుతారని చెప్పారు. తహశీల్దార్లు తమ ప్రధాన కార్యాలయాల నుంచి హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. అదే విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో పరిశీలన కూడా జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో కూడా అర్జీలను స్వీకరించే ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు మరింత మెరుగ్గా పౌర సేవలను 95523 00009 వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## కొంతమూరులో మంచినీటి సమస్యపై ఆరా తీసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**-క్షేత్ర స్థాయిలో పరిశీలన**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి మంచినీటి సమస్యలపై భారతీయ జనతా పార్టీ 'జనతా వారధి' జట్టు క్షేత్ర స్థాయిలో పర్యటనలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా కొంతమూరు గ్రామంలో శేషాద్రి లేఅవుట్ చుట్టుపక్కల దాదాపు 200 కుటుంబాలకు మంచినీటి తాగునీటి సమస్యపై జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో 'జనతా వారధి' జట్టు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టింది. స్థానికులు ప్రతి ఇంటికి నీటి సరఫరా సౌకర్యం లేదని, నీటి నాణ్యత కూడా ఇబ్బందికరంగా ఉందని, తద్వారా వృద్ధులు పిల్లలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఈ సమస్యను జనతా వారిది కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, తద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ద్వారా అవసరమైన చర్యలపై చర్చిస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు. స్థానికులు దశాబ్దాలుగా కొనసాగుతున్న తమ సమస్యను త్వరగా పూర్తి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నాగల శివకుమార్, మండల కార్యదర్శి విశ్వకోటి దుర్గారావు, స్థానిక బీజేపీ నేతలు పడాల హాతీరాం, సూర్యకిరణ్, సత్య శ్రీనివాస్, జిల్లా జనతా వారిధి జట్టు, ఎమ్మెస్ కే రాజు, సత్యప్రసాద్ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కృషి చేయాలి - నందివర్ధనం



**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 08:** సమాజంలో మహిళలందరూ సమాన అవకాశాలు పొందేలా, మహిళ సాధికారతను సాధించేందుకు సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధనం కోరారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీమాభాయి మహిళా మండలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీమాభాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధన మాట్లాడుతూ మహిళలు సమాన అవకాశాలు పొందేలా, సాధికారతను సాధించేలా అందరూ సామాజిక బాధ్యతతో కృషి చేయాలన్నారు. అనంతరం మహిళలకు బాలికలకు ఆటలు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ ప్రమీల, బీమాబాయి మహిళా మండలి సమన్వయకర్త లోవరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు దేవి, వరలక్ష్మి, నాగమణి, సునీత అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ తప్పకుండా జనసేన సభ్యత్వాన్ని తీసుకోవాలి

**- సృష్టికి .. జీవ పరిణామ క్రమానికి .. మానవ మనుగడకు స్త్రీయే మూలం**

**- హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళా దినోత్సవం, జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 8 :** సృష్టికి .. జీవ పరిణామ క్రమానికి .. మానవ మనుగడకు స్త్రీయే మూలమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలో అల్లం వాణి రమేష్ దంపతుల సౌజన్యంతో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు రూ 200 లకే జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదును ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడుతూ అమ్మగా, భార్యగా, సోదరిగా అనేక రూపాల్లో కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని కొత్త ప్రాణానికి జీవం పోసే అతీత శక్తి స్త్రీ అని అన్నారు. ప్రతి స్త్రీ తప్పకుండా జనసేన సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు. మహిళ దినోత్సవంగా సందర్భంగా మహిళల కోసం రూ 200 లకే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పార్టీ భావజాలం నమ్మే వారందరూ పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ప్రమాద బీమా రూ 5 లక్షలు వర్తిస్తుందని అన్నారు. అనంతరం మహిళలకు సభ్యత్వాలను చేశారు. ముందుగా మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి పత్తి హరివర్ధన్, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, వబిలిశెట్టి రామకృష్ణ, యర్రంశెట్టి శివకృష్ణ, హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ కార్యదర్శి జానపాటి మధు సుధన్, కుక్కల బాల, జీవిఐటి అప్పారావు, రాంప్రసాద్, ఆకుల శ్రీను, అరేటి సాయి, ఎస్ఎస్ గిరి, పెన్నాడ శ్రీను, భారతి, చిన్ని, హైమావతి, శారద, శ్యామల, సుంకర రవి, సోమేశ్వర స్వామి దేవస్థాన ట్రస్ట్ సభ్యులు, మావుళ్ళమ్మ దేవస్థాన ట్రస్ట్ సభ్యులు యార్లగడ్డ రమేష్, రామాయణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ లేనిదే సృష్టి లేదు

**- నింగి నుంచి నేల వరకు మహిళా సాధికారత**

**- హెచ్ పి వి వ్యాక్సిన్ అవగాహన ర్యాలీతో మహిళా దినోత్సవానికి ప్రత్యేక గుర్తింపు**

**- ప్రతి ఇంటికొక మహిళా పారిశ్రామికవేత్త లక్ష్యం**

**- మహిళల ఆరోగ్యం, ఆర్థిక స్వయం అభివృద్ధికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి**

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**




**రామచంద్రపురం(మనసులో మాట) మార్చి 08..** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రామచంద్రపురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు హ్యూం వ్యాక్సిన్ అవగాహన కోసం భారీ ర్యాలీ

మొదటగా మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వి.ఎస్.ఎం కళాశాల నుంచి టౌన్ హాల్ వరకు భారీగా జరిగింది. అనంతరం టౌన్ హాల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా సమావేశం నిర్వహించారు. మహిళలకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం లేదని, సృష్టి కొనసాగదని మంత్రి పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీ స్థానం ఎంతో గొప్పదని గుర్తుచేశారు. "కార్యేషు దాసి కరణేషు మంత్రిఢ భోజ్యేషు మాతఢ" అంటూ స్త్రీమూర్తి గొప్పతనాన్ని మన పూర్వీకులు అద్భుతంగావర్ణించారన్నారు. కుటుంబాన్ని ఓర్పు, సహనంతో ముందుకు నడిపించే శక్తి మహిళలదేనని తెలిపారు.

అన్ని రంగాల్లో మహిళలు నింగి నుంచి నేల వరకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు.

గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన అవసరమని, మహిళలు గర్భాశయ క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వ కృషి,మహిళల్లో రక్తహీనత తగ్గించేందుకు, మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సమాజం పట్ల బాధ్యతతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ పలు శిక్షణా కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలుకల్పిస్తోందన్నారు.

జాబ్ మేళాల ద్వారా ఉపాధి గత 14 నెలల్లో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 7000 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.స్త్రీ శక్తి, మహిళా ఆరోగ్యం, సాధికారత, సౌందర్యం, గౌరవం అనే అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా ఉద్యోగమేళా నిర్వహించారు.

**మహిళలకు రుణాలు వ్యాపార అవకాశాలు**

ముఖ్యంగా మహిళలకు ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో రుణాలు మంజూరు చేయిస్తున్నామని చెప్పారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో 60 షాపులు నిర్మించి మహిళలకు కేటాయిస్తామని ప్రకటించారు.

ప్రతి ఇంటికొక మహిళా పారిశ్రామికవేత్త

మహిళల ఆర్థిక స్వయం అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఇంటికొక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రూ. 11.50 కోట్లతో ద్రాక్షారామంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మించి మహిళల జీవనోపాధికి కృషి చేస్తామన్నారు. అలాగే ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలు

మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆస్తి హక్కు, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సుష్మ ఆదిత్య (గైనకాలజిస్ట్) మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి తెలుసుకోవడం అంటే భవిష్యత్తులో క్యాన్సర్‌ను తగ్గించేందుకు ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు. 9 నుంచి 45 సంవత్సరాల లోపు మహిళలు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

**మహిళలకు సన్మానం**

అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సుష్మ ఆదిత్యతో పాటు పలువురు మహిళలను మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో సన్మానించారు. అంతకుముందు మహిళలకు పోషకాహార అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ వరహాలక్ష్మి, ఎన్ వసంత, ఎస్ కుమారి, ఏ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా శక్తికి సన్మానం - చీరలతో సత్కారం

**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.. మాజీ ఎమ్మెల్యే "పిల్లి - మహిళా దినోత్సవం సందర్భంగా 400 మందికి పంపిణీ**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం మహాలక్ష్మి నగర్‌లోని తమ నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది మహిళలకు పసుపు, కుంకుమ, పూలు, గాజులు,చీరలు, జాకెట్లు అందజేశారు.అనంతరం మహిళలుచే కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ...మహిళల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు. కుటుంబాన్ని సక్రమంగా నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలిచేది మహిళలేనని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. మహిళల ఆత్మవిశ్వాసం పెరిగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తాను కూడా ఒక సాధారణ ఇల్లాలిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ భర్త, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి ప్రోత్సాహంతో ప్రజాసేవలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో తొలుత జడ్పీటీసీగా సేవలందించే అవకాశం లభించిందని, అనంతరం సంపర ఎమ్మెల్యేగా, తదుపరి కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం వచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం కృషి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ యే అని ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ మహిళా పక్షపాతి గా ముఖ్యమంత్రి చంద్ర బాబు పరిపాలన సాగిస్తున్నారని, వారి వారసత్వాన్ని అందిపుచ్చుకుని నారా లోకేష్ కూడా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని కొనియాడారు.మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు చీరలు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ మహిళా కార్యదర్శి పలివెల గాయత్రి,గొర్రిపూడి ఎంపీటీసీ యనమదల వెంకటలక్ష్మి, నడకుదురు మార్కెట్ కమిటీ డైరక్టర్ గండి వరలక్ష్మి,ఎంపీ సానా సతీష్ కార్యాలయం ఇంచార్జి మేకా లక్ష్మణ్ రావు, రిటైర్డ్ ఎంపిడిఓ విశ్వనాథ్ రెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ డిప్యూటీ మేయర్ కాళ్ళ సత్తిబాబు,క్లస్టర్ ఇంచార్జ్ లు గండి వెంకటేశ్వర రావు,తాతపూడి రామకృష్ణ, మిరపల ప్రకాష్, కొమిరిశెట్టి నరసింగ రావు, మద్దూరి స్వామి,మాజీ జడ్పీటీసీ బుంగా సింహాద్రి, విశ్వనాథ రెడ్డి, కరప, కాకినాడ రూరల్ మండలం లోని వివిధ గ్రామ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




ప్రభుత్వ విద్యను విస్మరిస్తున్న

# కూటమి ప్రభుత్వం

**- విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి**

**- పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే భాస్కర్, వినోద్ కుమార్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) రాష్ట్ర అధ్యక్షుడు కే భాస్కర్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పీడీఎస్యూ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ తిరుపతిరావు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు దారుణంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగానికి ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. యువగళం పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే పీజీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తా అని చెప్పి ఇచ్చిన హామీ మర్చిపోయాడని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే విడుదల చేయాలని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలని, పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. సంక్షేమ వసతి గృహంలో ఉన్న హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండు చేశారు. సొంత భవనాలు ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండు చేశారు. అదే విధంగా ఉన్నత విద్యకు రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 0.77 శాతం మాత్రమే నిధులు కేటాయించి ఉన్నత విద్యను నిర్వీర్యం చేశారని అన్నారు. ఖాళీగా ఉన్న 4200 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండు చేశారు. కావున కూటామి ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నాని, జిల్లా నాయకులు ఆర్ తిరుపతిరావు, వీ దుర్గాప్రసాద్, బీ ప్రతాప్ రవికుమార్ పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో స్త్రీలు దేవతామూర్తులు

**- మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం సుభిక్షం**

**- భీమవరంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు .. వేడుకల్లో పాల్గొన్న పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ, కలెక్టర్ నాగరాణి**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 8 :** భారతీయ సంస్కృతిలో స్త్రీలు దేవతామూర్తులని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం భీమవరం విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూశ్రీ స్త్రీ లేనిదే సృష్టి లేదని, స్త్రీ అంటే ఇంటికి ఇలవేల్పు మహాలక్ష్మి అని, ఆ స్త్రీని గౌరవించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏ దేశంలో అయితే మహిళలు గౌరవించబడతారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఒకప్పుడు వంటింటికి పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని, నేడు ప్రభుత్వాలు అన్ని రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పురుషుల కన్నా స్త్రీలు మానసికంగా దృఢత్వంగా ఉంటారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ పథకం ప్రారంభించిన మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా మహిళలు నేడు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారన్నారు. సమాజంలో మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 1,626 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందుతోందన్నారు. పిఎంఎంవివై పథకం ద్వారా 3,692 మంది తల్లులకు సుమారు రూ 1.06 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ప్రతి నెలా 1.30 లక్షల మహిళలకు సుమారు రూ 53.76 కోట్లు పెన్షన్లుగా అందించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు 2025 - 26లో రూ 805.89 కోట్లు బ్యాంకు రుణాలు మంజూరు చేయగా రికవరీ రేటు 99.98% ఉండటం మహిళల క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా కోట్లాది మహిళలు ప్రయాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయ భారతి షైనీ, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, ఏపీ కృష్ణ బలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ బూసి వినీత, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# విద్యా హక్కు చట్టం కనుమరుగైందా?

- ▸▸ దేవరంపాడు వెంకన్న దేవస్థానంలో వీధి బాలల భిక్షాటన
- ▸▸ పలక, బలపం పట్టాల్సిన చేతులు భిక్షం అడుగుతున్న దృశ్యం సమాజానికి సిగ్గు
- ▸▸ గాంధీ వేషంలో భిక్షాటన చేస్తున్న చిన్నారులు
- ▸▸ అధికారుల నిర్లక్ష్యంపై సామాజిక కార్యకర్తల ఆగ్రహం
- ▸▸ విద్యా హక్కు చట్టం కాగితాలకే పరిమితమైందా ?
- ▸▸ బడి బయట పిల్లలు లేరని లెక్కలు చూపించడం నిజాన్ని దాచడం మాత్రమే
- ▸▸ పిల్లల భవిష్యత్తు రక్షించాల్సిన అధికారులు ఇప్పటికైనా మేల్కొనాలి




**స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా చిన్నారులు భిక్షాటన చేయాల్సిన పరిస్థితి కొనసాగుతుండటం సమాజానికి సిగ్గుచేటు. ప్రభుత్వం విద్యకు వేల కోట్ల బడ్జెట్ కేటాయించినా, నేలస్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆ ప్రయోజనం ప్రజలకు చేరదు. బడి ఈడు పిల్లలు వీధుల్లో తిరుగుతుంటే అది కేవలం ఒక సంఘటన కాదు అది వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి పిల్లల హక్కులను కాపాడి, ప్రతి చిన్నారి బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. లేదంటే 'విద్యా హక్కు' అనే మాట కాగితాలకే పరిమితం అవుతుంది.**

**పల్నాడు, మార్చి 8,(మనసులో మాట) :** పలక బలపం పట్టుకుని బడికి వెళ్లాల్సిన చిన్నారుల చేతులు భిక్షాటనకు చాచడం చూసి భక్తులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలంలోని దేవరంపాడు నేతి వెంకన్న స్వామి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో చిన్నారులు భిక్షాటన చేస్తూ కనిపించడం అందరినీ కలచివేసింది. గాంధీజీ వేషధారణలో చిన్నారులను భిక్షాటనకు పంపడం, మండుటెండలో చిన్నపిల్లలను చేతుల్లో పెట్టుకుని మహిళలు భిక్షాటన చేయడం వంటి దృశ్యాలు అక్కడికి వచ్చిన భక్తులను ఆశ్చర్యానికి గురిచేశాయి. మూడు వారాల నుండి వీధి బాలలు దేవరంపాడు వెంకటేశ్వర స్వామి తిరునాళ్ళలో యాచక వృత్తిలో భాగంగా స్త్రీ పాత్ర లేని నాటకం లాగా మహాత్మాగాంధీ వేషధారణలో పలు రకాల వేషాలతో ఏకపాత్ర అభినయం పోషిస్తున్నారు.ఇదంతయు దేవరంపాడు నేతి వెంకన్న దేవస్థానం ఈవో చోద్యం చూస్తూఉండటం కొసమెరుపు. విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండాల్సి ఉన్నప్పటికీ, ఈ విధంగా చిన్నారులను యాచక వృత్తిలోకి నెట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.



**చిన్నారులపై దారుణ పరిస్థితులు**

స్థానికంగా కనిపించిన దృశ్యాలు మరింత కలచివేసేవిగా ఉన్నాయి. ఓ చిన్నారికి చేతులకు గమ్ముతో కట్టులు కట్టి గాయాలున్నట్లు చూపిస్తూ మండుటెండలో పడుకోబెట్టి భిక్షాటన చేయిస్తున్న ఘటనపై సామాజిక కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగులు పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఇది తీవ్రమైన హానికరమని వారు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో చిన్నారులను నిలబెట్టి భిక్షాటన చేయించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని వారు హెచ్చరిస్తున్నారు.

**చట్టానికి విరుద్ధమైన చర్యలు**

విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండాలి. పిల్లలను బడికి పంపకుండా పనిలో పెట్టడం, షాపుల్లో పని చేయించడం లేదా భిక్షాటన చేయించడం చట్టరీత్యా నేరం. అలాంటి పరిస్థితుల్లో పిల్లల తల్లిదండ్రులు మాత్రమే కాకుండా వారిని పనిలో పెట్టుకునే వ్యక్తులు కూడా శిక్షార్హులవుతారు. అయితే వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**చంటి పిల్లలతో భిక్షాటన**

దేవస్థానం పరిసరాల్లో చిన్న పిల్లలను చంకలో పెట్టుకుని మహిళలు భిక్షాటన చేయడం కూడా కనిపించింది. మండుటెండలో పెద్దవాళ్లే బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో పసి బిడ్డలను తీసుకుని యాచక వృత్తి చేయడం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పిల్లలు నిజంగా వారి పిల్లలేనా? లేక భిక్షాటన కోసం అద్దెకు తెచ్చుకున్న వారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.



**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్య కోసం రూ. 32 వేల కోట్లను కేటాయించింది. అయినప్పటికీ కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ అనేక మంది బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో చేరడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, విద్యాశాఖ, జిల్లా బాలల రక్షణ అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎన్జీవోలు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. బడిబయట పిల్లల సమస్య కొనసాగుతూనే కంపెనీలు, కార్ఖానాలు, షాపులు, రద్దీ కూడళ్లలో పనిచేస్తున్న చిన్నారులు ఇప్పటికీ కనిపిస్తూనే ఉన్నారని సామాజిక వేత్తలు చెబుతున్నారు. అధికారులకు కనిపించినప్పటికీ పట్టించుకోకుండా ఉండటం వల్లే ఈ పరిస్థితి కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. సత్తెనపల్లి తాలూకా కూడలిలోనే విద్యాశాఖ కార్యాలయాలు, పోలీస్ కార్యాలయాలు, న్యాయస్థానాలు ఉన్నప్పటికీ అక్కడే బడి ఈడు పిల్లలు భిక్షాటన చేయడం జరుగుతుండటం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తోందని వారు పేర్కొన్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలి**

ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి బాలల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు, ఎన్జీవోలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడం, వారి తల్లిదండ్రులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మాత్రమే సమస్యకు పరిష్కారం లభిస్తుందని వారు సూచిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు గడిచినా బడి ఈడు పిల్లలు భిక్షాటన చేయాల్సిన పరిస్థితి కొనసాగుతుండటం సమాజానికి ఒక పెద్ద ప్రశ్నగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పెద్దాపురంలో కోలాహలంగా
# మహిళా దినోత్సవం

**పెద్దాపురం (మనసులో మాట) మార్చ్ 8;** కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో రాజకీయాలు పార్టీలకు అతీతంగా మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం కోలాహాలంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తూ ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళ లేనిదే సృష్టి లేదన్న సత్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని, మహిళల సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుమల రామస్వామి బాబు కోరారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, అప్పుడే మరి ప్రగతి సాధ్యపడుతుందని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీమగా తయారు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని, అప్పుడే మొనగాడు సాధ్యపడుతుందన్నారు. సామర్లకోట మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధిస్తూ, సామాజికంగా అభివృద్ధి సాధించాలని, ప్రతి ఒక్కరూ స్వయంకృషితో ముందుకు నడవాలని కోరారు. పెద్దాపురం ఎంపీపీ పెంకే సత్యవతి, బిజెపి ఇన్చార్జ్ విత్తనాల వెంకటరమణ, తెలుగుదేశం పెద్దాపురం టౌన్ అధ్యక్షులు రంది సత్యనారాయణ, జనసేన టౌన్ అధ్యక్షుడు పోలమర శెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో కోలాహాలంగా ఆధ్యాత్మిక భజనలు



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 8;** యావత్ భారతదేశం లోనే ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ తల్లికి ఆదివారం విశేష పూజలు, ఆధ్యాత్మిక భజనలు నిర్వహించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విజయ్ ,నాని, వేద పండితులు ప్రసాద్ శర్మ, వెంకట శాస్త్రి, శంకర్ శాస్త్రి తదితర పండితులు అమ్మవారికి హరిద్రాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆంధ్ర అరుణాచల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన రాచపల్లికి చెందిన మహిళలు మరెలమ్మ తల్లి ఆలయంలో ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన వందలాదిమంది భక్తులకు సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అన్నప్రసాద సమర్పణ నిర్వహించారు. రాచపల్లి నుండి వచ్చిన మహిళలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని విజయలక్ష్మి అందించారు. లోక కళ్యాణార్థం అమ్మవారి సన్నిధిలో నిర్ణయించే కార్యక్రమాలను యావన్మంది భక్తులు దర్శించి తరించాలని కోరారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అనే సత్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి అమ్మవారి సన్నిధిలో పులిహోర ప్రసాద పంపిణీకి, అన్నదాన సమర్ప నిర్వహణకు సహకారం అందించాలని విజయలక్ష్మి కోరారు. ఆలయ ప్రతినిధి రమణ, క్రాంతి, శివ తదితరులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు

# మహిళా సాధికారితకు అధిక ప్రాధాన్యం

**- ఎమ్మెల్యే బుచ్చిబాబు**



**ముమ్మిడివరం (మనసులో మాట)మర్చి 8.** మహిళల సాధికారతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వం విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, భద్రత కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10,190.74 కోట్లతో 67,27,164 మంది మహిళలకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అలాగే దీపం పథకం ద్వారా రూ.2,963 కోట్లతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం 1.08 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా డి ఎస్ సి ద్వారా 7,955 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే 993 మంది మహిళా కానిస్టేబుళ్లను నియమించామని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూ.38,000 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి , చెల్లి అశోక్, సాగిరాజు సూరిబాబు రాజు బద్రి రమా, ఉంగరాల బూరి బాబు, అడబాల సతీష్, దాట్ల బాబు తాడి జానకిరామ్, చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్ అద్దాని శ్రీనివాసరావు ,కట్టా సత్తిబాబు, సాక సీతాదేవి కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# దొడ్డిపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గా పని చేస్తున్న కర్రి చంద్రరేఖ ఆత్మ హత్య

**పాలకొల్లు, (మనసులో మాట) మార్చి 8 :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం దొడ్డిపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గా పని చేస్తున్న కర్రి చంద్రరేఖ (30) నిద్ర మాత్రలు మింగి ఆత్మ హత్య అధిక మొతదులో నిద్ర మాత్రలు మింగ గా పాలకొల్లు లోని ఓ (జనతా) ప్రవేట్ హాస్పిటల్ కు తరలింపు చికిత్స పొందుతూ డాక్టర్ చంద్రరేఖ మృతి. ఇటీవల పెళ్లి సంభందం కుదిరి పెళ్ళికి ముహర్తం పెట్టేందుకు పెద్దల ప్రయత్నం. పెద్దలు కుదర్చిన పెళ్లి ఇష్టం లేఖ ఆత్మ హత్య కు పాల్పడినట్లు అనుమానం. మొగల్తూరు మండలం ముళ్ళపర్రు చెందిన చంద్రరేఖ దొడ్డిపట్ల లో నివాసవుంటూ పి హెచ్ సి లో డాక్టర్ గా పనిచేస్తున్న చంద్ర రేఖ. మృతదేహాన్ని పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న యలమంచిలి పోలీసులు.

# శ్రమ దోపిడి సామాజిక అణిచివేత వ్యతిరేకంగా పోరాడుదాం

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిన - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** శ్రమ దోపిడీ సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా ప్రతి మహిళా పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక తాడితోట సెంటర్ వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సభ నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దానాల దుర్గమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి కాకి శారద, పీ పోలమ్మ లను సత్కరించారు. ఈ కార్యక్రమనకి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది కేవలం శుభాకాంక్షలకో, ఉత్సవాలకో పరిమితమయ్యే రోజు కాదని, అది మహిళల హక్కుల సాధన కోసం సాగిన చారిత్రాత్మక పోరాటాలకు ప్రతీకగా నిలిచిన దినమని ఆయన స్పష్టం చేశారు. మహిళల సమానత్వం, గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యం వంటి విలువలు కేవలం మాటల్లో పుట్టినవి కావని, అవి అభ్యుదయ భావజాలం, కమ్యూనిస్టు సిద్ధాంతాల ఆధారంగా పుట్టుకొచ్చిన మహోన్నత ఆలోచనలని గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక మహిళలు, పేద మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలపై తిరుగుబాటు చేసిన పోరాటాల ఫలితంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించిందని వివరించారు. మహిళలకు సమాన హక్కులు, సమాన వేతనం, గౌరవప్రదమైన జీవనం కోసం కమ్యూనిస్టు ఉద్యమాలు నిరంతరం పోరాడాయని, ఆ పోరాటాల ఫలితంగానే అనేక ప్రగతిశీల చట్టాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. మహిళల అభ్యున్నతిని కేవలం కుటుంబ పరిమితుల్లో కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో కూడా ముందుకు తీసుకు వచ్చేందుకు కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం కృషి చేశాయని తెలిపారు. రాజకీయ రంగం, సాహిత్యం, కళలు, సంస్కృతి, కార్మిక ఉద్యమాలు, రైతు ఉద్యమాలు వంటి విభిన్న రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించాయన్నారు. సమాజంలో అణచివేతకు గురైన మహిళలను ముందుకు తీసుకువచ్చి, వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి, వర్గ పోరాటాల్లోనూ నాయకత్వ స్థానాలకు చేర్చడంలో సీపీఐ వంటి అభ్యుదయ రాజకీయ శక్తులు చేసిన సేవలను ఆయన పునరుద్ఘాటించారు.

నేటి పాలక వర్గాలు మహిళా దినోత్సవం చారిత్రాత్మకతను, పోరాట స్వరూపాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని కేవలం ఉత్సవాలుగా, ఆట పాటలుగా మార్చి రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారని మధు ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి మహిళా దినోత్సవం సెలవు దినం కాదని, అది సమానత్వం కోసం సాగిన ఉద్యమాల స్ఫూర్తిని గుర్తుచేసుకునే పోరాట దినమని స్పష్టం చేశారు. మహిళల సమస్యలను పరిష్కరించాల్సిన పాలక వర్గాలు వారి ఆలోచనా విధానాన్ని బలహీనపరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని అన్నారు. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా బలహీనులుగా ఉంచే విధానాలను అమలు చేస్తూ, వారి అభ్యుదయ ఆలోచనలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళల అసలు సమస్యలైన భద్రత, ఉపాధి, సమాన వేతనం, ఆర్థిక స్వేచ్ఛ వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారుల నుంచి యువతులు, మహిళా ఉద్యోగులు వరకు అనేక వర్గాలకు చెందిన మహిళలపై వివిధ రకాల దాడులు, వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. సమాజంలో మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నా యన్నారు.ఇటీవల కొన్ని చోట్ల అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులే తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి మహిళా ఉద్యోగులను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేసిన ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత సిగ్గుచేటు విషయమని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు సమాజంలో మహిళల గౌరవాన్ని దెబ్బతీస్తాయని, పాలక వ్యవస్థల వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తాయని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమవుతో ందని మధు విమర్శించారు. సూపర్ 6 హామీల్లో భాగంగా మహిళలకు ప్రకటించిన ఆడబిడ్డ నిధి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు అందిస్తామని చెప్పినప్పటికీ, ఇప్పటి వరకు ఆ పథకం ప్రారంభం కాలేదని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు దాటినా ఆ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. రాష్ట్రంలోని అర్హులైన లక్షలాది మహిళలకు ప్రభుత్వం ఇంకా బకాయిపడి ఉందన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, వాటిని అమలు చేసే రాజకీయ చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉండాలని ఆయన సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్పష్టమైన విధానాలు, ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గాలకు ఆయన ఒక స్పష్టమైన సూచన చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క అసలు చరిత్రను గుర్తు చేసుకుని, మహిళల హక్కులు, స్వాతంత్ర్యం, ఆర్థిక సమానత్వం కోసం నిజమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం హామీలు, ప్రకటనలు, ఉత్సవాలు కాకుండా మహిళల స్వాభిమానాన్ని కాపాడే విధానాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళల సాధికారత అనేది కేవలం సంక్షేమ పథకాలతో సాధ్యపడదని, సమాజంలో సమాన హక్కులు, గౌరవం, ఆర్థిక అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన మార్పు వస్తుందన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలు ఎప్పటికీ మహిళల సమానత్వం కోసం, వారి గౌరవప్రదమైన జీవనం కోసం పోరాటం కొనసాగిస్తాయని తెలిపారు. మహిళల హక్కుల కోసం సాగిన చారిత్రాత్మక పోరాటాల స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ, సమానత్వం ఆధారంగా నిర్మితమయ్యే సమాజం కోసం ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ కోసం సాగుతున్న ప్రతి ఉద్యమానికి సీపీఐ అండగా నిలుస్తుందని మధు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, అధికారబడి బంగారు గిరి, గుడుపు గిరి, సతీష్ కుమార్, తేజ వెంకట లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## ద్వారపూడిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మండపేట (మనసులో మాట) మార్చ్ 8..** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ద్వారపూడిలోని శ్రీ చేకూరి కాశీ విశ్వనాథరాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ మండలా మహిళాధ్యక్షులు బొట్ల శాంత కుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి నాయుడు రామచంద్రరావు, జిల్లా కార్యదర్శి సీతాదేవి, డాక్టర్ షీరా లు హజరయ్యారు. మహిళల సాధికారత, సమాన హక్కులు సమాజ నిర్మాణంలో మహిళల పాత్రపై ప్రసంగించారు.ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీర్రాజు, కార్యదర్శి శ్రీనివాస్, ప్రకాష్, తాడి శ్రీనివాస్,శివ భాస్కర్,జ్యోతి, జయవాణి తదితరులు పాల్గొన్నారు.

## కర్రి పాపారాయుడు కు పొన్నాడ సతీష్ పరామర్శ



**మండపేట (మనసులో మాట ) మార్చ్ 8..** సోదరి వియోగం తో బాధపడుతున్న రాష్ట్ర వైసిపి కార్యదర్శి రాజోలు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కర్రి పాపారాయుడు ను ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఆదివారం పరామర్శించారు.
ఆర్తమురు మాజీ సర్పంచ్ పడాల భూలక్ష్మి ఇటీవల మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులను ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పరామర్శించారు. భూలక్ష్మి భర్త, కోళ్ల రైతు సంక్షేమ సంఘం నాయకులు, పౌల్ట్రీ పరిశ్రమ నాయకులు పడాల సుబ్బారెడ్డి, ఆమె సోదరులు వైసిపి రాష్ట్ర కార్యదర్శి , రాజోలు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కర్రీ పాపారాయుడు లను మాజి ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్ సి సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్, మండపేట జడ్పీటీసీ కురుపూడి భవాని రాంబాబు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేయండి

### - కూటమి నాయకుడు కాదా కోటేశ్వరరావు



**కాజులూరు (మనసులో మాట) మార్చి 8..** గ్రామీణ ప్రాంత అభివృద్ధి దిశగా ప్రభుత్వము తీసుకుంటున్న కార్యక్రమాలలో భాగంగా జరుగుతున్న మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నాయకుడు కాదా కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన కాజులూరు లో కూటమి నాయకుడు కాదా కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రమైన కాజులూరు సహకార సంఘం వద్ద పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కంటైనర్ క్లినిక్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించ నున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.
గ్రామీణ ప్రాంత ప్రజలు, కార్యకర్తలు, కూటమి నాయకులు అందరూ కలిసి మంత్రి పర్యటనను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ మద్దతును తెలియజేయాలని పిలుపునిచ్చారు.
మంత్రి పర్యటన ద్వారా ప్రాంతానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, నూతన ప్రాజెక్టులు రావడానికి అవకాశం ఉందని కాదా కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

### షెడ్యూల్ కులాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా

# అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

### - జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ అధ్యక్షులు కిషోర్ మక్వానా





**అమలాపురం (మనసులోమాట) మార్చి 8:** విద్య, ఉపాధి, గృహ నిర్మా ణం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో అమలు అవుతున్న కార్యక్రమాల ద్వారా షెడ్యూల్ కులాల సామాజిక, ఆర్థిక అభివృ ద్ధికి దోహదపడేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ అధ్యక్షులు కిషోర్ మక్వానా అధికారులను ఆదేశిం చారు. శనివారం మలికిపురం మండల పరిధిలోని హరిత రిసార్ట్స్ నందు కమిషనర్ అధ్యక్షులు జిల్లా స్థాయి అధికా రులతో పర్యటనలో భాగంగా షెడ్యూల్ కులాల సంక్షేమ పథకాలు, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు మరియు రక్షణాత్మక చర్య ల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, షెడ్యూల్ కులాల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల పురోగతిపై వివరాలను కమిషన్ సభ్యులకు సమర్పించారు. విద్య, ఉపాధి, గృహని ర్మాణం, స్వయం ఉపాధి అవకాశాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్ర మాల అమలు అట్రాసిటీ కేసుల నమోదు రక్షణ చర్యల పరిస్థితిని అధ్యక్షు లు మరియు కార్యదర్శి జి శ్రీనివాసులు సమీక్షించారు. అదేవిధంగా షెడ్యూల్ కులాలపై జరుగుతున్న వివక్ష మరియు దౌర్జన్యా లను నివారించడానికి తీసుకుంటున్న చర్యలు ఎస్సీ కులాల అట్రాసిటీ చట్టంఅమలు పరిస్థితిపై కూడా అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ సందర్భంగా పథకాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు సంబంధిత అధికారులకు అధ్యక్షులు అవసరమైన సూచనలు సలహాలు జారీ చేశారు. నివేదికలు పరిశీలనానంతరం కమిషన్ కార్యదర్శి జి శ్రీనివాస్ ప్రసంగిస్తూ జిల్లా లో అక్షరాస్యత శాతం లక్షిత ఎస్సి వర్గా లలో పెరగాల్సి ఉందని జిల్లావ్యాప్తంగా గత 15 ఏళ్లు క్రితం నిర్మించిన వసతి గృహాలే పనిచే స్తున్నాయని జనాభా దామాషా ప్రకారం కొత్తగా వసతి గృహాలు నిర్మించాల్సి ఉందన్నారు. అదేవిధంగా పిల్లలు శాతాన్ని హాస్టల్లో పరిమితికి అనుగుణంగా ప్రవేశాలు కల్పించి విద్యాభి వృద్ధికి బాటలు వేస్తూ పిల్లల ఉజ్వల భవిష్య త్తుకు మార్గం సుగమం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల కల్పనలో ఎస్సీ వర్గాలకు పని దినాలను పెంచి 100 రోజులు పనులు కల్పించాలన్నారు. డ్వాక్రా సంఘాలకు స్థానికంగా ఉన్న కొబ్బరి ముడి సరుకు ఆధారంగా మహిళా పారిశ్రామిక వేత్తలు తయారీకి అను గుణంగా క్వాయర్ పరిశ్రమల స్థాపన దిశగా లక్షిత వర్గాల వారికి జీవనోపాదులు పెంపొందిం చాలన్నారు. పరిశ్రమల స్థాపనకు వినూత్న రీతిలో ఆలోచించి అత్యాధునిక సాంకేతికతతో పరిశ్రమలు స్థాపించి నూతన ఒ రవడికి నాంది పలకాలన్నారు. బ్యాంకు లింకేజీ ఉన్నతి కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ ద్వారా ఎస్సీ మహిళ లు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహిం చాలన్నారు. వసతి గృహాలు ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి ఎంఆర్ఐ సిటీ స్కాన్ వంటి వైద్య సౌక ర్యాలు మెరుగుప రచా ల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. అదేవిధంగా ట్రామా కేర్ కేర్ సెంటర్లు బలోపేతం చేయాలని, ఆవాస సర్వే పక్కగా నిర్వహించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వా రా రాయితీలతో జీవనో పాధి యూనిట్లు నెలకొ ల్పాలన్నారు. ఎస్ హెచ్ జి , మెప్మా, ద్వారా రుణప రపతిని గరిష్టంగా అందించి జీవన ప్రమాణాలు మెరు గుపరచాలన్నారు.ఎస్సీ కాలనీలలో అంతర్గత రహదారులు మెరుగుప రచాలని జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి సౌలభ్యాన్ని కల్పించి తలసరి 55 లీటర్ల రోజు వారి నీటి సరఫరాను చేయాలన్నారు. అర్హులైన వారికి గృహాలను నిర్మించి అందించాలన్నారు అదేవి ధంగా 200 లోపు యూ నిట్లు విద్యుత్ వాడకం ఉన్న వినియోగదారులకు ఉచితంగా సూర్య ఘర్ ద్వారా సౌరశక్తి యూనిట్ ను నెలకొల్పాలన్నారు. షెడ్యూల్ కులాల సామా జిక ఆర్థిక అభివృద్ధి కోసం మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా షెడ్యూల్ కులాలపై జరిగే అన్యాయాలు మరియు దౌర్జన్యాలను నివారించడానికి కఠిన చర్యలు తీసుకోవడం కూడా అత్యంత ముఖ్య మన్నారు. అట్రాసిటీ చట్టం అమలు పట్ల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని బాధితులకు చెల్లించాల్సిన పరిహారాలు. ప్రజలకు అందాల్సిన సం క్షేమ పథకాల ప్రయోజనాలు నిజంగా అర్హులైన వారికి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి పనిచేస్తే షెడ్యూల్ కులాల అభివృద్ధి మరింత వేగవంతం చేయా లని సూచిం చారు జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రసంగిస్తూ బ్యాగ్ లాగ్ పోస్టులను సక్రమంగా భర్తీ చేయాలని, ప్రభుత్వా లు అమలు చేస్తున్న పథకాలు విద్య ఉపాధి, గృహ నిర్మాణం, ఆరోగ్యం సంబంధిత పథకాలు విద్యార్థుల కోసం స్కాలర్ షిప్‌లు, హాస్టల్ సదుపా యాలు,ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు షెడ్యూల్ కులాలకు స్వయం ఉపాధి పథకాలు,బ్యాంక్ రుణాలు, సబ్సిడీ పథకాలు,చిన్న వ్యాపారాలు, వ్యవసాయ ఆధారిత ఉపాధి అవకా శాలు,షెడ్యూల్ కులాలపై జరిగే వివక్ష, హింస నివా రణ చర్యలు అట్రాసిటీ చట్టం అమలు పరిస్థితి పోలీస్, పరిపాలనా చర్యలు గూర్చి ఆరా తీసి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ విభాగాల పనితీరు సంబంధిత శాఖల అధికారులు ఇచ్చే నివేదికలు అమలు లో పాలు ఉంటే వాటిపై సూచనలు భవిష్యత్ చర్యలపై మా ర్గదర్శకాలు చేయడమే ఈ సమావేశ ప్రధాన ఉద్దేశమ న్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు అవుతున్నాయా లేదా తెలుసుకోవడం సమస్యలు ఉంటే వెంటనే పరిష్కార చర్యలు సూచించడం సామాజిక, ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసి షెడ్యూల్ కులాల శ్రేయస్సు రక్షణే ధ్యేయంగా కమిషన్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో కమీషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా జిల్లా అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

### చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం
- నూజివీడులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి





**ఏలూరు/ నూజివీడు, మార్చి , 8 (మనసులో మాట)..** చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులో ఆదివారం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలను మంత్రి పార్థసారథి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల ఆర్థిక, సమాజిక, రాజకీయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. మహిళలకు అవకాశం, ప్రోత్సాహం అందిస్తే పురుషులకంటే ఎక్కువగా ఏ కార్యక్రమానైనా సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. ప్రపంచస్థాయి కంపెనీలలో పురుషులతో సమానంగా మహిళలు తమ సత్తాను చాటుతున్నారన్నారు. మంచి సమాజం రూపకల్పనలో మహిళల పాత్ర ప్రముఖమైనదన్నారు. రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రధానమైన స్వయం సహాయక సంఘాలను ఉద్యమ రీతిలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. ఒకప్పుడు కుటుంబానికే పరిమితమైన మహిళను అన్ని రంగాలలో ప్రధాన పాత్ర పోషించే స్థాయికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకువచ్చారన్నారు. మన మహిళలు ప్రపంచాన్ని ఏలే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. మన దేశంలోని మహిళలు ప్రపంచంలోనే నెంబర్ వన్ మహిళలుగా గుర్తింపు పొందారని, ప్రపంచ స్థాయి కంపెనలలో మహిళలు పురుషులకు ధీటుగా తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. భారతీయ మహిళలు మన దేశ సంస్కృతి, కుటుంబ వ్యవస్థలకు ఉత్తమమైన గుర్తింపును తీసుకువచ్చారన్నారు. కుటుంబాన్ని, పిల్లలకు చక్కగా తీర్చిదిద్దడంలో మహిళ పాత్ర ప్రముఖమైనదన్నారు. మహిళా సంక్షేమంలో భాగంగా డ్వాక్రా రుణాలు, స్త్రీ నిధి రుణాలు అందించడంతోపాటు, ప్రభుత్వ ఇళ్ల స్థల పట్టాలను కూడా మహిళల పేరుమీదే రిజిస్టర్ చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తీ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని, ముఖ్యంగా తమ ప్రాంతంలో కళాశాలలు లేని విద్యార్థినులు దగ్గర ప్రాంతాలలోని కళాశాలలో ఉన్నత విద్యలు అభ్యసించేందుకు స్త్రీ శక్తీ పథకం ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. మహిళల సంక్షేమంతో పాటు,మహిళల హక్కులను పరిరక్షణ,మహిళల భద్రతకు కూడా ముఖ్యమంత్రి ప్రాధాన్యతను ఇస్తున్నారని, మహిళలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టేవారికి, మహిళలలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి అదే ఆఖరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి హెచ్చరించారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.
జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మహిళల భద్రతకు గర్భస్థ లింగ నిర్ధారణ నివారణ చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటివి అమలు చేస్తున్నామన్నారు.
నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కుటుంబాన్ని చక్కగా నిర్వహిస్తూ, పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నదని , మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా రుణాలు మంజూరుతో పాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో జెడ్పి సిఈఓ శ్రీహరి, మునిసిపల్ చైర్ పర్సన్ రామినేని త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మండలాధ్యక్షురాలు ఆరెపల్లి శిరీష, జెడ్ పిటిసి కృష్ణంరాజు, మునిసిపల్ కమిషనర్, తాసిల్దార్, ఎంపిడిఓ, డిఆర్డి ఏ, ఐసిడిఎస్, తదితర శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.అంతకుముందు స్వయం సహాయక సంఘాల ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మంత్రి పార్థసారథి పరిశీలించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను దుశ్శాలువా, మెమెంటోలతో మంత్రి సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా 286 స్వయం సహాయక సంఘాలకు సుమారు. రూ.36 కోట్ల రుణాలు చెక్కును, జిల్లా నూజివీడు పట్టణంలో 31 మంది బాధిత కుటుంబాలకు సుమారు. రూ.15 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అందజేశారు.



## కపిలేశ్వరపురం లో మహిళా దినోత్సవం

**కపిలేశ్వరపురం(మనసులో మాట ) మార్చ్ 8..** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ జుత్తుగ వెంకటలక్ష్మి సీడీపీఓ పూర్ణిమ , మండల సమైక్య అధ్యక్షురాలు విజయ కుమారి, ఎంపీడీవో భానోజి రావు గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజం, దేశం, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాలు, ప్రజా పరిపాలనలో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజానికి గర్వకారణమని అన్నారు. మహిళా ఉద్యోగులను ఘనం గా సన్మానించారు.

## జగ్గంపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 8..** స్థానిక సెంటర్లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట నియోజకవర్గం ఎంపీడీవోలు, ఏపీఎంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, పాల్గొన్నారు. మరో అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ సతీమణి నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి, మహిళా మణులు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి తో పాటు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన 30 మంది మహిళలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. అమరావతిలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారంలో ఎమ్మెల్యే తో పాటు మహిళా మణులు అందరూ తిలకించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు. మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. మహిళలకు తగిన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో ప్రతిభ చాటతారని కుటుంబం నుంచి సమాజం వారికి వారి సేవలు వెలకట్టలేని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ప్రభుత్వం పరంగా మహిళా అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారం అందించటం జరుగుతుందని, అలాగే మహిళా స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇంటికే పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలని విద్యార్థినిలకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రతి ఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామిక వేత్తం తయారు చేయడానికి అహర్నిస్తూ కృషి చేస్తున్నారని అన్ని రంగాలలో మహిళలు ఉన్నత స్థానాలలో ఉండాలన్నారు తద్వారా సమాజంలో మహిళలకు గౌరవం, గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం సాధికారత కోసం వాక్‌థాన్

### - ఐఎమ్ఎ రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ




**కాకినాడ (మనస్సు మాట) మార్చి 8..** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ రోటరీ క్లబ్ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం సాధికారత కోసం వాక్‌థాన్ ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. గివ్ అండ్ గైన్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ వాక్‌థాన్ భానుగుడి జంక్షన్ నుండి రంగరాయ మెడికల్ కాలేజీ వరకు సాగింది. ముఖ్య అతిథులుగా కర్రి పద్మశ్రీ , ఎమ్మెల్సీ,డా పి పద్మ శశిధర్ , ప్రాంతీయ వైద్య ఆరోగ్య సేవల సంచాలకులు హాజరయ్యారు. గౌరవ అతిథిగా సీహెచ్ లక్ష్మి , జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అండ్ సాధికారత అధికారి పాల్గొన్నారు. రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ డా. శశి, వార్డెన్ డా. లలిత పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. ఈ వాక్‌థాన్‌లో సుమారు 500 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ, రోటరీ క్లబ్ కాకినాడ సభ్యులు, రంగరాయ మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఆర్కే నర్సింగ్ కళాశాల మరియు ఆదిత్య నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళల ఆరోగ్యం, భద్రత, గౌరవం, సమానత్వం మరియు సాధికారతపై సమాజంలో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ఐఎమ్ఎ కాకినాడ మహిళా విభాగం చైర్‌పర్సన్ డా. ఎ. ఎల్. సత్యవతి గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ కాకినాడ అధ్యక్షులు డా. కాదా వెంకటరమణ, ఇమ్మీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ డా. మోకా పవన్ కుమార్, సెక్రటరీ డా. ఎస్. సి. హెచ్.ఎస్. రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు డా. మాధవి, డా. రజని దీప, డా. భానుమతి పాల్గొన్నారు.ఈ వాక్‌థాన్ మహిళల ఆరోగ్యం మరియు సాధికారతపై సమాజానికి బలమైన సందేశాన్ని అందించిందని నిర్వాహకులు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# సూపర్ సిక్స్ పథకాల్లో మహిళల కే ప్రాధాన్యత

## - ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం(మనసులో మాట) మార్చి 8:** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే, ఆ పథకాల అమల్లో (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్ కాబడి మైలురాయిగా నిలిచిందని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆదివారం స్థానిక సత్యనారాయణ గార్డెన్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీ మహిళాదినో త్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారిక మహిళల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏర్ప డినప్పటి నుంచి వివిధ అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు మహిళలు, చిన్నారుల భద్రత మొదలుకుని వారి ఆర్థిక స్వావలంబన వరకు చాలా కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కీలకమైన పథ కాల్లో మహిళలను భాగస్వాములను చేసి మహిళలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, స్త్రీశక్తి వంటి పథకాలు మహిళ కోసం రూపొందించినవేనన్నారు. ప్రతివ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుందని తల్లి.చెల్లి వారి గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదన్నారు. ఆమెలోని గొచ్ఛదనం ఏమిటంటే ఓ వైపు ఇంటిని చక్కపెడుతూనే మరోవైపు నంఘంలోనూ ఎన్నో రోల్స్. పోషిస్తుందన్నారు. మగ వారికి సమానంగా టీచర్, ఇంజినీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తోందన్నారు. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్ని అశీటాయనీ వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఏర్పాబు చేశారన్నారు నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు తమ అద్భుత తెలివి ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాదిస్తు న్నారన్నారు.మహిళల హక్కులని కాపాడి, వారీ శాంతియుతం జీవనానికి మార్గ నిర్దేశం చేయడంతో పాటుగా. వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారిని ఈ సభలలో గౌరవిం చాలన్నారు సాంఘిక, రాజకీ య, ఆర్థిక సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ పురు షులు సమానత్వం ఉండా లన్నది ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమ న్నారు డిఆర్డిఏ పిడి డి రాంబాబు ప్రసంగిస్తూ అమ్మ గురువు, అక్క చెల్లి, భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాల న్నారు వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోం దన్నారు మహిళల ఆర్థిక, రాజకీయ సామాజిక సాధనల ఉత్సవాలను అంతర్జా తీయశీగా మహిళల రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరు పుకుంటా రన్నారు.మహిళలకు అండగా నిలవాలని,మహిళల భద్రత, గౌరవం, సమానత్వాన్ని కాపాడ డంలో పురుషులు బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలన్నారు. మ హిళల రక్షణ కోసం మగవారే బ్రాండ్ అంబా సిడర్లుగా నిలబడాల న్నారు మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి మాట్లా డుతూ సొంత కుటుంబ సభ్యు లకు ఎక్కడైనా వేధింపులు ఎదురైతే ఏ విధంగా స్పంది స్తామో, ఇతర ఆడపిల్లల విషయం లోనూ అదే తీరుగా ఆలోచించాలన్నారు. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్మెంట్ చాలా కీలక మన్నారు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారనీ. అనేక దేశాల అభివృద్ధిలో భారతీ యుల పాత్ర ఉందన్నారు. సమాజ ప్రగతిలో భాగస్వా మ్యులైన మహిళలందరికీ అంతర్జా తీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వేచ్ఛ, అభ్యున్నతి కోసం పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు సెర్ప్, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖలతో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా మహిళలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదిగేలా ఎన్నో పథకాలను, కార్యక్రమాలను రూపొం దించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు

ప్రతీ మహిళా పారిశ్రామిక వేత్త కావాలన్న ముఖ్యమం త్రి ఆకాంక్షకు అనుగుణంగా 2026-27 ఆర్థిక ఏడాదిలో ఐదు లక్షల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింద న్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా రూ 925 కోట్లు స్త్రీ నిధి ద్వారా రూ 278 కోట్లు, సిఐఎఫ్ ద్వారా రూ 5 కోట్లు ప్రధానమంత్రి ఉపాధి కల్పన ద్వారా రూ 5 కోట్లు, పి ఎమ్ ఎఫ్. ఇ ద్వారా రూ 2 కోట్లు, పి ఎం ఏ జే ఏ వై ద్వారా రూ.3 కోట్లు, ఉమెన్ లెండింగ్ ఎంట ర్ప్రైజెస్ ద్వారా 67 కోట్లు వెరసి ఈ ఆర్థిక సంవత్స రంలో ఇచ్చిన లబ్ది రూ 1,289 కోట్లను లబ్ధిదారు లకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిపిఎంలు అన్నపూర్ణ ,గణపతి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.



## మామిళ్లపల్లి అయ్యప్ప గురుస్వామిని వరించిన "అయ్యప్ప సేవా వైభవ సామ్రాట్" బిరుదు

**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 8..** జగ్గంపేట గ్రామ పురోహితులు,అర్చక,పురోహిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గురుస్వామి మామిళ్లపల్లి అయ్యప్ప గురుస్వామికి "అయ్యప్ప సేవా వైభవ సామ్రాట్" అనే బిరుదు తో ఘనంగా సత్కరించారు.సర్ సివి రామన్ అకాడమీ (సేవా సాంస్కృతిక సంస్థ), రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక సంస్థ వారి ఆధ్వర్యంలో 39 వ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం తెలంగాణ లోని హరిహర కళాభవన్, సికింద్రాబాద్ వేదికగా జరిగింది.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ సేవా,ఆధ్యాత్మిక రంగాలలో నిష్ణాతులైన కొందరిని ఎన్నిక చేసి వారికి ఉగాది పురస్కారాన్ని అందచేస్తున్నట్టు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి మహేంద్రవాద వెంకటేశ్వరరావు తెలిపారు.

అయ్యప్పస్వామి వారి దీక్ష లో 18సంవత్సరాలు పూర్తి చెయ్యడం అనేది ఒక మైలు రాయి.అలాంటిది 36 సంవత్సరాలు దీక్ష ధారణ చెయ్యడం అది కూడా చిరు ప్రాయంలోనే అనగా 6 వ సంవత్సరం లోనే దీక్షను మొదలు పెట్టి ఇప్పటికి 37 సంవత్సరాలుగా నిరాటంకంగా శబరిమల యాత్రను చెయ్యడం అనేది ఒక గొప్ప విషయం. ఈవిధంగా 42 సంవత్సరాల వయస్సులో 36 సంవత్సరాల దీక్షను పూర్తి చేసిన వారు ఇరు తెలుగు రాష్ట్రాలలో ఎవరూ లేరని,ఈ విశేష గుర్తింపు గా గురుస్వామి అయ్యప్పని తమ సంస్థ గుర్తించి ఘనంగా సత్కరించినట్టు వెంకటేశ్వరావు తెలిపారు.ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు మామిళ్లపల్లి రామకృష్ణ,రాధాదేవి లకు మరియు సతీమణి మౌనికల సహాయ సహకారం,మరియు స్వామివారి సంపూర్ణ అనుగ్రహం వల్ల ఇది సాధ్యమని గురుస్వామి అయ్యప్ప తెలియచేశారు.

## పవన్ కళ్యాణ్ భావజాలం

### అభివృద్ధికి తోడ్పాటు సినీ నిర్మాత భాస్కరరావు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భావజాలం, పార్టీ సిద్ధాంతాలు రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాయని సినీ నిర్మాత గొర్తి భాస్కరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకుగాను పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నానని అన్నారు. ఏ వ్యవస్థ అయినా మనుగడ సాగించాలంటే నిబద్ధత, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరమని అది పవన్ కళ్యాణ్ ద్వారా లభిస్తుందని భాస్కరరావు తెలిపారు .పార్టీ నాయకులు తాటికాయల వీరబాబు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి. సుభాకర్, సిహెచ్ సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, భవాని ,మహి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎం సి మాజీ చైర్మన్ కి పితృ వియోగం

### - ఎం ఎల్ సి తోట పరామర్శ



కపిలేశ్వరపురం( మనసులో మాట ) మార్చ్ 8
పితృ వియోగం తో బాధ పడుతున్న ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పువ్వల సూర్య వీర వెంకట భాస్కర ప్రసాద్ (చిట్టిబాబు )ను ఆదివారం ఎం. ఎల్. సి. తోట త్రిమూర్తులు పరామర్శించారు.ఈ సందర్భంగా పువ్వల సత్యనారాయణ మాస్టారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. సత్యనారాయణ మాస్టారు అయన తన జీవిత కాలం లో ఉన్నత భావాలు, మంచి వ్యక్తిత్వం కలిగి ఉండి, ఎప్పుడు నవ్వుతూ జీవించారని, అందరికి ఆదర్శ ప్రాయం గా జీవించారని,అయన మృతి తీరని లోటని ఎం ఎల్. సి తోట సంతాపం వ్యక్తం చేశారు.

# ఘనంగా కాకినాడ జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

## - మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది



**కాకినాడ ( మనసులో మాట) మార్చి 8..** మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి,ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్సీ పద్మశ్రీ, ఎమ్మెల్యే కొండబాబు లు మాట్లాడుతూ ఆదివారం స్థానిక కుళాయి చెరువు పార్కు వద్ద గల కళాక్షేత్రం మీటింగ్ హాల్ లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సేర్ఫ్ , మెప్మా శాఖల సౌజన్యంతో జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ స్ఫూర్తిగా నిలిచిన మహిళలను ప్రశంసా పత్రాలు మెమెంటోలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.

తొలుత డిఆర్డిఏ, సేర్ఫ్, మెప్మా ద్వారా రుణాలు పొంది వివిధ స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించి విజయవంతమైన మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి తోడ్పడిన అంశాలను వేదికపై పంచుకున్నారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా తమకు ఎదురైనా అవరోధాలను అధిగమించి, ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఎం అనిత, కోరంగి-2 లో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న జి.శివగంగా తమ విజయ గాధను వివరించి మహిళలలో స్ఫూర్తిని నింపారు. ఇటీవల సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో చోటు చేసుకున్న బాణాసంచా పేలుడులో మృతదేహాలను తరలించడం, క్షతగాత్రులకు తక్షణమే ఆసుపత్రికి తరలించడంలో విశేష కృషిచేసిన పెద్దాపురం ఎస్ఐ మౌనిక, సామర్లకోట ఎంపీడీవో హిమమహేశ్వరి లను జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ లు ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ దేశ, సమాజ సమగ్రాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను అందిపుచ్చుకోవాలన్నారు.

పారిశ్రామికవేత్తలుగా మహిళలను తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగితే ఆర్థిక స్వావలంబన పెరగడంతో పాటు కుటుంబం, సమాజం అభివృద్ధి కూడా వేగవంతమవుతుందన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నదని, పరిశ్రమల స్థాపనకు రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సహాయం వంటి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చి పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబాలను పోషించుకుంటూ వ్యాపార రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఎంతో స్ఫూర్తిని, సానుకూల దృక్పథాన్ని అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు తమ హక్కులు పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ మహిళాల యొక్క గొప్పతనాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయిలో కూడా ఈ వేడుకలు నిర్వహించుకోవడం శుభపరిణామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయగా, విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

**చెక్కుల పంపిణీ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ, పట్టణ మహిళా స్వయం సహాయక, సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా భారీ స్థాయిలో రుణాల చెక్కులను పంపిణీ చేశారు. కాకినాడ జిల్లాలో1.36 లక్షల మంది మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.17.36 కోట్లు; 2,827 మంది పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రూ.434.62 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యే కొండబాబు తదితరుల చేతుల మీదుగా మహిళల సంఘాల సభ్యులకు అందజేశారు. అదేవిధంగా జిల్లా మహిళా శిశు సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో టాపర్స్ కు రూ. 8.25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ వేడుకల్లో డీఆర్డీఏ పీడీ జి. శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ సీహెచ్. లక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వర రావు, డీసీపీవో వెంకటరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ సంబరాలు



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 8 :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సతీమణి లక్ష్మీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి వర్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని, 'దీపం' పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంపనబోయిన అన్నపూర్ణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరాల అరుణకుమారి, మహిళా నాయకులు ముత్యాల దివ్య, పొన్నాడ గంగాభవాని, మాతా మాధవి, సూర్యుడి ముత్యలక్ష్మి, సామినీడి ధనలక్ష్మి, ఎరుపల్లి సుజాత, వెదురుపాక గాయత్రి, బంగారు ద్వారక, అడ్డూరి నర్మద, జువ్వల పద్మ, చింతాకుల వీరలక్ష్మి, వాసంశెట్టి వీరరాఘవ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీరంగపట్నంలో ఆధ్యాత్మిక శోభ

- రామలింగేశ్వర స్వామి శిఖర ప్రతిష్ఠా మహోత్సవం
- ఆలయ పునర్నిర్మాణానికి లక్ష రూపాయల భారీ విరాళం ప్రకటించిన కంబాల శ్రీనివాసరావు
- వేద మంత్రోచ్ఛారణలతో పులకించిన గ్రామస్థులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో వెలసిన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ క్రతువులో భాగంగా ఆదివారం శిఖర ప్రతిష్ఠాపనా మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన శిఖర ప్రతిష్ఠా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ధర్మ పరిరక్షణలో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం..**

ఆలయ పునర్నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించిన కంబాల శ్రీనివాసరావు, దేవాలయాల అభివృద్ధి మన సంస్కృతికి మూల స్తంభాలని కొనియాడారు. హిందూ ధర్మ రక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ దేవాలయాల పునరుద్ధరణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తన వంతు సామాజిక బాధ్యతగా, ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం లక్ష రూపాయలు నగదును విరాళంగా ప్రకటించి, ఆ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయన ఉదారతను చూసి గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు కంబాల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించి, చిత్రపటంతో కూడిన జ్ఞాపికను బహూకరించారు.

**అన్న సమారాధనకు 520 కిలోల బియ్యం వితరణ , సేవలో తరించిన భక్తజనం..**

శిఖర ప్రతిష్ఠను పురస్కరించుకుని గ్రామంలో వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు తన వంతుగా 520 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేసి, తన సేవా చాటుకున్నారు. భక్తులతో కలిసి స్వయంగా భోజనాల్లో పాల్గొన్న ఆయన, భక్తులకు ప్రసాదాన్ని వడ్డించి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగరమేష్, వీరాంజలి చింతల కన్నారావు, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, వీరబాబు, బుల్లబ్బాయి, నందూరి దుర్గారావులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కిమ్స్ ప్రాంగణంలో ఘనంగా 3వ ప్రపంచ తెలుగు మహాసభల విజయోత్సవ సభ



**అమలాపురం మనసులోమాట మార్చి 8 :** అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభల విజయోత్సవ సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఫిబ్రవరి 28 వ తేదీ మార్చి 1న రెండు రోజుల పాటు అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో అవ ప్రపంచ తెలుగు మహా సభలు ఘనంగా జరిగాయని, రెండు తెలుగు రాష్ట్రాలనుండి దేశ విదేశాల లోని అనేక మంది తెలుగు వారి నుండి విశేష స్పందన లభించిందని, సుమారు 50 వేల మందికి పైగా హాజరై ఈ సభలను విజయవంతం చేయడం చాలా సంతోషించదగిన విషయమని కిమ్స్ అధినేత చైతన్య రాజు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా మరియు ఒరిస్సా రాష్ట్రాల గవర్నర్లు, అనేక మంది న్యాయ మూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, పాత్రికేయులు, ఉపాధ్యాయులు, రాష్ట్రం నలు మూలల నుండి కవులు, తెలుగు భాషాభిమానులకు పోటీలు నిర్వహించుటలో మూడు నెలల పాటు తోడుగా ఉన్న తెలుగు పండితులకు, మరియు ముందుండి ఈ కార్యక్రమాలను నిర్వహించిన కిమ్స్ మరియు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ సిబ్బందికి పేరు పేరునా కె.వి.వి సత్యనారాయణ రాజు(చైతన్య రాజు) హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు పూర్వ వైభవాన్ని కలిగించే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఈ ప్రపంచ తెలుగు మహా సభలు ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించాలని, తద్వారా తెలుగు భాష సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించడమే తమ ఆశయం అని ఆయన తెలిపారు. ఈ దిశలో మరింత కృషి చేసే ఉద్దేశ్యంతో "చైతన్య సారస్వత పరిషత్" అనే పేరుతొ ఒక సంస్థను స్థాపించామని, రాష్ట్ర విదేశాల నుండి అనేక మంది ప్రముఖ సాహితీవేత్తలు దానికి సలహాదారులుగా వ్యవహరిస్తారని, వారి సూచనల మేరకు తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడతామని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా భాగస్వాములై సహాయ సహకారాలు అందజేసి తెలుగు మహా సభలను విజయవంతం చేస్తూ తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు తోడ్పడాలని శ్రీ చైతన్య రాజు గారు కోరారు. వచ్చే సంవత్సరం జనవరి 2 వ వారం లో 4 వ వార్షిక ప్రపంచ తెలుగు మహా సభలను రాజ మహేంద్ర వరంలో నిర్వహిస్తామని, విద్యార్థులకు తెలుగు భాషా ప్రావీణ్యతా పోటీలు కూడా నిర్వహించి నగదు పురస్కారాలు ఇస్తామని ఆయన తెలిపారు. ఈ విజయోత్సవ సభలో సుమారు 400 మంది పాల్గొన్నారు. అనంతరం మహిళలా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు చేత కేక్ కటింగ్ చేసి అందరికి పంచారు.



మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక




## ప్రతి స్త్రీ ఫిట్ నెస్ పెంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి**

**భీమవరం, (మనసులో మాట) మార్చి 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమవరం ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2 ఖ రన్ ఈ రోజు ఉ గం 6.30 లకు ప్రకాశం చౌక్ నుండి ూూ= విగ్రహం వరకు సుమారు 300 మంది మహిళలతో అంగరంగ వైభవంగా జరిగింది సమాజం లో స్త్రీ శక్తి పెరగాలని,ప్రతి స్త్రీ ఫిట్నెస్ పెంచుకోవాలని అందుకే ఇలాంటి రన్ లు ఏర్పాటు చేయడం శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి, నరసాపురం పార్లమెంట్ నియోజవర్గ మొదటి మహిళా శ్రీమతి భూపతిరాజు వెంకటేశ్వరి దేవి,ూవీజ ఛైర్మెన్ శ్రీమతి సుజాత ఫెమినా క్లబ్ అధ్యక్షులు డా ఐశ్వర్య, అన్నారు ఈ కార్యక్రమంలో డా ప్రీతి,కనగర్ల రామకృష్ణ,బొండా లక్ష్మీరమణ,లక్ష్మి దేవి,కోట్ల లక్ష్మి,శిరీష,సరోజిని, భీమవరం లయన్స్ క్లబ్ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆధునిక జీవనశైలితో రోగాలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** నేటి ఆధునిక జీవనశైలి కారణంగా ఇంచుమించు ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకమైన మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతున్నారని డాక్టర్ చిట్టి మూరి చిన్నబాబు పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వంశపారంపర్యం, వ్యక్తిగత అలవాట్లు, వాతావరణ కాలుష్యం వలన పలువురు శారీరక ,మానసిక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. మానసిక రోగాలు, శారీరక రుగ్మతలు వలన మధుమేహం, క్యాన్సర్ వంటివి వేధిస్తున్నాయని దీంతో మానసికంగా కృంగిపోతున్నారని తెలిపారు. దీని నివారణకు గాను మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని, ప్రతిరోజు 8 గంటల పాటు నిద్రపోవాలని డాక్టర్ చిన్నబాబు తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, యనమల రామం, శ్రీవాణి, కుమార యాదవ్, సూర్యనారాయణ, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల అభ్యున్నతికి కృషి

**కాజులూరు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవం**



**కాజులూరు (మనసులో మాట) మార్చి 8..** ప్రింట్ మీడియా రంగంలో పనిచేస్తున్న పాత్రికేయుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి కాజులూరు మండల ప్రెస్ క్లబ్ ఎప్పటికప్పుడు కృషి చేస్తోందనీ మండలంలోని పాత్రికేయుల ఐక్యతను మరింత బలోపేతం చేయడం, వృత్తిపరమైన విలువలను కాపాడడం లక్ష్యంగా ఆదివారం జరిగిన కాజులూరు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు సఖ్యత వాతావరణంలో జరిగాయి. జర్నలిజం పట్ల నిబద్ధత, సహచర పాత్రికేయుల సమస్యల పట్ల స్పందించే తత్వం, సమన్వయంతో పని చేసే నాయకత్వం కారణంగా మండల కమిటీకి ఈ బాధ్యత దక్కింది. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం చందాల బాబి మాట్లాడుతూ, పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు మరియు వారి సంక్షేమానికి ప్రెస్ క్లబ్ తరఫున కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతే తమ బలం అని, సభ్యులను కలుపుకొని ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. మండలంలోని పాత్రికేయులకు అవసరమైన శిక్షణ, సహాయ కార్యక్రమాలు, వృత్తిపరమైన మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా జరగడం సభ్యుల మధ్య ఉన్న ఐక్యతను ప్రతిబింబిస్తోంది. పాత్రికేయుల సంక్షేమం, వృత్తి గౌరవం కోసం కాజులూరు మండల ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షుడిగా చందాల వీర వెంకట సత్యనారాయణ (బాబి) గౌరవ అధ్యక్షుడిగా తాడి వీర వెంకటరెడ్డి , కార్యదర్శిగా చెల్లుబోయిన రాంబాబు కోశాధికారిగా వరదా వెంకటేశ్వరరావు ( బాబి ) ఉపాధ్యక్షులుగా తుమ్మలపల్లి సత్తిబాబు పాలిక వీరబాబు సంయుక్త కార్యదర్శి లుగా నల్లమిల్లి బుజ్జిరెడ్డి , బొక్కా రాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గెద్దాడ ప్రత్యూష ,చొల్లంగి ఓంకార్ ,భూపతి రాజు బుచ్చిరాజు ,గుబ్బల నాగేంద్ర కుమార్ , కే జే ఎస్ ఆర్ ఆంజనేయులు , సభ్యులుగా రాయుడు గోవిందరావు, చందాల త్రిమూర్తులు , జి వెంకటరమణ , ధునే అనిల్, గంధం రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పశ్చిమాసియా విధ్వంస అధర్మ యుద్ధాన్ని ఖండించాలి

**- ప్రపంచ శాంతి కై పోరాడాలి - మహిళా దినోత్సవ సభలో కర్నాకుల పిలుపు**




**గోకవరం (మనసులో మాట), మార్చి 8 :** అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం( స్త్రీ విముక్తి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో ప్రదర్శన, సభ నిర్వహించారు. ఈ సభకు ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా నాయకులు రెడ్డి దుర్గాదేవి అధ్యక్షత వహించారు. ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సభలో తొలుత మహిళా హక్కుల కోసం చేసిన పోరాటాలలో అశువులు బాసిన అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సామ్రాజ్యవాద ఆధర్మ యుద్ధాలలో బలయేది పసిపిల్లలు, మహిళలు, అమాయక ప్రజలే అన్నారు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ విధ్వంసకాండను ఖండించాలన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని హత్య చేయడమే కాకుండా పాఠశాలల పై బాంబుల వర్షం కురిపించి, 165 మంది బాలికులను హతమార్చడం, అమెరికా సామ్రాజ్యవాద దురాహంకారానికి ప్రతీక అన్నారు. ఆమాస్ దాడికి ప్రతీకారం పేరిట గాజా పై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 23 నెలల్లోనే 28 వేల మంది మహిళ లు మరణించారని ఉమెన్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. పితృస్వామ్య భారతీయ కులవర్గ సమాజం స్త్రీలను అధమ స్థాయిలోనికి నెట్టి వేసిందన్నారు. ప్రపంచ కార్మిక వర్గానికి ఆశాదీపం గా 1948 లోనే కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడ్డ కాలంలోనే సావిత్రిబాయి పూలే ఆధ్వర్యంలో పూణేలో బడుగు వర్గాల బాలికలకు పాఠశాల ఏర్పాటు చేసి, మహిళలకు విద్యను నేర్పడం పునాదులేర్పచిందన్నారు. రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కుల సంక్రమించిన సమాన పనికి సమాన వేతనం అనేది నేటికీ అందని ద్రాక్ష గానే ఉందన్నారు. పైగా పని స్థలాల్లో లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, ఫోర్న్ సైట్లు మద్యం డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలు స్త్రీల పాలిట శాపంగా మారాయి అన్నారు. దేశంలో మోడీ పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. యుద్దాల నేపథ్యంలో అప్పుడే గ్యాస్ ధరలను పెంచుతున్నారని విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజల పై భారం పడుతుందన్నారు. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం స్ఫూర్తితో సామ్రాజ్యవాద ధర్మ యుద్ధాలకు వ్యతిరేకంగా పితృస్వామ్య ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా స్త్రీ,పురుష సమానత్వానికి అన్ని వర్గాల మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రెడ్డి దుర్గాదేవి, డి.సంగీత లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మద్యం ఏరులై పారిస్తుందన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు నియంత్రించడంలో విఫలమయ్యారన్నారు. రోజురోజుకు మహిళల పై పసిపిల్లల పై వికలాంగులు, వృద్ధులతో సైతం హత్యలు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ చట్టాలు పాలకవర్గాలు చిత్తశుద్ధితో అమలు చేయట్లేదు అన్నారు. ఆయుషా కేసే దీనికి నిదర్శనం అన్నారు. మహిళలు తమ హక్కుల పరిరక్షణకై అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం స్ఫూర్తిగా సామూహికంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి కన్వీనర్ డి సంగీత, జిల్లా నాయకులు పైడిమల్ల యమున, ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకుడు కే రామలింగేశ్వరరావు, ఏఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు (విజృంభణ )కడితి సతీష్, గ్రామ నాయకుడు గోలి ముసలయ్య పాల్గొన్నారు

# గ్యాస్ ధరలు పెంచడం పై కాకినాడ లో సీపీఐ వినూత్న నిరసన

**వచ్చే ఎన్నికలకు మోదీ కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 8** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ , ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అదివారం మధ్యాహ్నం స్థానిక మదర్ థెరిస్సా విగ్రహం నుండి నిరసన ప్రదర్శన చేపట్టి కోకిల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు

ఈ నిరసన ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకి గిఫ్ట్ గా మహిళపై భారం మోపెందుకే గ్యాస్ ధరలను అమాంతంగా పెంచారని, వంటగ్యాసుపై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ బండపై 115 రూపాయలు పెంచారని ఆయన అన్నారు దీనికి నిరసనగా వచ్చే ఎన్నికల్లో ఆయనకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని ఆయన తెలిపారు ఆంధ్రలో గ్యాస్ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న ధరలు పెంచి ఆదానీ అంబానీలకు కార్పొరేటర్ వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. గ్యాస్ ధరలు పెంచడం అంటే సామాన్య ప్రజలపై భారం మోపడమేనని, పెంచిన గ్యాస్ ధర తక్షణమే తగ్గించాలని మధు డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడి రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై సరఘతంగా మారిందని మధు విమర్శించారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. నేడు ఆ భారాన్ని ప్రజలపై నెట్టడం ఘోరమని ఇప్పటికే నిత్యవసరుకుల ధరలు పెరిగి సతమత మవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు ములిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చందంగా ఉందన్నారు. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్ కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయని మధు తెలిపారు. అన్ని విధాలుగా ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి కె బోడకొండ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, మహిళా సమైక్య జిల్లా ప్రధాన ఏ భవాని, కుమారి, అమ్మోరమ్మ,మసేనమ్మ, పుష్ప, భారతి, మహాలక్ష్మి, రాజేశ్వరి, రమణమ్మ, అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర జీవనాన్ని కొనసాగిద్దాం

**- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పి. నీలకంఠం**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 8** పర్యావరణ పరిరక్షణ ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలమని, అందుకోసం ప్రతి ఒక్కరూ సుస్థిర జీవన విధానాలను అవలంబించాలని ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సమన్వయకర్త పి. నీలకంఠం పిలుపు నిచ్చారు.ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో గోదావరి ప్రాంతీయ స్థాయి పర్యావరణ విద్య అవగాహన కార్యక్రమం స్థానిక వివేకానంద పార్కు శాఖ గ్రంథాలయం, కాకినాడలో ఆదివారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు.

జిల్లా సైన్స్ అధికారి ఎం. శ్రీనివాస్ వినిల్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యం పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో ఎకో క్లబ్‌ల కార్యకలాపాలు ఎంతో కీలకమని తెలిపారు.కాజులూరు మండలం విద్యాశాఖాధికారి డి. డేవేడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న చర్యల ద్వారా పెద్ద మార్పులు తీసుకురాగలరని,చెట్ల నాటకం,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

లైబ్రేరియన్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పర్యావరణ గీతాలతో అందరిని ఆకట్టుకోగా, ప్రముఖ పప్పుత్రీ శిక్షకుడు పిల్లి గోవిందరాజు జీవ వైవిధ్యంపై నిర్వహించిన పప్పుత్రీ ప్రదర్శన అందరినీ అలరించింది.

ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ ఎం.సత్యనందం, విద్యార్థులు టీ పొడి వ్యర్థాలు, ఇతర పదార్థాలతో రూపొందించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమావేశం విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే కాక సమాజంలో సుస్థిర అభివృద్ధికి ప్రేరణనిచ్చిందన్నారు. ఈ ప్రాంతీయ స్థాయి సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిపి మొత్తం 126 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన వేస్ట్ టు బెస్ట్ నమూనాలు, పర్యావరణ ఫోటో ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన అవగాహన కల్పించబడింది.

# సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు..



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో పాత పంపు హౌస్ నుండి( చెరుకులంక పుశీత) కోటిపల్లి రోడ్డు వరకు సుమారు 900 మీటర్ల పైబడి 80 లక్షల నిధులతో సిమెంటు రోడ్డుకు కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఈ రహదారి కి నిధులు ఇచ్చిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కూటమి నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని తేజ, ఎంపీటీసీ నెంబర్లు వాసంశెట్టి త్రిమూర్తులు, పితాని వెంకట రాము, లోవా, మడ్డు శ్రీను, కరప జనసేన మండల అధ్యక్షులు,నీటి సంగం ప్రెసిడెంట్ గోవిందు రాజులు పాల్గొన్నారు.




# పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆందోళన

- **నిల్వలున్నాయంటున్న పాలకులు ధరలు ఎందుకు పెంచారని ప్రశ్న**
- **అదానీ వంటి కార్పొరేట్ ఆయిల్ కంపెనీల లాభాల కోసమే ప్రజలపై భారాలు**
- **టిడిపి, జనసేన నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కాకినాడ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేష బాబ్జి , నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు, మహిళా నేత జి. భూలక్ష్మి తదితరులు మాట్లాడుతూ మహిళా సాధికార గురించి ప్రగల్భాలు పలికే పాలకులు మహిళా దినోత్సవం రోజునే వంటగ్యాస్ ధరలు పెంచారని ఎద్దేవా చేశారు. ఒకప్రక్క దేశంలో ఆయిల్, గ్యాస్ నిల్వలకు కొదవ లేదంటున్నారని, అయితే ధరలు పెంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. యుద్ధం పేరుతో అదానీ వంటి కార్పొరేట్ ఆయిల్ కంపెనీల లాభాల కోసమే ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించి అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు చిత్తశుద్ధిగా రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల శ్రేయస్సు కోసం నిలబడాలన్నారు. వంటగ్యాస్ ధరలు తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం పై టిడిపి జనసేన నాయకులు వత్తిడి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్. రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, సిహెచ్. వేణు లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, ఎం. నాగలక్ష్మి, టి. రాణి, సిహెచ్. విజయ్ కుమార్, ఎస్. వాసు, ఏసూరి శ్రీనివాస్, విజయ, ఓలేటి శ్రీనివాస్, యు. సత్యనారాయణ, జి. ప్రసాద్, పి. సత్యం తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి సంకల్పం సమాజాన్ని మార్చగలదు...

**- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు..**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** స్త్రీ తలచుకుని సంకల్పాన్ని ఆవిష్కరిస్తే ఆ సంకల్పం యావత్ సమాజాన్ని మార్చగలదని ఎమ్మెల్సి కర్రి పద్మశ్రీ నారాయణరావు పేర్కొన్నారు. ఆదివారం విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ భవనంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మహిళలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కుటుంబ బాధ్యతలతో పాటు ప్రభుత్వ సేవలో మహిళలు అంకితభావంతో పనిచేసి సమాజానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. మహిళ ఒకరు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తే కుటుంబం మాత్రమే కాదు, సమాజం కూడా అభివృద్ధి చెందుతుందనిఆమె పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులుగా ఉన్న మహిళల అనుభవం, క్రమశిక్షణ, సేవాభావం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఉద్యోగ విరమణతో సేవ ముగియదని, వారి జ్ఞానం, విలువలు సమాజాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తాయని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విశ్రాంత ఉద్యోగులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మహిళ అధికారుల సాహసం అపూర్వం; కలెక్టర్



**పెద్దాపురం (మనసులో మాట); మార్చ్ 8;** అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఇద్దరు మహిళా అధికారులు చేసిన సాహసం అపూర్వమని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ అన్నారు. ఇటీవల సామర్లకోట మండలం వేట్లపాలెం బాణాసంచా పరిశ్రమలో భారీ ప్రమాదం సంభవించగా సామర్లకోట ఎంపీడీవో హిమామహేశ్వరి, పెద్దాపురం ఎస్ఐ మౌనిక ప్రమాదం జరిగిన కొద్ది నిమిషాలకేఘటన స్థలానికి చేరుకుని, బాధితులకు విశిష్ట సేవలు అందించడం విశేషం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మోహన్ మాట్లాడారు. సుమారు 48 గంటల పాటు ఆ ఇద్దరు మహిళ అధికారులు అందించిన సేవలు సదా ప్రశంసనీయం, అభినందనీయమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీడీవో హిమామహేశ్వరి, ఎస్సై మౌనికను కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఘనంగా సత్కరించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సత్కార వేడుకల్లో పాల్గొన్నారు. అంకిత భావంతో సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు ఎస్సై మౌనికను, ఎంపీడీవో హిమామహేశ్వరుని అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆ ఇద్దరు మహిళా అధికారులను సత్కరించడం పట్ల సర్వాత్ర హర్షం వ్యక్తం అవుతుంది



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడ జిల్లాలో వివిధ విభాగాల్లో స్ఫూర్తిగా నిలిచిన ఆదర్శమహిళల మనోగతం వారి మాటల్లోనే..

**కాకినాడ (మనసులో మాట ) మార్చి, 8**

**ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో స్వయం ఉపాధి రంగంలో రాణిస్తున్నాను.**

**-ఎస్.వి.అనూష, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామం**

సాధారణ మహిళలగా స్వయం సహాయక సంఘంలో సభ్యులిగా చేరిన నేను కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకునేందుకు వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాను. మా గ్రూపు ద్వారా నేను రూ.8లక్షల వరకు రుణం సహాయం పొందుకుని అగరబత్తి తయారీ యూనిట్ ని ప్రారంభించాను. రోజు రోజుకు నా వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటు నేడు నాతో పాటు మరో 5మందికి ఉపాధి కల్పిస్తున్నాను. ప్రస్తుతం నా అగరబత్తి వ్యాపారం రూ.15లక్షల టర్నవర్ సామర్థ్యానికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నాకు అందించిన ప్రోత్సాహం ఎప్పటికి మరువలేను.

**చిన్న నాటి కొరికే గ్రూపు-1 లో 8వ ర్యాంకర్ గా నిలబెట్టింది.**

**అనిత, గ్రూప్ -1 విజేత కాకినాడ పట్టణం .**



నేను చిన్న నాటి నుంచి కలెక్టర్ కావాలని ఆశపడేదాన్ని. అంత్య సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నేను అనేక కష్టనష్టాలు, అవరోధాలను ఎదుర్కొని, పట్టుదలతో అధిగమించాను. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉంది. దినితోపాటు గ్రూప్ -2లో తహసీల్దార్, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అధికారిగా ఇలా ఏక కాలంలో 3 ఉద్యోగాలు సాధించినందుకు గర్వపడుతున్నాను. త్వరలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఆర్డిఓ శిక్షణకు వెళ్లనున్నాను. నా చిన్ననాటి కలను నేరవేర్చుకునే క్రమంలో 9 సంవత్సరాల సుదీర్ఘ పోరాట నా తల్లిదండ్రులు ఇద్దరిని కూడా కోల్పోయాను. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అనుకున్న సంకల్పాన్ని సడలిపోనివలేదు. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నిలబడిన నాకు భవిష్యత్తులో మీరందరు అండగా నిలిస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలను.

**పారా స్పోర్ట్స్ నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది..**

**జి.శివగంగా,**

**కోరంగి-2 పంచాయతీ కార్యదర్శి.**



మా స్వగ్రామం ఐ. పోలవరం మండలం, జి.వెమవరం. 13 వేల వయసులో నాకు భయంకరమైన క్యాన్సర్ వ్యాధికి గురయ్యాను. కొన్ని రోజులకు అది బ్రెయిన్ కి ఎటాక్ అవడంతో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మా గ్రామంలోని అందరూ చందాలు వేసుకుని నన్ను బతికించారు. బ్రెయిన్ స్టోర్ కారణంగా పక్షవాతానికి గురైన నేను ఎలాగైనా చదువుకోవాలని పట్టుదలతో అమ్మ సహాయంతో ఇంటర్మీడియట్ పూర్తి చేయగలను అక్కడ నుంచి ఆంధ్ర యూనివర్సిటీలో స్పేస్ ఫిజిక్స్ లో ఎంఎస్సీ చదువుతున్న రోజుల్లో పార గేమ్స్ నా ఆశలు చిగురింప చేశాయి. వైకల్యంతో ఉన్న నేను పారా స్పోర్ట్స్ లో పాల్గొనడం ద్వారా జాతీయ స్థాయి క్రీడాకారిణిగా పెరిగేందుకు అవకాశం ఏర్పడింది. దీని ద్వారాని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందుకొని నేడు తాళ్ళరేవు మండలం కోరంగి-2 పంచాయతీ సెక్రెటరీగా ప్రస్తుతం పని చేస్తున్నాను. అంగవైకల్యం కారణంగా బాలికలను తల్లిదండ్రులు ఇంటికి మాత్రమే పరిమితం చేయకుండా తమకిష్టమైన రంగాలవైపు ప్రోత్సహిస్తే ఆడబిడ్డలు ఉన్నత స్థాయికి చేరుకుంటారు.

## నేడు పిజిఆర్ఎస్

**పిఠాపురం, ( మనసులో మాట ) మార్చి 8:**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమం ఈరోజు పిఠాపురం పట్టణంలో పాత బస్టాండ్ వద్దగల పాడా కార్యాలయంలో జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో అర్జీదారులు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ పిజిఆర్ఎస్ కి నేరుగా హాజరు కాలేని వారికోసం ఆన్లైన్ లో అర్జీలు నమోదు చేసుకునేందుకు సదుపాయం ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో మీకోసం ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.



# మహిళల సాధికారతకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుంది



**ఏలూరు, మార్చి , 8(మనసులో మాట)..** మహిళల సాధికారతకు ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని , వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక సి.ఆర్. రెడ్డి కళాశాల ఆడిటోరియం లో ఆదివారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కలెక్టర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని , ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నారు. ప్రతీ మహిళా రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన హక్కులను తెలుసుకోవాలన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు 1398 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి రుణాలుగా మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో మహిళలు ఆపద సమయంలో 181, 1098 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చున్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళల భద్రతకు ఆయా కార్యాలయాలలో సంక్షేమ కమిటీలు ఏర్పాటుచేయాలన్నారు. మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, కుటుంబంలో ఒక మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, ప్రతీ ఇంట్లో బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతీ మహిళా విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు పురుషులకు ఏ విషయంలో కూడా తీసిపోరని, అన్ని రంగాలలో పురుషులకంటే మహిళలకు ఏ బాధ్యత అప్పగించినా అంకితభావంతో పనిచేస్తారన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రతీ మహిళా శక్తీ యాప్ ను తమ స్మార్ట్ ఫోన్లలో డౌన్ చేసుకుని, ఆపద సమయంలో శక్తీ యాప్ ద్వారా రక్షణ పొందవచ్చున్నారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వాటిని నియంత్రిస్తున్నామన్నారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ మహిళల సంక్షేమం, భద్రతకు ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా సంఘాలకు రుణాలు అందిస్తున్నదన్నారు. తల్లికి వందనం, డ్వాక్రా రుణాలు, స్త్రీనిధి,ఉన్నతి రుణాలు, స్త్రీ శక్తీ, ద్వారా ఉచిత బస్సు, ఉచిత వంట గ్యాస్ అందిస్తున్నదన్నారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని , వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నారు.

ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ కుటుంబంలో మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి సాదిస్తున్నదన్నారు. కుటుంబాన్ని చక్కగా సంస్కారం, విలువలతో కూడిన కుటుంబంలో సంస్కారం, విలువలు పెంపొందించడంలో మహిళల పాత్ర ప్రముఖమైనదన్నారు.

కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారిని జయ శర్మ, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, పిఓ కె. అనురాధ, డిఎంహెచ్ఓ డా. శోభ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, ఐసిడిఎస్ పీడీ పి . శారద, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, వడ్డీల కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, మెప్మా పీడీ రాజబాబు, వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ని కలెక్టర్ పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి, స్త్రీనిధి, ఉన్నతి రుణాలను కలెక్టర్ అందించారు.

ఈ సందర్భంగా తమ వృత్తులలో విజయాలు సాధించిన మహిళలు, పలు రంగాలలో సేవలందించిన మహిళలు, ఉత్తమ సేవలందించిన మహిళా అధికారులు సిబ్బందిని మెమెంటోలతో కలెక్టర్ సత్కరించారు. అసెట్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ఐఎఫ్సి క్లస్టర్కు మహీంద్రా ట్రాక్టర్1, ఎగ్ కార్ట్1, డ్రోన్1,స్కూటర్స్ -4,వ్యవసాయ పనిముట్లు (పవర్ స్ప్రేయర్లు, టార్పోలిన్లు) జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఇాజ/రు ద్వాక్రా మహిళలకు ఉన్నతి మరియు గ్రావీ ాజీవ్ పథకాల ద్వారా సబ్సిడీపై 4 ఎలక్ట్రిక్ బైకులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను అలరించాయి.

## జగ్గంపేట నియోజకవర్గంలో దళిత మహిళా సర్పంచ్ కు దక్కిన గౌరవం



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 8..** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబును ఉత్తమ సర్పంచిగా ప్రకటించి ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు. తనను నమ్మి ఓట్లేసిన ప్రజలకు ఏదో చేయాలనే తపన తాప్రతాయాలే ఆమె విమర్శకుల సైతం ప్రశంసలు అందుకుంటున్నారు.గ్రామంలో మౌలిక వసతులు కల్పించడంలో ఏ మాత్రం వెనకడుగు వేయకుండా పంచాయతీని అభివృద్ధి చేయడంలో తన మార్కు చూపించిన సర్పంచ్ శ్రీలత రాంబాబుపారిశు ధ్యం,త్రాగునీటి సరఫరా,మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ వంటి పలు ఉత్తమ సేవలు ఆమె పరిపాలనా దక్షతకు నిదర్శనం.ఆమెకు భర్త గుడాల రాంబాబుతో పాటు కుటుంబ సభ్యులు పూర్తి సహకారం అందించడం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నానన్న చెప్పిన సర్పంచ్ గుడాల శ్రీలత

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 8:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, రెడ్ క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ మెంబర్ బోను రామకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఏ దేశంలో అయితే మహిళలు గౌరవించబడతారో ఆ దేశం అభివృద్ధి చెందుతుందని, సృష్టికి మూలం మహిళేనని, మహిళ లేందే ప్రపంచం లేదు, స్త్రీలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ సిరిసంపదలతో విరజిల్లుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అన్నారు. సహనానికి నిలువుటద్దం మహిళ, మహిళ శక్తి అపారం, ప్రతి విజయం వైపు మహిళ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ త్రినాధరాజా అన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఎల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ డీ కృష్ణ కిషోర్, ఏ వెంకటరమణ, బీవీఆర్ విశ్వనాథం, డీ మోహన్, ఏ కళ్యాణ్ కుమార్, ఏ అరుణోదయకుమార్, ఏవీ బాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే శివ రామకృష్ణ, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు బళ్ళా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇంటర్ విద్యా శాఖ, రెడ్ క్రాస్ సొసైటీలో సేవలందిస్తున్న ప్రముఖ మహిళామణులు ఆర్ఐఓ ఐ శారద, ప్రిన్సిపాల్ అండ్ డీఈసీ 1 బీ మేరీ సుజాత, రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి జీ మహాలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు బీ పద్మావతి, నిడదవోలు బాలికల కళాశాల ప్రిన్సిపాల్ అండ్ సీసీఓ 1 బీ గీతాంజలి లను ఘనంగా దుశ్శాలువా మెమెంటోతో సత్కరించారు.

## ఎటపాకలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఎటపాక ( మనసులో మాట) మార్చి 8** : పోలవరం జిల్లా ఎటపాక మండలం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. నందిగామ గ్రామంలో మహిళా విభాగం అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలలో మహిళలంతా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నెల్లిపాక గ్రామంలో ఐద్వా, సిఐటియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అంటే ప్రపంచ మహిళ హక్కుల కోసం గల మెత్తిన రోజు, మహిళలందరికీ పూర్తిని ఇచ్చిన రోజు అని అన్నారు. మహిళా దినోత్సవం ఏర్పడి 116 రోజులు అవుతున్న ఇంకా మహిళలపై దోపిడి అణిచివేత పోలేదని, మహిళలు సాధికారతకు ఆమడ దూరంలో ఉన్నారన్నారు. చట్ట సభలలోమహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లులు కూడా ఆమోదం పొందడం లేదని, మహిళా అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని అన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి...

**- కటకశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** కాకినాడ రూరల్ నియోజకవర్గం తురంగి గ్రామంలో మహిళ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి,ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి ) పాల్గొన్నారు.ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ కార్మికులు, నాయకులకు కార్యకర్త, మహిళలు సత్కరించి చీరల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలది ఎంతో కీలకపాత్ర అని, దేశ అభ్యున్నతిలో మహిళలు భాగస్వాములుగా ఉండి ప్రగతి వైపు నడిపిస్తున్నారని అన్నారు.సీఎం చంద్రబాబు మహిళలకు పెద్దపీట పెద్దపీట వేస్తున్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్ర మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని, ప్రతి ఇంటినుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారుచేయడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, కంచిమర్తి లావణ్య, పొదరపు ఉమా, జనసేన వీర మహిళ ముమ్మిడి పుష్పలత, మందరపు చిట్టిబాబు, రుతల రవి మడ్డు శ్రీను, గంగారత్నం, గుడాల లోవరాజు, కోల హరి,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## గోవిందపురంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 8..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో గోవిందపురం గిరిజన మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగుపాటి అర్జునరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి ఏగుపాటి అర్జునరావు ప్రసంగించారు.మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని, ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మురద మంగయ్యమ్మ, రోబ్బల సంకురమ్మ,మన్నేపల్లి రమణ, రాయుడు రమణ,గుమ్మడి రమణ,రాయుడు అక్కయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం భారతీయ సంప్రదాయం - సుబ్బు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 8..** మహిళలను గౌరవించడం భారతీయ సాంప్రదాయమని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవశీ సందర్భంగా వేడుకలు ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు పొట్లూరు సత్యవతి మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల సూరి ప్రసాద్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, అధ్యక్షులు మండపాక నాగబాబు కోరా అపర్ణ కొత్తల శివరామకృష్ణ కాలాడి వెంకటేష్ కర్రి వీరబాబు పేర్ల సత్తిబాబు తదితరులు కేక్ కట్ చేసి పేదలకు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముగ్గురు మహిళలకు సన్మానం చేసి చీరలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా అన్న ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్ ద్వారా భారీ ఎత్తున అన్నదానము, ఐదు కేజీల రైస్ బస్తాలు,చీరలు పంపిణీ చేశారు. సుబ్బు మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని అట్టి మహిళ కుటుంబ వ్యవస్థలో అనేక రూపాలలో సేవలు అందిస్తున్నారని కొనియాడారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. పొట్లూరు సత్యవతి, మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మహిళలు టిడిపి కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే శాఖలో కూడా మహిళా ప్రభంజనమే - రమేష్



**సామర్లకోట (మనసులో మాట)మార్చి 8;** రైల్వే శాఖలో విశిష్ట సేవలు అందిస్తూ సత్తా చూపుతున్న ఘనత మహిళలకే దక్కిందని సామర్లకోట స్టేషన్ మేనేజర్ రమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సామర్లకోట రైల్వే స్టేషన్లో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైల్వే శాఖలో విధులు బాధ్యతలు నిర్వర్తించడం ఒక సాహసోపేతమని, అయినప్పటికీ అన్ని రంగాలలో కంటే రైల్వే లోనే మహిళలు అధికంగా రాణిస్తున్నట్లు స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు. సామర్లకోట రైల్వేస్టేషన్లో సేవలు అందిస్తున్న మహిళా అధికారులను, సిబ్బందిని మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్టేషన్ సూపర్డెంట్ లు శ్రీదేవి, అనంతలక్ష్మి హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి నర్సింగ్ సూపర్డెంట్ రామలక్ష్మి జూనియర్ ఇంజనీర్ సౌమ్య స్టేషన్ మాస్టర్ చంద్రకళ మహిళా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## దేశ చరిత్ర నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర

**- డాక్టర్ అడబాల మాధవి**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 7..** స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు అన్ని రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అడబాల మాధవి పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య విషయాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. అదేవిధంగా మహిళలు సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఒక్క విద్య ద్వారా మాత్రమే సాధ్యం కాబట్టి అబ్బాయిలతో పాటు అమ్మాయిలను కూడా చదివించాలని డాక్టర్ మాధవి తెలిపారు. న్యాయవాది నాగజ్యోతి మాట్లాడుతూ మనదేశంలో స్వాతంత్ర అనంతరం కెప్టెన్ లక్ష్మీ సేహగల్, పార్వతి కృష్ణన్ వంటి ప్రముఖుల పోరాట ఫలితంగా కార్మికుల బతుకులు మెరుగయ్యాయని అన్నారు. పురుషులతో సమానంగా కార్మికులకు వేతనాలు , మహిళా కార్మికులు ఎదుర్కొనే పలు సమస్యలపై చట్టరీత్యా రక్షణ కల్పించబడ్డా యని అన్నారు. కానీ ఇంకా మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన క్లబ్బు అధ్యక్షులు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. సుమారు వందకు పైగా దేశాలలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుకగా జరుపుకుంటున్నారని అన్నారు. డాక్టర్ అడబాల మాధవి, న్యాయవాది నాగజ్యోతి, ఫార్మసిస్ట్ శ్రీవాణి, సామాజిక వేత్త భమిడి గిరిజా దేవి, సిహెచ్. హైమావతి, వద్దాది నాగిని, నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షర్మిల తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరంగు దొరబాబు అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు నిమ్మకాయల వెంకటేశ్వరరావు తాటికాయల వీరబాబు భమిడి శివమూర్తి రవిశంకర్ పట్నాయక్ ఎస్ శ్రీ నగేష్ రాజా చలంచర్ల సత్యనారాయణ మూర్తి పార్థసారథి పిడుగు సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 9 మార్చి 2026


## మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



**పలమనేరు మార్చి 8 ( మనసులో మాట):** వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మహిళా దినోత్సవ సందర్భంగా దేవసేనమ్మ, ఉష గౌరమ్మ పుష్ప, జమీల, బద్రునిసా, మంజుల, మమత, బేబీ, రసీదా, కవిత, వీరందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## రిలే నిరాహార దీక్షలకు విశేష స్పందన

### జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్

**ధర్మవరం మార్చి 08 (మనసులో మాట)..** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని, గత పది రోజులుగా దీక్షలు చేస్తున్న వీరికి విశేష స్పందన రావడం పట్ల జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ దీక్షా శిబిరం 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో శ్రీరామ దండు సభ్యులు పాల్గొన్నారు. వీరందరికీ మద్దతుగా శివ, శ్రీనివాస్, రామాంజనేయులు, రామన్న, యోగా సోమేశ్వర్ రెడ్డి, చెన్ రాయుడు, వేణుగోపాల్, పోతులయ్య, కట్టా రవి, చింత ఈశ్వరయ్య, చింతా శ్రీనివాస్, యోగా మాస్టర్స్ శ్రీనివాస్, నాగరాజు, అన్వేషర్, యోగా సాధకులు తమ మద్దతు పలికారు.

## ఎస్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



పలమనేరు మార్చి 8 ( మనసులో మాట) :గంగవరం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులకు వేణుగోపాల రెడ్డి, శ్రీనివాసులు,ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాజ్ భాష,డాక్టర్ లహరి , మండల ఎస్ టి యు మహిళా కన్వీనర్ షెహజాది, మండల ఉపాధ్యాయిలు ఎస్ టి యు సంఘ సభ్యులు కుబేరనాయుడు, బాలకృష్ణ,రామ్మూర్తి ,ఏసురత్నం విజయ్ కుమార్ ,అరునేశ్వరయ్య,బాల సుబ్రమణ్యం,దాము తదితరులు పాల్గొన్నారు . అందరూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని వారు దేశాభివృద్ధికి వెన్నెముక లాంటి వారని తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాల్టా చట్టానికి తూట్లు

- రెవెన్యూ అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోని వైనం.
- మినిస్టర్ మనిషిని అంటూ పాత్రికేయున్ని బెదిరిస్తున్న బోరు లారీ యజమాని.
- లారీల ఫోటోలు పేపర్ కు వస్తే నీ సంగతి చూస్తాంటున్న బోరు వేల్ యజమాని



**ధర్మవరం మార్చి 8 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పట్టపగలే వాల్టా చట్టాన్నితూట్లు పొడుస్తున్న పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా పట్టపగలే బోర్లు వేస్తున్న రెవిన్యూ అధికారులు పట్టించుకోక పోవడం వలన ,లారీల యజమానులు ఈస్టర్ రీతిగా వ్యవహరిస్తున్నారు.

మార్కెట్లో ఉన్న మార్కండేయ స్వామి గుడి వెనకాల శ్రీనాథ అనే స్టల యజమాని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బోరు వేయిస్తున్నాడు. అనుమతులు లేకుండా బోరు బోరవేస్తుండడంతో రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడం జరిగింది. అయినా కూడా రెవెన్యూ అధికారులు వీఆర్వో తాసిల్దార్ స్పందించ లేదు. గత నెల ఫిబ్రవరి 19వ తేదీన పత్రికలో వాల్టా చట్టానికి తూట్లు అనే కథనం వచ్చినా కూడా అధికారులు ఇంతవరకు ఆ కథనానికి స్పందించలేదు, లారీని సీజ్ చేయకుండా ఎటువంటి జరిమానాలు విధించకుండా నిద్ర మత్తులో ఉన్నారు.ఒక పాత్రికేయుడు లారీల ఫోటోలు తీస్తుండగా అక్కడే ఉన్న బోరు లారీ యజమాని పవన్ ఎవరు నువ్వు? ఎందుకు ఫోటోలు తీస్తున్నావు అని అడగడంతో, అనుమతులు లేకుండా బోరు వేస్తున్నందుకు ఫోటోలు తీయడం జరిగింది అని పాత్రికేయుడు తెలిపాడు.



నేను లారీ యజమాని నా పేరు పవన్, నేను మినిస్టర్ మనిషిని, నీ ఫోన్లో నుంచి ఫోటోలు తొలగించు, లారీల ఫోటోలు పేపర్ కు వస్తే నీ సంగతి చూస్తా అంటూ బెదిరించడం జరిగింది.ఆ పాత్రికేయుడు పట్టణ ఒకటవ పోలీస్ స్టేషన్లో బోరు లారీ యజమాని పై ఫిర్యాదు చేయడం జరిగింది. మంత్రి అనుచరులు అంటూ బెదిరించడం జరుగుతోంది. మంత్రి పేరు చెప్పుకొని ధర్మవరంలో కొందరు హల్ చల్ చేస్తున్నారు. ఇటు వంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఆ పాత్రికేయుడు ధర్మవరం బిజెపి ఇన్చార్జ్ హరీష్ కుమార్ కు ఫోను ద్వారా విషయం చేరవేయగా ఆ వ్యక్తి బిజెపి పార్టీకి సంబంధం లేదు . బిజెపి పార్టీ తప్పుడు పనులకు సహకరించదని, పాత్రికేయుల ను ఎవరైనా బెదిరించినా కూడా వారిని క్షమించేది లేదంటూ తెలపడం జరిగింది.

## సామాజిక అభివృద్ధి లో మహిళల పాత్ర మరువరానిది

### - టిడిపి నాయకులు



**ధర్మవరం మార్చి 08 (మనసులో మాట)..** సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర మరువ రానిదని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు మహిళలు అంతా కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వారు మాట్లాడుతూయావత్ సమాజంలో సగభాగమైనటువంటి మహిళలు సామాజిక పురోభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని చరిత్రలో కూడా మహిళల పాత్ర మరువ లేనిదని కొనియాడారు.అలాగే గత వైసిపి అరాచకం పాలనలో తెలుగుదేశం మహిళల పోరాటం అందరికీ ఆదర్శప్రాయంగా మారిందని , ప్రతి ఇంటా తల్లిగా చెల్లిగా భార్యగా మహిళలు అన్నీ విధాలా అభివృద్ధి కి తోడ్పాడుతున్నారని అందుకే నేటి కూటమి ప్రభుత్వం కూడా సామాజిక సంక్షేమంలో మహిళలకే ప్రాధాన్యత కల్పిస్తూ పరిపాలన సాగిస్తోందని తెలిపారు. మహిళ లేనిదే ఏ పురుషుడు సంపూర్ణ విజయం సాదించలేరని, యావత్ సమాజంలో మహిళల పాత్రని కీర్తిస్తూ సాటి మహిళలందరికి మహిళదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మహిళ దినోత్సవం సందర్భంగా వారితో కలిసి కేక్ కటింగ్ చేసి తెలుగు మహిళలను ఘనంగా సత్కరించి మహిళలందరికీ చింతలపల్లి మహేష్ చౌదరి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### టిడిపి వార్డు సభ్యుడు వెంకటరమణ

# వైసీపీలో చేరిక



**పలమనేరు మార్చి 8( మనసులో మాట) :** నియోజకవర్గం పెద్దపంజాణీ మండలంలోని పెదకాపల్లి పంచాయతీ ఆకులు వారి పల్లి గ్రామం నుండి టిడిపి వార్డు సభ్యుడు వెంకట్ రమణ ఆదివారం పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ సమక్షంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతోనే తాము తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ విజయానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి చేరికలు ప్రధానంగా, స్థానిక నాయకుల బలంతో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో జరుగుతున్నాయని తెలిపారు. అలాగే డిసెంబర్ 21వ తేదిన జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు గాను పెద్దపంజాణీ మండలంలోని పెద్దకాపుపల్లి పంచాయితీ జిట్టం వారి పల్లి గ్రామము, ముదిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన13మంది యువకులపై అక్రమకేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్కు పిలిపించి 41-ఏ నోటీసులు ఇచ్చి పంపిన నేపథ్యంలో నేడు వారిని మరొకసారి పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ కలవడం జరిగింది.ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అనుసరిస్తున్న తీరు సమంజసం కాదని తెలియజేయడం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగనన్న నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని, పేదలకు మంచి చేయడానికి సిద్ధంగా ఉంటామని అప్పటి వరకు అందరం కలిసి పోరాడదామని... ఉధ్యమాలతో పుట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎవ్వరు ఏమీ చేయలేరని, కార్యకర్తలు బలంగా ఉన్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్న విషయం కూటమి పార్టీలు గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీలోకి 30 కుటుంబాల భారీ చేరిక

**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ..** డోన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో ప్యాపిలి మండలం నేరేడుచర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, రాచర్ల రామచంద్ర రెడ్డి తదితరులతో కలిసి సుమారు 30 కుటుంబాలు వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ప్రజలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ క్రింద ఆరుతడి పంటలకు చివరి తడి నీరు ఇప్పించండని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి కి రైతుల వినతి



**ఉమ్మడి కర్నూలు జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం..** ప్రభుత్వం చెప్పిన విధంగానే కేసీ కెనాల్ క్రింద ఆయకట్టు రైతులం ఆరుతడి పంటలే సాగు చేసుకున్నామని, పొలంకు చివరి తడి నీరు పెడితే పంట చేతికి వస్తుందని, లేకుంటే పంట ఎడిపోయి తీవ్రంగా నష్టపోతామని, ఆరుతడి పంటలు కాపాడాలని పాములపాడు మండల రైతులు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డికి విన్నవించారు. ఆదివారం పాములపాడు, ఎర్రగూడూరు, శాంతి నగరం, కంబాలపల్లె, రుద్రవరం, తదితర గ్రామాల రైతులు రుద్రవరం గ్రామం వద్ద మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి తమ గోడు వివరించారు. పాములపాడు మండలం మీదుగా అలగనూరు రిజర్వాయర్ కు వెళ్లే కర్నూలు- కడప ( కేసీ కెనాల్) కాలువ క్రింద ఆయకట్టు భూముల్లో మొక్కజొన్న, మినుములు, పెసర, జొన్న, తదితర ఆరుతడి పంటలు సాగుచేసుకున్నామని, చివరి తడి నీరు పొలంకు అందించకుంటే ఎండిపోతుందని, పంట చేతికి రాదని, ఎక్కువ నష్టపోతామని, పంటలు కాపాడెందుకు కేసీ కెనాల్ కు నీరు విడుదల చేయించాలని కెనాల్ క్రింద ఆయకట్టు రైతులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి కేసీ కెనాల్ ఈ ఈ ప్రతాప్ దృష్టికి రైతుల కష్టం ఫోన్ ద్వారా వివరించారు. రైతుల ఇబ్బందిపై కేసీ కెనాల్ ఈ ఈ ప్రతాప్ స్పందించి పాములపాడు మండలం నుంచి అలగనూరు రిజర్వాయర్ కు వెళ్లే కాల్వకు నీటి విడుదలకు అంగీకరించి నీరు విడుదల చేయించారు. దీంతో పాములపాడు మండల పలు గ్రామాల రైతులు కురువ రమేష్, గాండ్ల సాయి, కురువ వెంకటేశ్వర్లు, హనుమంతు, మల్లికార్జున, ఈశ్వరయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఆరిమాను గంగమాంబ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



పలమనేరు మార్చి 8( మనసులో మాట) : పలమనేరు రూరల్ మండలంలోని కోల మాసన పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న దిగువ కల్లాడు గ్రామంలో వెలసియుండు గంగమాంబ సర్కిల్ వద్ద శ్రీ ఆరిమాను గంగమాంబ జాతరలో పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి ఘన స్వాగతం పలికి బ్యాండ్ వాయిద్యాలతో ఆహ్వానించి ఆరిమాను గంగమాంబ తల్లిని భక్తిశ్రద్ధలతో మాజీ ఎమ్మెల్యే దర్శించుకోవడం జరిగింది. ఆయనకు సెలవా కప్పు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు భాస్కర్ రెడ్డి, బాలాజీ నాయుడు, అమర్నాథ్ రెడ్డి, చెంగారెడ్డి,విశ్వనాథరెడ్డి,భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ నిర్వహణ. డిప్యూటీ డిఎంహెచ్వో భాగ్యలక్ష్మి.

ధర్మవరం మార్చి 08 (మనసులో మాట)పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చి 9వ తేదీ సోమవారం నుండి హెచ్ పి వి వ్యాక్సిన్ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టీకా పూర్తి సురక్షితమైనదని, 0.5 ఎమ్మెల్ ఎడమ చేతికి వేయాల్సి ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించిన సూచనలు పాటించవలసిన విధివిధానాలను కూడా అధికారులకు సిబ్బందికి తెలియజేశామని తెలిపారు. 15 సంవత్సరాలు పైబడిన అమాయకులకు ఈ టీకా ఇవ్వరాదని,

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
సోమవారం 09 మార్చ్ 2026


# కౌన్సిల్ హాల్ ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్:** ఇటీవలే పునరుద్ధరించిన అసెంబ్లీ ప్రాంగణంలోని శాసన మండలి భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు( ఆదివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా పునరుద్ధరించిన భవనాన్ని పరిశీలించారు. అసెంబ్లీ సమావేశాలు నూతన భవనంలోనే జరపనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్‌లతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. కాగా తెలంగాణ చారిత్రక వారసత్వానికి చిహ్నంగా ఉన్న శాసనమండలి భవనాన్ని అధునాతన వసతులతో తీర్చిదిద్దారు. ఈ భవనంలో అధునాతన, సౌండ్ లైటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మండలిలో 40 మంది సభ్యులు ఉండగా, 50 మంది కూర్చునేలా ఏర్పాట్లు ఉన్నాయి. దీంతోపాటు ముఖ్యమంత్రి, ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, చీఫ్ విప్, కార్యదర్శి, మంత్రులు, సభ్యుల కోసం ప్రత్యేక లాంజ్‌లు సిద్ధం చేశారు. భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకుని అధునాతన డిజిటల్ టెక్నాలజీతో సీటింగ్ ఏర్పాట్లు చేశారు.





వట్టినాగులపల్లి హై-వన్ కన్వెన్షన్‌లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూతురు మేఘనా రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి. -తెలంగాణ బ్యూరో,

# నేర పరిశోధనలో ఏఐ వాడాలి



- రోల్ మోడల్‌గా నిలుస్తున్న తెలంగాణ
- భవిష్యత్తు సవాళ్లకు తగ్గట్టుగా పోలీసింగ్
- పోలీసుల త్యాగాల వల్లే తీవ్రవాదం అంతం
- తెలంగాణ పోలీస్ రిట్రీట్ ప్రారంభించిన శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో,

నేర పరిశోధనలో అత్యాధునిక ఏఐ (కృత్రిమ మేధ) సాంకేతికతను పోలీసు శాఖ సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. ఆదివారం ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన 'తెలంగాణ పోలీస్ రిట్రీట్ 2026ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో రాష్ట్రంలో తీవ్రవాదం విస్తృతంగా ఉండేదని, పోలీసుల అలుపెరుగని కృషి, ప్రాణత్యాగాల వల్లే నేడు అది పూర్తిగా అంతమైందని కొనియాడారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా పోలీసింగ్ వ్యవస్థను పటిష్టం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన ఉద్దేశమని చెప్పారు

**శాఖలో సంస్కరణలపై మేధోమధనం**

డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పోలీసు శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ రిట్రీట్‌లో లోతైన చర్చ జరగాలన్నారు. అధికారులు తమ అభిప్రాయాలను ఓపెన్ ఫోరంలో నిర్భయంగా చెప్పాలని సూచించారు. రిటైర్డ్ డీజీపీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న వనరులతోనే పనితీరును మెరుగుపరుచుకోవాలని, దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ పోలీసు వ్యవస్థను అదే స్థాయిలో సుస్థిరం చేయాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ డీజీపీ హెచ్‌జే. దొర మాట్లాడుతూ.. అనుభవాలను పరిగణనలోకి తీసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులను ఆరు బృందాలుగా విభజించి, వివిధ అంశాలపై నివేదికలు రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు శిఖా గోయల్, మహేష్ భగవత్, అనిల్ కుమార్, సందీప్ శాండిల్య, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ మోసం!

- ప్రతినెలా రూ.2,500 హామీ ఏమైంది?
- తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయి? కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శనాస్త్రాలు



తెలంగాణ బ్యూరో

రాష్ట్రంలో మహిళలను నిలువునా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం విమర్శించారు. మహిళలకు ప్రతినెలా ఇస్తామన్న రూ.2,500 హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయని నిలదీశారు. బెల్టు షాపుల నిర్మూలన వాగ్ధానం ఏమైందని ప్రశ్నించారు. మహిళా దినోత్సవం నాడు మాత్రమే మహిళలను పొగిడి.. ఆ తరువాత వారిని విస్మరించే పార్టీ బీజేపీ కానేకాదని బండి సంజయ్ పేర్కొన్నారు. మహిళా శక్తి అంటే మహిళా దినోత్సవం నాడే రూ.కోట్లు ఖర్చు చేసి పత్రికల్లో, టీవీల్లో పెద్ద పెద్ద ప్రకటనలిస్తూ ప్రచారం చేసుకోవడం కాదని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆచరణలో చూపాలని కేంద్రమంత్రి సూచించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి తగిన నిధులు ఖర్చు చేయడం లేదని, మద్యం ఏరులై పారి మహిళల తాళిబొట్లు తెగిపడుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే బెల్టు షాపులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. మహిళా దినోత్సవం నాడు మాత్రమే మహిళలను శక్తిగా మారుస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తే నమ్మేదెవరని బండి ఎద్దేవాచేశారు.

# పాలమూరు పనులు జరగడం లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు
- అయినా ఎక్కడా పురోగతి లేదు
- ఎంపీ డీకే అరుణ విమర్శనాస్త్రాలు

హైదరాబాద్,

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా, పాలమూరు ప్రాజెక్టు పనుల్లో ఎక్కడా పురోగతి లేదని, పనులు జరగడం లేదని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. "సీఎం రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అయినా ఖర్చు చేసి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఆ దిశగా పనులు జరగడం లేదు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. జూరాల ప్రాజెక్టు పాలమూరు జిల్లాకు గుండెకాయ లాంటిది. డ్యామ్ సేఫ్టీ ప్రమాదంలో ఉంది. దానిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరాను. ఈ విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే డ్యామ్ సేఫ్టీని కాకుండా, వారి ఆలోచన ముందు పెడుతున్నారు. పాలమూరురంగా రెడ్డి ప్రాజెక్టు పనులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నాయి. అన్ని ప్రాజెక్టుల అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. 2028 డిసెంబర్లోగా పనులన్నీ పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు" అని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ఊపిరి

- తెలంగాణ రైతుని తలెత్తుకుని నిలబడేలా చేస్తాం
- ఈ మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి
- మహిళా రైతులకు త్వరలో వ్యవసాయ డ్రోన్లు
- వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి రూ.500 కోట్లు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి
- ఆహార స్వయంసమృద్ధి సాధించాలి: మంత్రి శ్రీధర్ బాబు
- సాగులో మహిళలది కీలక పాత్ర: మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో,




వ్యవసాయం, రైతాంగ సంక్షేమమే ఊపిరిగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం రైతుల కోసం నిరంతరం పని చేస్తోందని వెల్లడించారు. ప్రపంచంలోనే తెలంగాణ రైతుని తలెత్తుకొని నిలబడేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తర్వాత, తమ నేత రాహుల్ గాంధీ ఆలోచనలతో సుమారు 25 లక్షల మంది రైతులకు 21 వేలకోట్ల రూపాయల రుణమాఫీ చేశామని మంత్రి ప్రస్తావించారు. ఆదివారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా రైతు మేళాను ఆదివారం ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క పాల్గొన్నారు.

**మహిళా రైతులకు డ్రోన్లు..**

ఈ కార్యక్రమానికి 6 వేల మంది మహిళా రైతులు హాజరయ్యారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. రూ.500 కోట్లతో పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో మహిళా రైతులకే పెద్ద పీట వేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మహిళలపై డ్రోన్లు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన రాయితీ విత్తనాలు వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాన్ని పునరుద్ధరించి ప్రారంభిస్తున్నామని తెలిపారు. పంట మార్పిడి,సహజ వ్యవసాయ విధానాలని విరివిగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం రాగానే మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు .రైతు వేదికల ద్వారా రైతులకు అధునాతన టెక్నాలజీలపై అవగాహన కలిపిస్తున్నామని వివరించారు. రైతులు తమ ఉత్పత్తులకి విలువ జోడింపునకు తోడ్పడే టెక్నాలాజీలను, యాంత్రీకరణలను ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

**టెక్నాలజీని వాడుకోవాలి**

అధునాతన నైపుణ్యాలు,టెక్నాలజీలను ఉపయోగించుకొని ప్రజల అవసరాలకు సరిపడా అహారధాన్యాలను రైతులు పండించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. భూసార పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణలపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా ఇక్కడ కూడా ప్రభావం పడుతున్న విషయాన్ని గమనించి ఆహార ధాన్యాల విషయంలో స్వావలంబన సాధించాలనీ ఆకాంక్షించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, కొత్త వంగడాలు,టెక్నాలజీలను అందుబాటులోకి తీసుకొచ్చి వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు అసమాన సేవ చేస్తున్నదని ప్రశంసించారు. మెగా రైతు మేళా నిర్వహిస్తున్న జయశంకర్ యూనివర్సిటీని సీతక్క అభినందించారు. ఐక్య రాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించిందని ఆమె గుర్తుచేశారు. ఆహార ఉత్పత్తిలో మహిళలది ప్రధాన పాత్ర అని, 60 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయంలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విత్తనాలు నాటిన దగ్గర నుంచి పంట కోసి ఇంటికి చేర్చేదాకా ఆడబిడ్డలు చెమటోడ్చుతారని పేర్కొన్నారు.

**30 మంది మహిళా రైతులకు అవార్డులు**

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరక్టర్ జనరల్ ఎంఎల్.జాట్ మాట్లాడుతూ, రైతాంగ సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం అసమాన కృషి చేస్తున్నదని అన్నారు. కొత్త టెక్నాలజీలని రైతాంగానికి అందుబాటులోకి తీసుకొని రావడంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉందన్నారు. రైతే వ్యవసాయ శాఖమంత్రిగా ఉండటం ప్రశంసనీయమని అభినందించారు. దేశ వ్యవసాయ రంగంలో మహిళల వాటా సుమారు 58 శాతమని పీజేటీఏయూ ఉపకులపతి అల్దాస్ జానయ్య అన్నారు. కోటి మంది మహిళలని కోటేశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనలో మహిళా రైతుల పాత్ర కీలకమని అన్నారు. ఈ సందర్భంగా 30 మంది మహిళా రైతులకు, ఆరుగురు వ్యవసాయ పాత్రికేయులకు మంత్రులు అవార్డులు అందచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, ఉద్యానశాఖ సంచాలకులు యాస్మీన్ బాషా, శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్, కోరమాండల్ ఎండీ శంకర సుబ్రహ్మణ్యం, ఐకార్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ నిబద్ధత

- సమాన అవకాశాలకు కట్టుబడి ఉంది
- జర్నలిజంలో మహిళలు ఆదర్శం కావాలి
- మహిళా జర్నలిస్టులు ఉన్నతంగా ఎదగాలి
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో,

మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఉత్తమ జర్నలిస్టులుగా అవార్డు అందుకున్న మహిళా పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జర్నలిజం రంగంలో మహిళలు మరింత ముందుకు రావాలని, వారి కృషి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందుకున్న మహిళా పాత్రికేయులకు ఆయన అభినందనలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా మహిళా జర్నలిస్టులు నిబద్ధతతో, ధైర్యంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూరుస్తున్నారని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

**మహిళలకు గర్వకారణం**

ఈ బాధ్యతను మహిళా పాత్రికేయులు అత్యంత కర్తవ్యబద్ధతతో నిర్వర్తిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసించారు. వార్తా రంగంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ మహిళలు ప్రత్యేక గుర్తింపు సాధించడం గర్వకారణమని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ అవార్డులు వారి కృషికి లభించిన గౌరవమే కాకుండా, బాధ్యతను మరింత పెంచుతాయని చెప్పారు. సమాజానికి మార్గదర్శకంగా నిలిచే విధంగా వారు తమ సేవలను కొనసాగించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు.

# మహిళా ప్రాధాన్యతలో తెలంగాణ ప్రథమం

- దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రం
- మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

తెలంగాణ బ్యూరో,



దేశంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలకే పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంలో భాగంగా, ఇప్పటి వరకు సున్నా వడ్డీతో రూ. 23 వేల కోట్ల నిధులు అందించామన్నారు. రానున్న కాలంలో మరో రూ.25 వేల కోట్ల వరకు అందించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. సోలార్ ప్యానెల్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ, ప్రైవేటు బస్సుల యాజమాన్య హక్కులతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను కూడా మహిళల పేరిటే ఇస్తున్నామని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని సీఎం సూచించారని, అక్రిడిటేషన్ కార్డుల మంజూరులోనూ వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం, ప్రజల మధ్య సమన్వయకర్తలుగా పాత్రికేయ సేవలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర గౌరవాన్ని పెంచేలా మహిళలకు, మహిళా జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఏప్రిల్ నాటికి పాలమూరు పనుల్లో వేగం

- ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలవి అబద్ధాలు
- పదేళ్ల నిర్లక్ష్యానికి ప్రజలే గుణపాఠం చెప్పారు
- జూరాల భద్రత దృష్ట్యా రాకపోకలు నిలిపివేత
- గేట్ల మరమ్మతులతో నీటి వృథాకు అడ్డుకట్ట



హైదరాబాద్,

ప్రాజెక్టుల నిర్మాణంపై బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని, 90 శాతం తమ ప్రభుత్వమే పూర్తి చేసిందంటూ గులాబీ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శనాస్త్రాలు సంధించారు. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించామని తెలిపారు. వచ్చే మార్చి, ఏప్రిల్ నాటికి పనులు పరుగెత్తించాలంటూ అధికారులను ఆదేశించినట్టు వెల్లడించారు. భూ సేకరణ కోసమే రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, గత పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేశారని, అందుకే ప్రజలు మొన్నటి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. అయినప్పటికీ సిగ్గు లేకుండా 90 శాతం పనులు చేశామని బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటారని విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాన్ని బీఆర్ఎస్ నేతలు మధ్యలోనే వదిలేశారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

మక్తల్‌నారాయణపేట కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి రైతులకు 99 శాతం భూములకు నష్టపరిహారం ఇచ్చిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జూరాల బ్రిడ్జి విషయంలో ప్రజల అవసరాల ఏవిధంగా ఉపయోగం ఉంటే అలా నడుచుకోవాలని కోరినట్టు తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకే జూరాల బ్రిడ్జి విషయంలో ముందుకు వెళ్తున్నామని ఆయన చెప్పారు. జూరాల బ్రిడ్జి సేఫ్టీని దృష్టిలో ఉంచుకొని, బ్రిడ్జి మీద వాహనాల రాకపోకలను నిలిపేస్తామని వివరించారు. పాలమూరు ప్రజలు కన్న కలలను తాము నెరవేర్చుతామని మంత్రి శ్రీహరి చెప్పారు. ప్రాజెక్టుల గేట్లు రిపేరు చేయక పోవడంతో నీరు వృథాగా పారుతోందని, గేట్ల రిపేరుపై నిర్లక్ష్యంగా ఉండటంతోనే పొలాలకు అందాల్సిన నీరు, వృథా అవుతోందని అన్నారు.

# మహిళలకు అవకాశమిస్తే.. అసాధ్యం సుసాధ్యం

- మహిళలతోనే సమాజాభివృద్ధి
- 46 లక్షల మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు
- బాలికలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ టీకాలు
- మహిళా సంఘాలకు రూ.1,200 కోట్ల వడ్డీ రాయితీ
- డ్వాక్రా మహిళల హెల్త్ ప్రొఫైలింగ్ కార్యక్రమం ప్రారంభంలో మంత్రి రాజనర్సింహ
- మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్న వైద్యమంత్రి
- 32 జిల్లాల్లో సమగ్ర హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం
- సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

తెలంగాణ బ్యూరో,



మహిళలకు అవకాశమిస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఒక మహిళ చదువుకుంటే ఒక తరమే ముందుకు వెళుతుందని, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం బంజారాహిల్స్‌లోని ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్కతో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు డయాగ్నస్టిక్, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, ఫీడింగ్ కియోస్క్ స్టాళ్లను మంత్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతర కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు, బాలికలతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆడిటోరియంలో మహిళల ఆరోగ్య పరీక్షలు, క్యాన్సర్ టీకాలపై రూపొందించిన షార్ట్ వీడియోలను ప్రదర్శించారు. ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతాల్లో ఉండే మహిళల భద్రత, వసతి కోసం ప్రత్యేకంగా రూపొందించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్‌ను, గతేడాది సెర్ప్ సాధించిన విజయాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సంఘాల సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు.

**మహిళ ఎదుగుదలకు ఆకాశమే హద్దు**

మహిళలు ఎదగడానికి ఆకాశమే హద్దు అని, అవకాశం ఇస్తే అసాధ్యాన్ని కూడా సాధిస్తారని మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మహిళా సాధికారత కేవలం సంక్షేమ నినాదం కాదని, అది దేశాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా శక్తికి గుర్తింపుగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాలకు రికార్డు స్థాయిలో రుణాలు మంజూరు చేయడంతో పాటు, సుమారు రూ.1,200 కోట్ల వడ్డీ రాయితీని అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగానే కాదు, ఆరోగ్యంగానూ బలంగా ఉండాలనే ఉద్దేశంతో వారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**రాష్ట్రంలో ఏటా 3,200 సర్వికల్ క్యాన్సర్ కేసులు**

భారతదేశ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత అత్యధికంగా సర్వైకల్ (గర్భాశయ ముఖ ద్వార) క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని మంత్రి దమోదర రాజనర్సింహ పేర్కొన్నారు. తెలంగాణలో ఏటా సుమారు 3,200 సర్వికల్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, దీని నివారణ కోసం హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. 14 ఏళ్లు నిండిన సుమారు 4 లక్షల మంది బాలికలకు ఈ టీకా వేయనున్నామని తెలిపారు. బయట మార్కెట్‌లో రూ.3 వేల నుంచి రూ.4 వేల విలువ చేసే గార్డాసిల్ 4 టీకాను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




### బీసీల పేటెంట్ హక్కు టిడిపిదే

1983 తర్వాత రాజకీయ చైతన్యం మెండుగా రావడానికి కృషి చేసిన టిడిపికే పేటెంట్ హక్కు ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెపుతూ వస్తున్నారు. బీసీ ఆర్థిక అభివృద్ధికి ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను చంద్రబాబు కొనసాగించారు. అనేక మంది బీసీ నేతలకు ప్రాధాన్యత నిచ్చారు. కొత్త పార్టీలోకి అనేక మందిని ఆహ్వానించి వారికి ఎంపి, ఎమ్మెల్యేల సీట్లు ఇచ్చారు. ముఖ్యంగా యర్రం నాయుడు తనయుడు రాంమూర్తి నాయుడుకు అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఆయన కేంద్ర విమానయాన మంత్రిగా పని చేస్తున్నారు.అదే విధంగా బీద మస్తారావు తదితరులు ఉన్నారు.

### బీసీలకు రక్షణ చట్టం ప్రకటించిన టిడిపి

2024 ఎన్నికలే లక్ష్యంగా చేసుకుని బీసీలకు రక్షణ చట్టం ప్రకటించింది టీడీపీ. ఎన్నికలకు ముందు బీసీ నేత కొల్లు రవీంద్ర ఆద్వర్యంలో కమిటీని టిడిపి అధినేత చంద్రబాబు ఏర్పాటు చేశారు. అధికారంలోకి రాగానే దానిని ఏర్పాటు చేసి బీసీలకు రక్షణ కల్పిస్తామని ఏర్పాటు చేసింది. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుకోలేదు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో బీసీలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని సంఘటనలు వెలుగులోకి కూడా రావడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి.



# బీసీలలో రగిలిన రాజకీయ చైతన్యం

అమరావతి, మనసులో మాట (పొలిటికల్ బ్యూరో - బలుగూరి నరసింహారావు)

రాజకీయం..వినటానికి, కనటానికి చాలా సాఫ్టుగా ఉంటుంది. దాని లోతుల్లోకి వెళితే ధనవంతులకు 'కవచం'లా కనిపిస్తుంది. ఆధునిక రాజకీయ వ్యవస్థలో ధనవంతులే రాజకీయాలను శాసించే పరిస్థితి ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. స్వాతంత్రం సిద్ధించిన దగ్గర నుంచి నేటి వరకు పార్టీలకు బలంగా ఉంటున్నారు.. కాని వారికి చట్టసభలకు ప్రాతినిధ్యం లభించడంలేదు. ఈ నేపథ్యంలో రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సామన్యుడు సైతం చైతన్య వంతుడు అవుతున్నాడు. దీంతో పార్టీలు కూడా తన స్టాండును మార్చుకుంటున్నాయి. బీసిలలో చోటు చేసుకుంటున్న పరిణాయాలు పార్టీలను సైతం కలవరపెడుతున్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే బీసీలు సభలు, సమావేశాలు పెట్టుకుంటామంటే అనుమతులు ఇవ్వలేని పరిస్థితలకు పార్టీలు వెళ్ళాయంటే బీసీలలో వస్తున్న చైతన్యాన్ని పార్టీలు గుర్తిస్తున్నాయని చెప్పవచ్చు. గత మూడు దశాబ్దాలుగా బీసీలలో చైతన్యం కోసం పోరాటం చేస్తే నేటికి ఆయా ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తిస్తున్నాయి. ఇప్పటికీ 50 శాతం మాత్రమే బీసీలకు సాతంత్ర్యం వచ్చింది. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో దాడులు జరుగుతున్నాయి. తెలంగాణాలోని పాలమూరు జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన అమానుషఘటనే నిదర్శం. అధికార మధంలో కళ్లు మూసుకుపోయిన మదాందులు చేతిలో ముక్కుపచ్చలారని రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చంపివేశారు. అక్కడి బీసీ సంఘాలు ఏకమై ఆందోళన చేస్తే కాని రాక్షసులను అరెస్టు చేయలేదు. ఇలా ఆంధ్ర తెలంగాణాలో అనేక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. 87 ఏళ్ళ స్వతంత్ర్య భారతావనిలో బీసీ రక్షణ కోసం పరితపించిన నాయకులు ఎందరో ఉన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే మొదలు పెట్టిన బీసీ నినాదం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా మారింది. 40 ఏళ్ళుగా బీసీ హక్కులు, సంక్షేమం కోసం పాటు పడిన ఆర్ కృష్ణయ్య లాంటి వారు ఎంతో మంది ఉన్నారు.

### 1983 నుంచి విప్తవాత్మక మార్పులు:

బడుగులకు రాజకీయ ప్రాధాన్యత 1983 నుంచే ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాకతో రాజకీయంలో విప్తవాత్మక మార్పులు తీసుకువచ్చారు. పాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న భావనతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు.అప్పటి వరకు పోటీ చేయలేని పరిస్థితిలో ఉన్న బీసి వర్గాలకు మండల వ్యవస్థలో చోటు కల్పించి రాజకీయ బిక్ష పెట్టారు. అదే విధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ 294 సీట్లలో సమారు 30 నుంచి 40 మందికి అవకాశం కల్పించారు. బీసిల ప్రాధాన్యత అధికమయింది. దీంతో బీసీలకు రాజకీయ ప్రధాన్యత లభించినట్లు ఇప్పటికీ చెపుతుంటారు.దీనికి అనుగుణంగా బీసీలు అన్న ఈ రంగాలలో అభివృద్ధి సాధించాలన్న భావనతో ఎన్టీఆర్ అనేక సంక్షేమ పధకాలను ప్రవేశ పెట్టారు. చేతి వృత్తుల వారికి ఆయా వృత్తులకు సంబంధించిన పరికరాలను కూడా అందించారు. ఎన్టీఆర్ బీసీలకు తగిన ప్రధాన్యత నిచ్చిన నేపథ్యంలో బీసిలు కూడా రాజకీయంలో తమ స్థానాన్ని పధిలం చేసుకునే దిశగా అడుగులు వేశారు..రాజకీయాలు మార్పులు సంతరించుకుటున్న క్రమంలో రాజకీయ చైతన్యం వస్తున్న యువత ఆలోచనలో కూడా మార్పులు వచ్చాయి. ఈనేపథ్యంలో చట్ట సభలలో కూడా అధిక భాగం బీసీలు అడుగు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. ఇదిలావుండగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అప్పటి వరకు వంటింటికే పరిమిత మైన మహిళలు రాజకీయ అరంగ్రేటం చేశారు.ఎంపిటీసీలు, జెడ్‌పిటీసిలు, ఎంపిపిలు, మున్సిఫల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు తదితర పదవవులను అలంకరించారు. ఇదిలావుండగా, ఎన్టీఆర్ 1983లో అనేక మంది బీసీలకు రాకీయయ అరగ్రేటం చేసే విధంగా వారికి సీట్లు ఇచ్చారు.తెలుగుదేశం పార్టీలో ఉన్న యనమల రామకృష్ణుడు,యర్రం నాయుడు, తమ్మినేని సీతారాం, దేవందర్ గౌడ్, కల్వకుంట చంద్రశేఖరరావు తదితరులు ఉన్నారు.

- రాజకీయ చైతన్యం రగిలించిన నాయకుడు ఎన్టీఆర్
- డబ్బే ప్రధానంగా అభ్యర్థులను వెతుకుతున్న పార్టీలు
- స్థానిక పీఠం దాటి చట్ట సభలకు సామాన్యుడి అడుగులు
- స్థానిక పీఠంలో 50 శాతం ఇవ్వాలంటోన్న బీసీలు
- 2029 ఎన్నికల్లో అధిక సీట్ల కోసం ఇప్పటి నుంచే పోరు
- వస్తోన్న విప్లవాత్మక మార్పులు నిశితంగా గమనిస్తోన్న పార్టీలు
- అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకుంటున్న 'బీసి' యువత



### 52 బీసీ ఫెడరేషన్లు ఏర్పాటు చేసిన వైసిపి

బీసీలలో వస్తోన్న మార్పులకు అనుగుణంగా సీలలో ఉన్న సుమారు 115 కులాలకు ంబంధించి ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు ార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని వైసిపి ధికారంలో ఉన్నప్పుడు జగన్ భావించారు. ందుకు అనుగుణంగా ఎమ్మెల్సీ జంగా ృష్ణమూర్తి ఆధ్వర్యంలో అధ్యయన కమిటీనీ ర్పాటు చేశారు. సుమారు సంవత్సరం కాలం నేక ప్రాంతాలను పరిశీలించిన జంగా ృష్ణమూర్తి అనేక బీసీ కులాల వృత్తులను వారి జీవన పరిస్థితులను పుస్తరూపంలో అప్పటి ప్రభుత్వానికి అందజేశారు. దాని అధ్యయనం తర్వాత సుమారు 52 బీసీ కులాకు సంబందించి కార్పోరేషన్లను ఏర్పాటు చేశారు. అనేక మందికి కార్పోరేషన్లకు చైర్మన్లను నియమించారు. అయితే కార్పోటరేషన్లకు నిధులు ఇవ్వక పోవడంతో ఛైర్మన్లు ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయారు.

### అనుబంద సంఘాల పేరుతో బీసీల ఐక్యతకు గోడలు:

స్వాతంత్ర్యం సిద్దించిన దగ్గర నుంచి బీసీలహక్కుల కోసం అనేక మంది పోరాటం చేశారు. ఉమ్మడి ఆంద్రప్రదేశ్‌లో ఆర్ కృష్ణయ్య బీసీ కోసం పోరాటం చేశారు. అదే విధంగా ఇప్పటికీ అనేక మంది నాయకులు పోరాటం చేస్తూనే ఉన్నారు. బీసీలందరు ఏకమై పోరాటం చేయడానికి వీలు లేకుండా పార్టీలు బీసీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా అందరు కలవకుండా గోడలు కడుతున్నారు. ఇటీవల తెలంగాణా లో జరిగిన అన్యాయం ఎవరికీ జరగకూడదు. అధికార మదంతో చిన్న పాప అని కూడా చూడకుండా చంపివేశారు. ఇక్కడ బీసీ లందరు ఏకమే నినదించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని గురజాల నియోజవకవర్గంలో చెర్లగుడిపాడులో బీసీ యువకులు ఇద్దరిని కొట్టి చిత్ర హింసలు పెట్టి కృష్ణా నదిలో నెట్టేశారు. ఈవిషయంలో తెలిసిన ఆ కుల సంఘానికి చెందిన పెద్దలు ఆందోళనకు దిగిన నేపథ్యంలో వారిని అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ విషయంలో వైసిపి, టిడిపి అన్న బేదంతో కొందరు ఆందోళన చేయడానికి ముందుకు రాకపోవడం భాదాకరం. ఈనేపథ్యంలో చట్ట సభలలో బీసీలకు అవకాశం కల్పిస్తే ఏవైన ఇబ్బందులు కలిగినప్పుడు వారు చట్టసభలలో మాట్లేడే అవకాశం ఉంటుంది









# గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు

## కువైట్, సౌదీలలో ఉద్రిక్తత

టెహ్రాన్: గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారంతో ఈ ప్రాంతీయ యుద్ధం రెండో వారంలోకి అడుగుపెట్టింది. కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులే లక్ష్యంగా శత్రు డ్రోన్లు చొరబడ్డాయని ఆ దేశ సైన్యం వెల్లడించింది. వీటిని అడ్డుకునే క్రమంలో పడిన శకలాల వల్ల కొన్ని పౌర నివాసాలకు నష్టం వాటిల్లింది. ముందుజాగ్రత్త చర్యగా కువైట్ నేషనల్ ఆయిల్ కంపెనీ ముడి చమురు ఉత్పత్తిని తగ్గించింది. ఇక సౌదీ అరేబియాలో రాజధాని రియాద్‌లోని దౌత్య కార్యాలయాలు, అమెరికా బలగాలున్న 'ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్' లక్ష్యంగా వచ్చిన 15 డ్రోన్లు, 3 బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేసినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఖతార్‌పై ప్రయోగించిన 12 క్షిపణులను కూడా విజయవంతంగా అడ్డుకున్నారు. శనివారం దుబాయ్ విమానాశ్రయం పరిసరాల్లో గుర్తుతెలియని వస్తువును కూల్చివేయడంతో, విమానాశ్రయాన్ని కాసేపు మూసివేశారు. ఆకాశంలో జరిగిన ఈ ఇంటర్‌సెప్షన్ వల్ల రాలిన శకలాలు తగిలి ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించాడు. ఈ పరిణామాలపై యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ స్పందిస్తూ.. "ప్రస్తుతం ఎమిరేట్స్ యుద్ధంలో ఉంది, దీని నుంచి మనం మరింత బలంగా బయటపడతాం" అని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 221 బాలిస్టిక్ క్షిపణులు, 1300కు పైగా డ్రోన్లను గుర్తించినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ దేశ జ్యుడీషియరీ చీఫ్ మాత్రం శత్రువుల స్థావరాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించడం గమనార్హం. గల్ఫ్ దేశాలకు అమెరికా మిత్రదేశం కావడం, అక్కడ అమెరికా సైనిక స్థావరాలు ఉండటంతో యూఏఈపై ఇరాన్ ఎక్కువగా గురిపెట్టినట్లు తెలుస్తోంది.

## నేపాల్ ఏకైక బిలియనీర్ ఓటమి

ఖాట్మండు: నేపాల్ పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడుతున్నాయి. దేశంలోని ఏకైక బిలియనీర్, ప్రముఖ పారిశ్రామికవేత్త బినోద్ చౌదరి ఈ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. నేపాలీ కాంగ్రెస్ పార్టీ తరఫున నవల్ పరాసి వెస్ట్-1 నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన.. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్‌ఎస్‌పీ) అభ్యర్థి బిక్రమ్ ఖనాల్ చేతిలో ఓడిపోయారు. నేపాల్ ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం, ఆర్‌ఎస్‌పీ అభ్యర్థి బిక్రమ్ ఖనాల్‌కు 45,241 ఓట్లు పోలవగా, బినోద్ చౌదరికి కేవలం 9,502 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో చౌదరి భారీ ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుతం నేపాల్‌లో ఆర్‌ఎస్‌పీ ప్రభంజనం కొనసాగుతోంది. సంప్రదాయ రాజకీయ పార్టీలైన నేపాలీ కాంగ్రెస్, సీపీఎన్ (యూఎంఎల్) పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు ఓడిపోతున్నారు. నేపాలీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గగన్ థాపా, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ పౌడెల్ వంటి ఉద్దండులు కూడా ఈ ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం ఆర్‌ఎస్‌పీ 103 స్థానాల్లో విజయం సాధించి, మరో 21 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మరోవైపు నేపాలీ కాంగ్రెస్ కేవలం 15 స్థానాల్లో గెలిచి, 2 స్థానాల్లో మాత్రమే ముందంజలో ఉంది. కాగా, బినోద్ చౌదరి గత దశాబ్ద కాలంగా ఫోర్బ్స్ జాబితాలో నేపాల్ ఏకైక బిలియనీర్‌గా కొనసాగుతున్నారు. 2026 మార్చి నాటికి ఆయన ఆస్తుల విలువ 2.1 బిలియన్ డాలర్లుగా ఉంది. సీజీ కార్ప్ గ్లోబల్ సంస్థకు అధిపతిగా ఉన్న చౌదరికి.. ప్రసిద్ధ 'వై వై' నూడిల్స్, నబిల్ బ్యాంక్, తాజ్ హోటల్స్ భాగస్వామ్యంతో నడిచే పలు లగ్జరీ హోటళ్ల వ్యాపారాలు ఉన్నాయి. గతంలో 2017, 2022 ఎన్నికల్లో ఎంపీగా ఎన్నికైన చౌదరి.. ఈసారి మాత్రం ఆర్‌ఎస్‌పీ ప్రభంజనంలో సీటు కోల్పోయారు.

## నౌకపై దాడికి ముందే అమెరికా హెచ్చరిక

న్యూఢిల్లీ: శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనాపై దాడికి ముందు అమెరికా హెచ్చరికలు జారీ చేసిందా? అంటే అవుననే అంటున్నారు. గత నెలలో విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు వచ్చిన ఇరాన్ యుద్ధ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా జలాంతర్గామి దాడి చేసి ముంచివేసింది. అయితే దాడికి ముందు నౌకలోని సిబ్బందిని అమెరికా హెచ్చరించినట్లు తెలుస్తోంది. వెంటనే నౌకను వదిలిపెట్టి వెళ్లాలని ఇరాన్ యుద్ధ నౌక కమాండర్‌ను రెండుసార్లు ఆదేశించినట్లు తెలుస్తోంది. జలాంతర్గామి దాడికి కొన్ని నిమిషాల ముందు నౌకలోని ఓ సిబ్బంది తన తండ్రికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. మార్చి 4న జలాంతర్గామి నుంచి హెచ్చరికలు వచ్చాయని, సిబ్బంది ఖాళీ చేసి వెళ్లిపోవాలని సూచన చేశారని తెలుస్తోంది. అయితే యుద్ధ నౌక కమాండర్ మాత్రం అందుకు ససేమీరా అన్నారు. దీనితో సిబ్బందిలోని కొంతమంది కమాండర్‌తో వాదనకు దిగినట్లు తెలుస్తోంది. కొంతమంది కమాండర్ ఆదేశాలను ధిక్కరించి లైఫ్ బోట్ల ద్వారా ప్రాణాలతో బయటపడ్డారని తెలుస్తోంది. అమెరికా జలాంతర్గామి నుంచి హెచ్చరికలు వచ్చాయని తెలిపిన నౌక సిబ్బంది ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది.

# ఇరాన్ వల్లే స్కూల్ బాలికల మృతి



వాషింగ్టన్: ఇరాన్‌లోని ఓ ప్రాథమిక పాఠశాలపై జరిగిన ఘోర బాంబు దాడిలో 160 మంది మరణించిన ఘటనపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ దాడితో అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. శనివారం ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి వెళ్తున్న సమయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం, తాజా పరిణామాలపై ఆయన సుదీర్ఘంగా స్పందించారు. పాఠశాల దాడి గురించి విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "నేను చూసిన సమాచారం, ఆధారాల ప్రకారం అది కచ్చితంగా ఇరాన్ చేసిన పనే. వారి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి చాలా అస్థిరంగా ఉంటాయి. వాటికి లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వం అస్సలు ఉండదు. గురి తప్పి వారి పాఠశాల మీదే పడి ఉండవచ్చు తప్ప, మేము స్కూల్ పిల్లలపై దాడులు చేయం. ఇది పూర్తిగా వారి తప్పిదమే," అని ట్రంప్ స్పష్టం చేశారు. యుద్ధం పురోగతిపై ట్రంప్ పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తాము యుద్ధంలో గొప్ప విజయాలు సాధిస్తున్నామని, ఇరాన్ అనే "దుష్ట సామ్రాజ్యాన్ని" దాదాపు నేలమట్టం చేశామని వ్యాఖ్యానించారు. "వారి నౌకాదళంలోని 44 ఓడలను, వైమానిక దళంలోని ప్రతి విమానాన్ని మేము ధ్వంసం చేశాం. వారి క్షిపణి తయారీ కేంద్రాలపై, డ్రోన్ల నిల్వలపై తీవ్ర దాడులు జరిపాం. ఫలితంగా ఇప్పుడు ఇరాన్ నుంచి వచ్చే దాడులు నామమాత్రంగా మారాయి. యుద్ధం మొదలైన మొదటి రెండు రోజులతో పోలిస్తే, ప్రస్తుతం వారు కేవలం 9 శాతం సామర్థ్యంతోనే పోరాడుతున్నారు. వారి దగ్గరున్న 70 శాతం లాంచర్లు నాశనమయ్యాయి. అవి చాలా ఖరీదైనవి, తిరిగి సమకూర్చుకోవడం వారికి చాలా కష్టం. వారి నాయకత్వం అంతా దాదాపు అంతమైంది," అని అమెరికా విజయాలను ట్రంప్ వివరించారు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందన్న ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ, తాను కాలపరిమితిని అంచనా వేయనని, ఎంత సమయం పడితే అంత కాలం పోరాడుతామని చెప్పారు. ఇరాన్ సైన్యం దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని, వారిపై మరింత తీవ్రంగా విరుచుకుపడాలా వద్దా అనేది ఇంకా నిర్ణయించలేదని అన్నారు. ఈ పర్యటనలో ట్రంప్ వెంట అమెరికా ప్రత్యేక ఎన్వాయ్ స్టీవ్ విట్‌కాఫ్ కూడా ఉన్నారు. ఆయన మాట్లాడుతూ, దౌత్యపరమైన పరిష్కారం సాధ్యమేనని, అయితే అది పూర్తిగా ఇరాన్ చేతుల్లోనే ఉందన్నారు. "గత చర్చల్లో వారు సహకరించలేదు. తమకు యురేనియం శుద్ధి చేసే హక్కు ఉందని, 11 అణుబాంబులకు సరిపడా ఇంధనం తమ వద్ద ఉందని గొప్పలు చెప్పారు. యుద్ధంలో గెలవలేని దాన్ని, చర్చల ద్వారా సాధించలేమని వారికి స్పష్టం చేశాం. కాబట్టి వారి అహంకారం, ధోరణి మారాలి," అని విట్‌కాఫ్ అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలపై క్షిపణి దాడులు చేసింది. అయితే, ఇరాన్ సైనిక పాటవం ఇప్పుడు పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రపంచం నుంచి ఒక పెద్ద "క్యాన్సర్"ను తొలగిస్తున్నామని ట్రంప్ అభివర్ణించారు.

## విమానంలో బీడీ తాగాడు

**ఆకాశ ఎయిర్ విమానంలో నిర్వాకం**

**నిందితుడి వద్ద లైటర్‌ను గుర్తింపు**

న్యూఢిల్లీ: విమాన ప్రయాణాల్లో కఠినమైన భద్రతా నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు ప్రయాణికులు వాటిని అతిక్రమిస్తూనే ఉన్నారు. తాజాగా ఢిల్లీ నుంచి గోవా వెళుతున్న ఆకాశ ఎయిర్ విమానంలో ఓ ప్రయాణికుడు ఏకంగా టాయిలెట్‌లో బీడీ కాల్చి పోలీసులకు దొరికిపోయాడు. ఈ ఘటన శనివారం జరగగా, దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు ఆదివారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిల్లీకి చెందిన ఆశీష్ అనే వ్యక్తి ఆకాశ ఎయిర్ విమానంలో ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం గాల్లో ఉండగా నిందితుడు టాయిలెట్‌లోకి వెళ్లి బీడీ కాల్చాడు. గమనించిన సిబ్బంది తనిఖీ చేయగా, అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే అతని వద్ద లైటర్ కూడా లభించింది. విమానంలో మండే స్వభావం ఉన్న వస్తువులను నిషేధించినా, అతడు లైటర్‌ను ఎలా తీసుకెళ్లాడన్నది ప్రశ్నార్థకంగా మారింది. విమానంలోని లావెటరీలో ప్రయాణికుడు బీడీ కాల్చడం వల్ల తోటి ప్రయాణికులతో పాటు విమాన భద్రతకు, సిబ్బందికి కూడా తీవ్ర ఇబ్బంది కలిగిందని విమానయాన సంస్థ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఫిర్యాదు ఆధారంగా గోవాలోని మోపా ఎయిర్‌పోర్ట్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) మరియు పౌర విమానయాన భద్రత చట్టం కింద ఆశీష్‌పై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విమాన భద్రతకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది.

## ఈ-పాన్ కార్డు డౌన్‌లోడ్ మెయిల్ ఫేక్

**పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం వివరణ**

న్యూఢిల్లీ: ఈ-పాన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని మీకు ఈ-మెయిల్ వచ్చిందా? ఇలాంటి మెయిల్స్ వస్తే అది సైబర్ నేరగాళ్ల పనిగా గ్రహించండి... "మీ ఇ-పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోండి" అని వస్తే అది ఫేక్ మెయిల్‌గా నిర్ధారించుకోవాలని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం తెలిపింది. ఇలాంటి మెయిల్స్ వస్తే వాటికి స్పందించకూడదని సూచించింది. లింకులు, కాల్స్, ఎస్సెమ్మెస్‌లు పంపించి ఆర్థిక వివరాలు, సున్నితమైన సమాచారం అడుగుతారని హెచ్చరించింది. అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎప్పుడూ తప్పుడు సమాచారాన్ని విశ్వసించవద్దని పేర్కొంది. ఏదైనా సందేహం ఉంటే అధికారిక వెబ్‌సైట్‌ను ఆశ్రయించాలని పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖ నుంచి అని వచ్చే మెయిల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యుత్తరం ఇవ్వవద్దని, ఎలాంటి అటాచ్‌మెంట్‌లను తెరువవద్దని ఆదాయపు పన్ను శాఖ సూచించింది. ఫిషింగ్ వెబ్ సైట్‌లకు సంబంధించిన లింకులపై క్లిక్ చేసి బ్యాంకు ఖాతా, క్రెడిట్ కార్డు వివరాలు ఇవ్వవద్దని తెలిపింది.



## నాకు మీ అవసరం లేదు

**ఇది గుర్తు పెట్టుకుంటా**

**బ్రిటన్ ప్రధానిపై ట్రంప్ ఫైర్**

న్యూయార్క్: ఇరాన్‌తో యుద్ధం వేళ, బ్రిటన్ ప్రధానమంత్రి తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమాసియాకు విమాన వాహక నౌకలను పంపించే విషయంపై యూకే ప్రభుత్వం ఇంకా తేల్చుకోకపోవడంపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. యుద్ధం గెలిచిన తర్వాత తమతో కలిసే వ్యక్తులు అవసరం లేదని వ్యాఖ్యానించారు. యుద్ధంలో గెలిచాక మీ విమాన వాహక నౌకలను మోహరించాల్సిన అవసరం లేదని యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌పై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా స్టార్మర్‌పై విమర్శలు గుప్పించారు. బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ 'హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్' విమాన వాహన నౌకను సిద్ధం చేస్తున్నట్లు తెలిపింది. రెండు విమాన వాహక నౌకలలో ఒకదానిని సిద్ధంగా ఉంచామని, అయితే పశ్చిమాసియాకు తరలించే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని బ్రిటన్‌కు చెందిన ఒక అధికారి మీడియాతో మాట్లాడుతు తెలిపారు. ఈ వ్యాఖ్యలపై ట్రంప్ స్పందించారు. ఒకప్పుడు యూకే తమకు మిత్రదేశమని పేర్కొన్నారు. పశ్చిమాసియాకు రెండు విమాన వాహక నౌకలను తరలించే విషయంపై వారు తీవ్రంగా ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. అమెరికా బలగాలకు ఇప్పుడు వాటి అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ చర్యను తాము ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని స్టార్మర్‌కు హెచ్చరిక జారీ చేశారు. ఇజ్రాయెల్‌తో కలిసి అమెరికా చేస్తున్న యుద్ధంలో తమ బలగాలు ప్రత్యక్షంగా పాల్గొనబోవని బ్రిటన్ ప్రధాని స్పష్టం చేశారు. అయితే తమ సైనిక స్థావరాలను ఆత్మరక్షణ కోసం ఉపయోగించుకునేందుకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు అనుమతిస్తున్నట్లు స్టార్మర్ వెల్లడించారు. స్టార్మర్ ఈ చర్యతో తాను సంతృప్తిగా లేనని ట్రంప్ అన్నారు.



## జేడీయూలో చేరిన నితీశ్ తనయుడు

పాట్నా: బీహార్ రాజకీయాల్లో ఆదివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆదివారం మధ్యాహ్నం పట్నాలోని జేడీయూ కేంద్ర కార్యాలయంలో ఆయన అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి లలన్ సింగ్, మంత్రులు విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు ఉమేశ్ సింగ్ కుష్వాహ తదితర సీనియర్ నేతలు హాజరయ్యారు. పార్టీలో చేరిన సందర్భంగా సంజయ్ కుమార్ ఝా.. నిశాంత్‌కు పార్టీ టోపీ, జ్ఞాపికను అందించగా, కేంద్ర మంత్రి లలన్ సింగ్ సంప్రదాయ తలపాగా చుట్టి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం సీనియర్ నేతల కాళ్లకు నమస్కరించి నిశాంత్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... తన తండ్రి మార్గదర్శకత్వంలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు. "ఈరోజు నేను పార్టీలో చేరడానికి వచ్చాను. మా నాన్న రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది ఆయన నిర్ణయం. ఆయన సూచనల మేరకు బీహార్ కోసం మేం పనిచేస్తాం" అని పేర్కొన్నారు. నితీశ్ కుమార్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళతానని చెప్పారు. కార్యకర్తలు పార్టీపై ఇదే ఉత్సాహం, నమ్మకం కొనసాగించాలని కోరారు. కాగా, నిశాంత్ కుమార్ త్వరలోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మమేకమవుతారని జేడీయూ ఎమ్మెల్సీ నీరజ్ కుమార్ తెలిపారు. చంపారన్ ప్రాంతం నుంచి ఆయన తన రాజకీయ యాత్రను ప్రారంభించే అవకాశముందని పార్టీ వర్గాల సమాచారం. గతంలో నితీశ్ కుమార్ కూడా తన రాజకీయ యాత్రలను అక్కడి నుంచే మొదలుపెట్టేవారు. రాబోయే రోజుల్లో పార్టీ సంస్థాగత బలోపేతంలో నిశాంత్ కీలక పాత్ర పోషిస్తారని, పార్టీ అప్పగించే ఏ బాధ్యతనైనా చిత్తశుద్ధితో నిర్వహిస్తారని జేడీయూ వర్గాలు భావిస్తున్నాయి.



## భారత్-చైనా దోస్తుల్లా ఉండాలి

**చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ**

బీజింగ్: భారత్, చైనా దేశాలు ఒకరికొకరు ముప్పు అని భావించకుండా అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలని చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ అన్నారు. ఈ రెండు దేశాలు పరస్పరం ప్రత్యర్థుల్లా కాకుండా భాగస్వాములుగా ఉండాలని అన్నారు. వార్షిక మీడియా సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలను మెరుగుపరుచుకునే అంశంలో ఇరుదేశాలు కట్టుబడి ఉండాలని అన్నారు. పొరుగు దేశాలుగా, గ్లోబల్ సౌత్ సభ్యులుగా భారత్, చైనా దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. పరస్పర విశ్వాసం, సహకారం అనేవి రెండు దేశాల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. విభజనవాదం, ఘర్షణలు అభివృద్ధిని దెబ్బతీస్తాయని సూచించారు. రెండేళ్ల క్రితం కజాన్ వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల సమావేశం అనంతరం భారత్, చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైందని అన్నారు. గత ఏడాది తియాంజిన్‌లో మోదీ, జిన్‌పింగ్ మరోసారి భేటీ అయ్యారని, ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరిచాయని అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకోవడం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటం వంటివి ఇరుదేశాలకూ ప్రయోజనం చేకూర్చాయని అన్నారు. ఇరు దేశాలు సత్సంబంధాలు, స్నేహాన్ని కాపాడుకోవాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వం కొనసాగాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.

## బెంగాల్ గవర్నర్‌గా 12 సెంచరీలు చేశా: ఆనందబోస్

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా 1200 రోజులు సేవలందించానని, క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే 12 సెంచరీలు చేశానని గవర్నర్ పదవికి రాజీనామా చేసిన ఆనందబోస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన ఆకస్మికంగా రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. రాజీనామా వ్యవహారంపై ఆయన స్పందిస్తూ, అన్నీ ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. రాజీనామాకు గల కారణాలను సరైన సమయం వచ్చే వరకు గోప్యంగా ఉంటాయని అన్నారు. కోల్‌కతా విమానాశ్రయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు తిరిగి బెంగాల్‌కు వస్తానని తెలిపారు. ప్రవేశం ఉన్నచోట నిష్క్రమణ కూడా ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్య చేశారు. 1200 రోజులు గవర్నర్‌గా సేవలు అందించడం తనకు చాలునని అన్నారు. నిష్క్రమించడానికి ఇది సరైన సమయమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన చేదుఘటనపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, రాష్ట్రపతి ఎంతో అనుభవజ్ఞురాలని, గౌరవప్రదమైన వ్యక్తి అన్నారు. ఆమె అలా మాట్లాడటానికి కారణాలు ఏమైనా ఉండవచ్చని అన్నారు. రాష్ట్రపతి చేసిన కామెంట్లపై తాను ఎలాంటి వ్యాఖ్య చేయబోనని అన్నారు. కేరళకు చెందిన ఆనందబోస్ తన రాజీనామాకు వారం రోజుల ముందు తన ఓటు హక్కును బెంగాల్‌కు మార్చుకున్నారని తెలుస్తోంది.

## ట్రంప్‌ను వదలం: అలీ లారిజాని

టెహ్రాన్: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి డాక్టర్ అలీ లారిజాని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఖమేనీపై జరిగిన దాడికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుడైన లారిజాని.. సోషల్ మీడియా వేదికగా అమెరికా తీరుపై నిప్పులు చెరిగారు. ఎక్స్ వేదికగా స్పందించిన లారిజాని.. ట్రంప్‌ను తాము వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడుల్లో తమ నాయకుడితో పాటు అనేక మంది సామాన్య పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారని, ఇది సాధారణ విషయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు అమెరికా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు. మరోవైపు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో అనేక మంది అమెరికా సైనికులను తాము బంధించి జైళ్లలో ఉంచామని లారిజాని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం ఆరుగురు సైనికులే చనిపోయారంటూ ట్రంప్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవానికి మృతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని ఆరోపించారు. భవిష్యత్తులో కల్పిత ప్రమాదాల పేరుతో ఈ మరణాలను అమెరికా బయటపెట్టే అవకాశం ఉందన్నారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను బందీగా తీసుకెళ్లినట్లే, ఇరాన్‌లో కూడా యుద్ధాన్ని త్వరగా ముగించాలని అమెరికా భావించిందని, కానీ వారి ప్లాన్ బెడిసికొట్టిందని లారిజాని స్థానిక మీడియాతో పేర్కొన్నారు.

# రాత్రిపూట సరిగ్గా నిద్ర పట్టడం లేదా వీటిని తింటే మేలు చేస్తాయి



ప్రస్తుత కాలంలో సహజంగా నిద్రపోవడం చాలా కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. ఒత్తిడి, ఫోన్ లను ఎక్కువగా ఉపయోగించడం, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారని చెప్పవచ్చు. అయితే వీటితో పాటు మధ్యాహ్నం తీసుకునే ఆహారం కూడా రాత్రిపూట నిద్రపై ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. మధ్యాహ్నం సమయంలో కొన్ని ఆహారాలను సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల శరీరం సహజ నిద్రా విధానాలకు ఇవి మద్దతు ఇస్తాయని వైద్యులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని వారు తెలియజేస్తున్నారు. రాత్రి నిద్రకు సహాయం చేసే కొన్ని రకాల సూపర్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## బాదంపప్పు, అరటి పండ్లు..

గాఢ నిద్ర కోసం తీసుకోదగిన వాటిల్లో బాదంపప్పు ఒకటి. దీనిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది మెరుగైన నిద్రకు, విశ్రాంతికి తోడ్పడే ఖనిజం. సాయంత్రం 5 నుండి 7 గంటల సమయంలో నానబెట్టి తొక్క తీసిన బాదంపప్పును తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో మేల్కొనడం తగ్గడంతో పాటు నాణ్యమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. అరటిపండ్లు కూడా నిద్రపోవడానికి సహాయం చేస్తాయని చెప్పవచ్చు. అరటిపండ్లల్లో పొటాషియం, మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు కలిసి ఉంటాయి. అరటిపండును తీసుకోవడం వల్ల నిద్ర చక్రాలను నియంత్రించే మెలటోనిన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. భోజనం తరువాత లేదా రాత్రి భోజనం తరువాత అరటిపండును తీసుకోవడం వల్ల తగినంత విశ్రాంతిని పొందవచ్చు. ఇక నిద్రపోయే ముందు గోరు వెచ్చని పాలల్లో పసుపు కలిపి తీసుకోవడం వల్ల సహజంగా ప్రశాంతమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. ఇందులో చిటికెడు జాజికాయ పొడిని కలిపి తీసుకోవడం వల్ల తక్కువ నిద్ర ఉన్న వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

## చెర్రీలు..

అదే విధంగా నిద్రకు ఉపయోగపడే మరో ఆహారం చెర్రీలు. ఇవి శరీరాన్ని చల్లబరిచే శక్తిని కలిగి ఉంటాయి. నిద్రకు భంగం కలిగించే అసమతుల్యతలను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. వీటిని తీసుకోవడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. సాయంత్రం సమయంలో తాజా చెర్రీపండ్లను తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో సహజంగా నిద్ర వస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇటువంటి ఆహారాలను తీసుకుంటూనే జీవనశైలిలో మార్పులు కూడా చేసుకోవాలి. రాత్రిపూట స్క్రీన్ వాడకాన్ని తగ్గించడం, కెఫిన్ ను తక్కువగా తీసుకోవడం, రాత్రి సమయంలో ఆలస్యంగా భారీ భోజనాలు చేయడాన్ని తగ్గించడం, ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం వంటి వాటిని పాటించడం వల్ల సహజంగా నిద్రను సొంతం చేసుకోవచ్చు. అలాగే ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొవడం వంటి వాటిని అలవాటు చేసుకోవాలి. ఇలా తగిన ఆహారాన్ని తీసుకుంటూ, చక్కటి జీవనశైలిని పాటించడం వల్ల నిద్ర సమస్యల నుండి సహజంగా బయటపడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.



# ఇయర్‌ఫోన్స్ లేదా ఇయర్‌బడ్స్‌ను ఎక్కువ సమయం పాటు వాడితే ఏమవుతుంది

## ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

ప్రస్తుత కాలంలో ఇయర్ ఫోన్స్ ను ఉపయోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఇయర్ ఫోన్స్ ను ఉపయోగిస్తున్నారు. ప్రయాణం చేసేటప్పుడు, ఇంట్లో ఖాళీగా కూర్చునప్పుడు, అలాగే తమ పని చేసుకుంటూనే కొందరూ ఇయర్ ఫోన్స్ ను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే చాలా మంది చుట్టూ ఉన్న శబ్దాన్ని తగ్గించి తమ పనిపై దృష్టి పెట్టడానికి ఇయర్ ఫోన్స్ ను ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని వాడడం వల్ల పనితీరు కొంత వరకు మెరుగుపడుతుందని చెప్పవచ్చు. అయితే ఇయర్ ఫోన్స్ ను ఎక్కువ సమయం లేదా ఎక్కువ శబ్దంతో ఉపయోగించడం వల్ల కొన్ని అనారోగ్య పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆడియోలజీ పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఎక్కువ సమయం ఇయర్ ఫోన్స్ ను వాడడం వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వినికిడి శక్తి తగ్గే ప్రమాదం..

85 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దంతో ఎక్కువ సమయం వినడం వల్ల వినికిడి శక్తి తగ్గే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇది చెవిలోని నాడులను శాశ్వతంగా దెబ్బతీయవచ్చు. ఇయర్ ఫోన్స్ ను ఎక్కువగా వాడే యువతలో ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇయర్ ఫోన్స్ ను ఎక్కువ సమయం వాడడం వల్ల చెవిలో నిరంతరం లాగుతున్నట్టు, మోగుతున్నట్టు లేదా ఏదో తెలియని శబ్దం వినబడినట్టు ఉంటుంది. అలాగే చాలా సమయం ఆడియో వినడం వల్ల చెవులు, మెదడు అలసిపోతాయి. దీని వల్ల మాటలు గుర్తించడం కష్టమవుతుంది. దృష్టి కూడా తగ్గుతుంది. ఇయర్ ఫోన్స్ ను ఎక్కువ సమయం వాడడం వల్ల బయట శబ్దాలు వినిపించకపోవడంతో పాటు చుట్టూ జరుగుతున్న విషయాలను మెదడు గమనించే సామర్థ్యం తగ్గుతుంది. అలాగే ప్రయాణం చేసేటప్పుడు ఇయర్ ఫోన్స్ ను వాడడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. 2025 లో జరిగిన కొన్ని పరిశోధనల ప్రకారం రోజుకు 2 గంటలకు పైగా ఇయర్ ఫోన్స్ వాడే వారిలో జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కనుక ఇయర్ ఫోన్స్ ను ఎక్కువగా వాడే వారు జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం.

## సరైన విధంగా ఉపయోగించాలి..

అలాగే వైద్యులు ఇయర్ ఫోన్స్ ను వాడే కొన్ని సురక్షితమైన మార్గాలను కూడా తెలియజేస్తున్నారు. చెవిలో నేరుగా శబ్దాన్ని పంపే ఇయర్‌బడ్ ల కంటే ఓవర్ ద ఇయర్ లేదా నాయిస్ క్యాన్సలింగ్ హెడ్‌ఫోన్స్ ను వాడడం మంచిది. ఇవి బయట శబ్దాన్ని తగ్గిస్తాయి కాబట్టి తక్కువ శబ్దంతో వినవచ్చు. ట్రాఫిక్ లేదా ఎక్కువ శబ్దాలు వచ్చే ప్రదేశం లో వాల్యూమ్ పెంచి వినాల్సి వస్తుంది. దీని వల్ల వినికిడి శక్తి దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనుక అలాంటి సమయంలో కొద్దిగా విరామం తీసుకోవడం మంచిది. ఎలాంటి వినికిడి సమస్యలు లేకపోయినా అప్పుడప్పుడు వినికిడికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి. దీని వల్ల చిన్న సమస్యలను కూడా ముందుగానే గుర్తించవచ్చు. ఇయర్ ఫోన్స్ పనిపై దృష్టి పెట్టడానికి మంచి సాధనంగా పని చేసినప్పటికి వీటిని సరైన విధంగా ఉపయోగించడం కూడా చాలా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. తక్కువ శబ్దాలతో వినడం, విరామం తీసుకుంటూ వినడం, ఎక్కువ సమయం వినడాన్ని తగ్గించడం వంటివి చేయడం వల్ల ఇయర్ ఫోన్స్ ఉపయోగం హానిని కలిగించకుండా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# ఈ చిన్న టెస్టు చేస్తే మీరు కొన్న బెల్లంలో కల్తీ జరిగిందా, లేదా సులభంగా తెలుసుకోవచ్చు..!

చాలా మంది ఇండ్లల్లో ఎక్కువగా ఉపయోగించే పదార్థాల్లో బెల్లం కూడా ఒకటి. తీపి పదార్థాల తయారీలో, ఆయుర్వేద పానీయాల తయారీలో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. బెల్లాన్ని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చాలా మంది చక్కెరకు బదులుగా బెల్లాన్ని ఉపయోగిస్తూ ఉంటారు. దీంతో దీని వాడకం ఎక్కువయ్యిందని చెప్పవచ్చు. బెల్లం వాడకం ఎక్కువవడం వల్ల బెల్లం కల్తీ సమస్య కూడా పెరుగుతోంది. బెల్లం తయారీలో చక్కెర పొడి, చాక్ పొడి, బేకింగ్ సోడా వంటి వాటిని ఉపయోగిస్తున్నారు. దీని వల్ల బెల్లం మంచి రంగులో కనిపించడంతో పాటు మృదువుగా, బరువుగా ఉంటుంది.



## టెస్టు ఇలా చేయాలి..

బేకింగ్ సోడా వంటి పదార్థాలు వెంటనే బయటకు కనిపించకపోయినా బెల్లం నాణ్యత, సహజ గుణాలు తగ్గిపోతాయి. ఇటువంటి కల్తీ బెల్లాన్ని వాడడం వల్ల జీర్ణక్రియపై చెడు ప్రభావం ఉంటుంది. పోషక విలువలు తగ్గుతాయి. బెల్లం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తగ్గుతాయి. అయితే ఒక చిన్న ఇంటి పరీక్షను ఉపయోగించి బెల్లం నాణ్యతను, బెల్లంలో బేకింగ్ సోడా ఉందా లేదా అనే విషయాన్ని సులభంగా తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష చేయడానికి గాను ముందుగా కొద్దిగా బెల్లాన్ని తీసుకుని మెత్తగా చేయాలి. దాదాపు పావు టీ స్పూన్ బెల్లాన్ని ఒక చిన్న గ్లాస్ లో తీసుకోవాలి. తరువాత ఇందులో 3 ఎమ్ఎల్ హైడ్రోక్లోరిక్ యాసిడ్ వేయాలి. తరువాత జరిగే ప్రతిచర్యను గమనించాలి. బుడగలు రాకపోతే బెల్లం స్వచ్ఛమైనది అని అర్థం. ఒకవేళ బుడగలు వస్తే బెల్లం కల్తీది అని అర్థం.

## FSSAI లైసెన్స్ నంబర్ ముఖ్యం..

బెల్లంలో సోడియం బైకార్బోనేట్( బేకింగ్ సోడా) ఉంటే అది హైడ్రోక్లోరిక్ యాసిడ్ తో కలిసి ప్రతిచర్యగా కార్బన్ డై యాక్సైడ్ ను విడుదల చేస్తుంది. ఈ గ్యాస్ కారణంగా బుడగలు ఏర్పడతాయి. ఇది బెల్లం కల్తీని తెలియజేస్తుంది. ఈ చిన్న పరీక్ష ద్వారా బెల్లం నాణ్యతను తెలుసుకోవచ్చు. కల్తీ బెల్లాన్ని వాడడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కనుక బెల్లం కొనే ముందు కొన్ని సూచనలను పాటించాలి. బెల్లం ప్యాకెట్ పై FSSAI లైసెన్స్ నంబర్ ఉందో లేదో చూసుకోవాలి. చాలా ప్రకాశవంతంగా, మెరిసే బెల్లాన్ని కొనకూడదు. నమ్మకమైన బ్రాండ్స్ లేదా విక్రేతల ద్వారా వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి. కొద్దిగా గోధుమరంగు లేదా గాఢ రంగు బెల్లం తీసుకోవడం మంచిది. అలాగే తక్కువ ధరకు లభిస్తుంది కదా అని బెల్లాన్ని కొనకూడదు. తక్కువ ధరకు లభించే బెల్లాన్ని జాగ్రత్తగా చూసి కొనాలి. ఇక బెల్లంలో కల్తీ ఉందని అనిపిస్తే FSSAI ఆన్‌లైన్ కంప్లైంట్ పోర్టల్ ద్వారా, FSSAI మొబైల్ యాప్ ద్వారా లేదా స్థానిక ఫుడ్ సేఫ్టీ విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు. కల్తీ ఉన్న బెల్లాన్ని కొనుగోలు చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి బదులుగా అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. కనుక బెల్లం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించడం చాలా అవసరం.



# తాటి ముంజలను తింటున్నారా..?

**ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!**

వేసవికాలం అనగానే ముందుగా అందరికీ గుర్తుకు వచ్చేవి మామిడిపండ్లు. అందరూ వీటిని తినడానికి ఎక్కువగా మక్కువ చూపుతారు. కానీ అదే సమయంలో రోడ్ల పక్కన బండ్లపై లభించే ఇతర పండ్లల్లో ఐస్ ఆపిల్ ఒకటి. వీటిని తెలుగులో ముంజలు, తాటి పండ్లు అని అంటారు. వేసవి కాలంలో లభించే ఈ ముంజలు శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంతోపాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ముంజలు తాటిచెట్టు నుండి లభ్యమవుతాయి. ముంజలు పెద్ద కొబ్బరికాయలా కనిపిస్తాయి. బయట గట్టిగా నలుపు రంగు తొక్క కలిగి ఉంటాయి. ముంజల లోపల తెల్లని రంగులో గుజ్జు ఉంటుంది. ఇవి నీటి శాతం ఎక్కువగా కలిగి లిచి పండు కంటే మృదువుగా ఉంటాయి. ముంజలు తాజా కొబ్బరి నీటి రుచిని కలిగి తక్కువ గాఢంగా ఉంటాయి. వేసవిలో వచ్చే వడదెబ్బ, డీహైడ్రేషన్ నుండి బయటపడడానికి వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇవి ఎక్కువ కాలం లభించవు. మార్చి నుండి జూన్ వరకు మాత్రమే లభిస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండడం వల్ల త్వరగా పాడవుతాయి. కనుక వీటిని ఎక్కువగా దూర ప్రాంతాలకు తరలించరు. రోడ్ల పక్కన ఎక్కువగా అమ్ముతూ ఉంటారు.

## అనేక పోషకాలు..

ఇక వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని చెప్పవచ్చు. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కనుక శరీరానికి అవసరమైన నీటిని అందించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. వీటిలో సహజ చక్కెరలు ఉంటాయి కనుక ముంజలను తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. ముంజల్లో ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఎ, సి, ఇ, కె లతో పాటు ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఆయుర్వేదంలో తాటిపండును శరీర ఉష్ణాన్ని తగ్గించే పండుగా పేర్కొంటారు. వీటిని తీసుకోవడం వల్ల ఆమ్లత్వం, హీట్ రాషెస్, డీహైడ్రేషన్ వల్ల కలిగే తలనొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి కనుక వేసవిలో తేలికపాటి స్నాక్స్ గా వీటిని తీసుకోవచ్చు.

## వెంటనే తినేయాలి..

అలాగే ముంజలను కొన్న రోజే తినడం మంచిది. ముంజలపై ఉండే సన్నని తొక్కను తీసేసి తినాలి. కొందరు వీటిపై బ్లాక్ సాల్ట్ వేసి తీసుకుంటారు. ఫ్రిజ్ లో ఉంచి చల్లగా అయిన తరువాత కూడా వీటిని తీసుకోవచ్చు. అలాగే వేసవికాలంలో ముంజలతో చల్లటి డెజర్ట్స్ కూడా తయారు చేసి తీసుకోవచ్చు. ఎల్లప్పుడూ తాజాగా, మృదువైన ముంజలను చూసి కొనుగోలు చేయాలి. చాలా గట్టిగా ఉన్న ముంజలు ఎక్కువగా పండిపోయే అవకాశం ఉంది. అలాగే వీటిని కొనుగోలు చేసిన వెంటనే తినడం మంచిది. ఫ్రిజ్ లో కూడా ఇవి ఎక్కువ కాలం నిల్వ ఉండవు. ఫ్రిజ్ లో ఉంచడం వల్ల కేవలం ఒకటి నుండి రెండు రోజులు మాత్రమే ఇవి నిల్వ ఉండే అవకాశం ఉంది. ఈ విధంగా వేసవిలో లభించే ఈ ముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, వేసవిలో మామిడిపండ్లతో పాటు వీటిని కూడా తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.




# ధనాధన్..

## పొట్టి కప్ విజేతగా టీమిండియా

# తీన్ ధమాకా



### ముచ్చటగా మూడో కప్ గెలుపు.. సూర్య సేన ఆల్ రౌండ్ ప్రతిభ

### ఫైనల్‌లో కివీస్‌పై భారీ విజయం.. రాణించిన అభిషేక్, సంజూ, ఇషాన్, బుమ్రా, అక్షర్

చాంపియన్స్.. టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టుకు హృదయపూర్వక అభినందనలు. ఈ గెలుపు జట్టు అద్భుతమైన నైపుణ్యాలు, దృఢ సంకల్పం, టీమ్ వర్క్‌కు నిదర్శనం

- ప్రధాని మోదీ

చాంపియన్స్! అహ్మదాబాద్‌లో టీమిండియాకు ఇది అద్భుత విజయం. టోర్నమెంట్ ఆసాంతం మనవాళ్ళు ఎక్స్‌ప్లోజివ్ క్రికెట్ ఆడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ పోరాడి మళ్లీ వరల్డ్ చాంపియన్లుగా నిలిచిన తీరు అద్భుతం

- విరాట్ కోహ్లీ

టీ20 ఫార్మాట్‌లో వరుసగా రెండుసార్లు కప్పు గెలిచిన ఘనత భారత్‌కే దక్కుతుంది. కివీస్ బౌలర్లతో పోలిస్తే మన బౌలర్లు స్లోయర్, షార్ట్ పిచ్ బంతులను తెలివిగా విసిరారు. ఇక్కడి బౌండరీ కొలతలకు తగ్గట్టుగా లెంగ్త్స్ మార్చడం వల్లే విజయం సాధ్యమైంది

- సచిన్ టెండూల్కర్

### శాంసన్, అభిషేక్ ఊచకోత

ఫైనల్లో భారత టాపార్డర్ ఊచకోతకు న్యూజిలాండ్ బౌలర్లు బలైపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ(52) ఫామ్ అందుకుంటూ అర్ధ శతకం బాదేయగా.. హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో సంజూ శాంసన్(89) చెలరేగిపోయాడు. వీరిద్దరి మెరుపులతో కుదేలైన కివీస్ బౌలర్లను ఇషాన్ కిషన్(54) తుఫాన్ ఇన్నింగ్స్‌తో భయపెట్టాడు. జేమ్స్ నీషమ్(3-46) ఒకే ఓవర్లో మూడు వికెట్లతో కాస్త స్కోర్ తగ్గినా.. ఆఖర్లో శివం దూబే(26 నాటౌట్) మెరుపులతో భారత్ నిర్ణీత ఓవర్లలో 255 పరుగులతో కివీస్‌కు రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించింది.

అభిషేక్ ఒక సిక్స్.. సంజూ ఒక సిక్స్.. అభిషేక్ ఒక ఫోర్.. సంజూ ఒక ఫోర్.. అభిషేక్ రెండు సిక్సులు.. సంజూ రెండు సిక్సులు.. మీరేనా? నేనేం తక్కువా అని ఇ'షాన్'దార్ బ్యాటింగ్.. నా విలువేంటో చూపిస్తానని శివాలెత్తిన శివం దుబే.. అక్షర్ పటేల్ వికెట్ల వేట.. బుమ్రా బూమ్ బూమ్ బౌలింగ్.. పవర్ హౌజ్ ఫీల్డింగ్.. ఇలా అన్ని రంగాల్లో పైచేయి సాధించి కప్పు చేతబట్టింది.. డిఫెండింగ్ చాంపియన్. మువ్వన్నెల జెండా మెరిసేలా, యావత్ భారతావని మురిసేలా.. అభిమాన లోకం గర్వించేలా.. వరుసగా రెండో కప్‌ను కైవసం చేసుకుంది టీమిండియా.

డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు చరిత్ర సృష్టించింది. స్వదేశంలో సంపూర్ణ ఆధిపత్యంతో రికార్డు స్థాయిలో మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో అసలైన ఆటతో న్యూజిలాండ్‌ను చిత్తుగా ఓడించింది టీమిండియా. ఓపెనర్లు సంజూ శాంసన్(89), అభిషేక్ శర్మ(52), ఇషాన్ కిషన్(54)ల మెరుపులతో ప్రత్యర్థిని సగం దెబ్బతీసిన సూర్యకుమార్ యాదవ్ సేన.. బుమ్రా(4-15), అక్షర్ పటేల్(3-27) సంచలన బౌలింగ్‌తో పడగొట్టింది. పరుగు విజయంతో పొట్టి కప్‌లో మరే ఆతిథ్య జట్టుకు సాధ్యపడని విధంగా ప్రపంచకప్‌ను పట్టేసింది. ఈ విక్టరీతో కివీస్ ఫోబియాను.. నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్ భయాన్ని భారత్ అధిగమించింది. స్వదేశంలో టీ20 ప్రపంచకప్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన భారత్ ఛాంపియన్‌గా మురిసిపోయింది. లీగ్ దశను అజేయంగా ముగించి.. సూపర్ 8 తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. సంజూ శాంసన్(89) మెరుపులతో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన సూర్యకుమార్ యాదవ్ సేన ఫైనల్లోనూ పంజా విసిరింది. 255 పరుగులతో న్యూజిలాండ్‌ను భయపెట్టిన భారత జట్టు.. బౌలింగ్‌లోనూ ఇరగదీసింది. బుమ్రా(4-15), అక్షర్ పటేల్() విజృంభణతో ఆరంభం నుంచి వికెట్లు కోల్పోయిన కివీస్ ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అభిషేక్ శర్మ ఓవర్లో చివరి వికెట్‌గా వెనుదిరగగా.. టీమిండియా మూడోసారి టీ20 ఛాంపియన్‌గా నిలిచింది.



### అక్షర్ మ్యాజిక్



ప్రపంచకప్ ఫైనల్లో భారత్ నిర్దేశించిన రికార్డు ఛేదనలోన్యూజిలాండ్ తడబమడింది. పవర్ ప్లేలోనే బంతి అందుకున్న అక్షర్ పటేల్(2-18) తొ ఓవర్లోనే డేంజరస్ ఫిన్ అలెన్(9)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాతి ఓవర్లో.. సిక్సర్ బాదిన గ్లెన్ ఫిలిప్స్(5)ను క్లీన్‌బౌల్డ్ చేసి కివీస్‌కు మరో షాకిచ్చాడీ ఆల్‌రౌండర్. అంతకుముందు ఓవర్లో బుమ్రా ఫైనల్ లెగ్ దిశలో బంతిని గాల్లోకి లేపిన రచిన్ రవీంద్ర(1)ను ఇషాన్ డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు. పవర్ ప్లేలోనే మూడు బిగ్ వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్‌ను ఓపెనర్ టిమ్ సీఫర్ట్(52), మార్క్ చాప్‌మన్(3)లు ఆదుకోవాలనుకున్నా సాధ్యపడలే. వరుణ్ చక్రవర్తి ఓవర్లో సీఫర్ట్‌ను ఇషాన్ బౌండరీ క్యాచ్‌తో డగౌట్ చేర్చగా.. పాండ్యా ఓవర్లో బంతిని వికెట్ల మీదకు ఆడుకున్న చాప్‌మన్ వెనుదిరిగాడు. అంతే.. 72కే సగం వికెట్లు పడడంతో కివీస్ ఓటమి అంచున నిలిచింది. ఆ దశలో కెప్టెన్ మిచెల్ శాంట్నర్(43), డారిల్ మిచెల్(17 ) పరుగుల అంతరం తగ్గించేందుకు పోరాడారు. జేమ్స్ నీషమ్(8)ను స్లో యార్కర్‌తో బుమ్రా బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే మ్యాట్ హెన్రీ(0)ని బౌల్డ్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. కానీ.. ఫెర్గూసన్ సింగిల్ తీశాడు. కాసేపటికే అభిషేక్ ఓవర్లో జాకబ్ డఫ్ఫీ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో 96 పరుగుల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది.

### ధోనీ, రోహిత్ లకు విశిష్ట గౌరవం

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్‌కు ముందు అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. భారత క్రికెట్ దిగ్గజాలు ఎంఎస్ ధోని, రోహిత్ శర్మ కలిసి మెరిసిపోతున్న వరల్డ్ కప్ ట్రోఫీని మైదానంలోకి తీసుకువచ్చారు. 2007లో ధోని, 2024లో రోహిత్ భారత్‌కు కప్పు అందించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు ఛాంపియన్ కెప్టెన్లు కప్పుతో రాగానే స్టేడియం మొత్తం ప్రేక్షకుల కేరింతలతో దద్దరిల్లింది. ఐసీసీ ఛైర్మన్ జే షా, జియోస్టార్ వైస్ ఛైర్మన్ ఉదయ్ శంకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ముగింపు వేడుకల్లో గందరగోళం

**రికీ మార్టిన్ ప్రదర్శనలో ఆడియో ఇబ్బంది**

అహ్మదాబాద్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ ముగింపు వేడుకలో తీవ్రమైన సాంకేతిక లోపం చోటుచేసుకుంది. ప్రపంచ ప్రఖ్యాత పాప్ స్టార్ రికీ మార్టిన్ ప్రదర్శనను అధికారిక బ్రాడ్‌కాస్టర్లు ప్రసారం చేసిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆడియో నాణ్యత అత్యంత దారుణంగా ఉండటంతో టీవీ, డిజిటల్ మాధ్యమాల్లో వీక్షించిన కోట్లాది మంది అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఫైనల్ అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలో రికీ మార్టిన్ తన ఎనర్జిటిక్ ప్రదర్శనతో అలరించారు. అయితే, స్టార్ స్పోర్ట్స్, జియోస్టార్ వంటి అధికారిక బ్రాడ్‌కాస్టర్ల ఫీడ్‌లో ఆయన గొంతు అస్పష్టంగా, సంగీతం సింక్‌లో లేకుండా వినిపించింది. స్టేడియంలో ప్రత్యక్షంగా చూసిన వారికి ఆడియో అనుభవం అద్భుతంగా ఉన్నప్పటికీ, బ్రాడ్‌కాస్ట్ సౌండ్ మిక్సింగ్‌లో వైఫల్యం స్పష్టంగా కనిపించింది. ఈ ఘటనపై సోషల్ మీడియాలో, ముఖ్యంగా 'ఎక్స్'లో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఈవెంట్‌లో ఇంతటి అన్‌ప్రొఫెషనల్ వైఖరి ఏంటని బ్రాడ్‌కాస్టర్లను నిలదీస్తున్నారు. ఇది 'పెద్ద అవమానం' అంటూ బీసీసీఐ, ఐసీసీలను ట్యాగ్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నీ ఫైనల్ వేడుకలో రిక్కీ మార్టిన్‌తో పాటు సుఖబీర్, ఫల్గుణి పాఠక్ కూడా ప్రదర్శన ఇచ్చారు.

## అమ్మాయిలు ఘోర ఓటమి

**ఆసీస్‌తో ఏకైక పింక్ బాల్ టెస్టు**

**ఆసీస్ చేతిలో 10 వికెట్ల తేడాతో ఓటమి**

పెర్త్ లోని వాకా (డబ్ల్యూఏసీఏ) మైదానం వేదికగా జరిగిన ఏకైక పింక్ బాల్ టెస్టులో భారత మహిళల జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆదివారం మూడో రోజు ఆటలో ఆస్ట్రేలియా జట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో దిగ్గజ ప్లేయర్ అలిస్సా హీలీకి ఆస్ట్రేలియా ఘనంగా వీడ్కోలు పలికినట్లయింది. హీలీకి బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినప్పటికీ, ఆమె విజయంతో తన అంతర్జాతీయ కెరీర్‌ను ముగించింది. తాజా టెస్టు విజయంతో మల్టీ ఫార్మాట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. భారత్ ఈ పర్యటనను టి20 సిరీస్ విజయంతో (2-1) ఘనంగా ఆరంభించినప్పటికీ, ఆ తర్వాత ఆసీస్ పుంజుకుంది. వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆతిథ్య జట్టు, టెస్టులోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది.

## ప్రియురాలితో క్రికెటర్ పృథ్వీ షా నిశ్చితార్థం



టీమిండియా యువ క్రికెటర్ పృథ్వీ షా తన జీవితంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. తన ప్రియురాలు, నటి ఆకృతి అగర్వాల్‌తో ఆదివారం అతని నిశ్చితార్థం జరిగింది. ఈ సంతోషకరమైన విషయాన్ని పృథ్వీ షా స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తూ, కొన్ని రొమాంటిక్ ఫొటోలను పంచుకున్నాడు. ఈ ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. షా పోస్ట్ చేసిన చిత్రాలలో, అతను మోకాళ్లపై కూర్చుని ఆకృతికి ఉంగరం తొడుగుతూ ప్రపోజ్ చేయడం కనిపించింది. మరో ఫొటోలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్ రింగ్స్‌ను చూపిస్తూ ఆనందంగా పోజులిచ్చారు. "మైదానంలో సిక్సర్ల నుంచి జీవితాంతం హిట్స్ వరకు. తనే నా పర్ఫెక్ట్ ఇన్నింగ్స్" అంటూ షా తన పోస్ట్‌కు క్యాప్షన్ జోడించాడు. ఈ పోస్ట్‌పై అభిమానులు, సహచర క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఐపీఎల్ 2026లో షా ప్రాతినిధ్యం వహించనున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కూడా అతనికి అభినందనలు తెలియజేసింది. లక్నోకు చెందిన ఆకృతి అగర్వాల్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, నటిగా గుర్తింపు తెచ్చుకుంది. 'త్రిముఖ' అనే కన్నడ చిత్రంతో ఆమె వెండితెరకు పరిచయమైంది. ఇటీవల ముంబైలో జరిగిన అర్జున్ టెండూల్కర్ వివాహ వేడుకలో ఈ జంట కలిసి సందడి చేసింది.




# హిస్టరీ రిపీట్

## మూడోసారి టీ20 విశ్వవిజేతగా భారత్

**నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్ చారిత్రాత్మక విజయం**

**255 పరుగుల భారీ స్కోర్‌తో కివీస్‌పై ఒత్తిడి**

**96 పరుగుల తేడాతో కివీస్‌పై భారత్ ఘనవిజయం**

**19 ఓవర్లకు కివీస్ ఆలౌట్**

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సాక్షిగా భారత క్రికెట్ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ఆవిష్కృతమైంది. 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించిన టీమ్ ఇండియా, మూడోసారి ప్రపంచ విజేతగా నిలిచి రికార్డు సృష్టించింది. గత 2024 టీ20 ప్రపంచకప్ గెలుపు జ్ఞాపకాలను గుర్తుచేస్తూ.. వేలమంది అభిమానుల 'వందేమాతరం' నినాదాల మధ్య భారత్ విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో టీ20 ప్రపంచకప్ చరిత్రలో వరుసగా రెండుసార్లు (బ్యాక్-టు-బ్యాక్) టైటిల్ నెగ్గిన మొదటి జట్టుగా, అలాగే మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఏకైక జట్టుగా భారత్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరును సాధించింది. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లు కివీస్ బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడి సిక్సర్ల వర్షం కురిపించారు. 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌ను భారత బౌలర్లు ఆది నుంచే ఒత్తిడిలోకి నెట్టారు. ముఖ్యంగా లోకల్ హీరో అక్షర్ పటేల్ పవర్‌ప్లేలోనే ఫిన్ అలెన్ వంటి ప్రమాదకర బ్యాటర్‌ను అవుట్ చేసి భారత్‌కు శుభారంభం అందించాడు. ఆ తర్వాత జస్ప్రీత్ బుమ్రా తన బౌలింగ్ మాయాజాలంతో కివీస్ ఆశలపై నీళ్లు చల్లాడు. కేవలం 15 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టిన బుమ్రా, ఒక దశలో హ్యాట్రిక్ తీసేంత పని చేశాడు. మిచెల్ సాంట్నర్, జేమ్స్ నీషమ్ వంటి సీనియర్లను తన అద్భుతమైన స్లోయర్ డెలివరీలతో బుమ్రా క్లీన్ బౌల్డ్ చేయడం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

న్యూజిలాండ్ జట్టులో టిమ్ సీఫెర్ట్ ఒక్కడే 52 పరుగులతో పోరాడినప్పటికీ, వరుణ్ చక్రవర్తి అతడిని అవుట్ చేయడంతో కివీస్ పతనం పూర్తయింది. చివరలో అభిషేక్ శర్మ బౌలింగ్‌లో జాకబ్ డఫ్ఫీ వికెట్ తీయడంతో న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. ఫీల్డింగ్‌లో కూడా భారత్ అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. ముఖ్యంగా ఇషాన్ కిషన్, తిలక్ వర్మలు పట్టిన క్యాచ్‌లు మ్యాచ్ ఫలితాన్ని శాసించాయి. ఈ విజయంతో భారత్ కేవలం టైటిల్‌ను గెలవడమే కాకుండా, టీ20 ఫార్మాట్‌లో తామే అసలైన 'బాస్' అని నిరూపించుకుంది. మ్యాచ్ ముగియగానే స్టేడియం మొత్తం బాణాసంచా వెలుగులతో, అభిమానుల కేరింతలతో హోరెత్తిపోయింది.





# విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు..

## టీ20 వరల్డ్ కప్‌లో సంజూ సరికొత్త చరిత్ర!

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సాక్షిగా ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో సంజూ శాంసన్ నయా చరిత్ర సృష్టించాడు. న్యూజిలాండ్‌పై 46 బంతుల్లో 89 పరుగులు చేసిన సంజూ, ఒకే టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. దీంతో గతంలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు.

### కోహ్లీ రికార్డు కనుమరుగు..

2014 టీ20 వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ 319 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, తాజా ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ తన మొత్తం పరుగుల సంఖ్యను 321కి చేర్చి, కోహ్లీ కంటే రెండు పరుగులు అదనంగా సాధించాడు. సంజూ ఈ ఘనతను కేవలం 5 ఇన్నింగ్స్‌ల్లోనే సాధించడం విశేషం. నిజానికి టోర్నీ ఆరంభంలో సంజూ తుది జట్టులో లేడు. అభిషేక్ శర్మ అనారోగ్యం కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే అవకాశం పొంది 22 పరుగులు చేశాడు. ఆ తర్వాత అభిషేక్ ఫామ్ కోల్పోవడంతో, ఇషాన్ కిషన్‌ను కిందకు పంపి సంజూను ఓపెనర్‌గా బరిలోకి దింపారు. మేనేజ్మెంట్ ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ జింబాబ్వేపై 24, వెస్టిండీస్‌తో క్వార్టర్ ఫైనల్‌లో 97రి, ఇంగ్లాండ్‌తో సెమీఫైనల్‌లో 89, ఇప్పుడు ఫైనల్‌లో మరో 89 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో కనీసం 250 పరుగులు చేసిన బ్యాటర్లలో సంజూ శాంసన్ అత్యధిక స్ట్రైక్ రేట్ (199.37) నమోదు చేశాడు. ఇంతటి వేగంతో పరుగులు సాధించడం ప్రపంచ రికార్డుగా నిలిచింది.

**రికార్డులు:**

ఈ టోర్నీలో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ (383 పరుగులు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే సంజూ కంటే ఫర్హాన్ ఒక ఇన్నింగ్స్ అదనంగా ఆడాడు. ఇదే మ్యాచ్‌లో టీమిండియా నంబర్ 3 బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా 25 బంతుల్లో 54 పరుగులు చేసి, తన మొత్తం పరుగులను 317కి చేర్చుకున్నాడు. ఈ జాబితాలో ఇషాన్ ఐదో స్థానంలో నిలిచాడు. సెంచరీ చేసే అవకాశాన్ని తృటిలో కోల్పోయినా, సంజూ శాంసన్ ఆడిన ఈ మెరుపు ఇన్నింగ్స్ భారత జట్టుకు పటిష్టమైన స్కోరును అందించడమే కాకుండా, కోహ్లీ వంటి దిగ్గజాల రికార్డులను సైతం తుడిచిపెట్టింది.







# డిమాండ్ చేస్తే అలాంటి డ్రెస్ వేసుకోవాల్సిందే..

ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా దక్షిణాదిలో ఓ వెలుగు వెలిగి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా బిజీ అయిన నటి ప్రియమణి. డస్కీ బ్యూటీగా కుర్రాళ్లకు సెగలు రేపిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో వరుసగా అవకాశాలు అందుకుంటుంది.. లేటెస్ట్ గా రిలీజ్ అయిన 'ఎస్ సరస్వతి' మూవీతో ప్రేక్షకులను పలకరించింది ఈభామ. వరలక్ష్మీ శరత్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించారు.

## బికినీ తప్పుకాదు..

కాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రియమణి. 'బికినీ ధరించడం తప్పుకాదు. స్టోరీకి తగినట్లుగా, ఆ పరిస్థితులకు అనుగుణమైన దుస్తులు వేసుకోవాల్సిందే. స్విమ్మింగ్ పూల్ సీన్ ఉంటే అప్పుడు చీర, జీన్స్ వంటివి ధరించలేం కదా. ద్రోణి సినిమాలో బికినీ సీన్ చేయడానికి కాస్త భయ పడ్డాను అని చెప్పింది. అయితే ఆ చిత్ర దర్శకుడు నన్ను కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారని తెలిపింది.

## విపరీతంగా ట్రోలింగ్స్

అప్పట్లో 'టషన్' సినిమాలో కరీనా కపూర్ బికినీ ధరించిన సీన్ వైరల్ కావడంతో తనను కూడా అలాగే డిఫరెంట్ గా చూపి స్తానని చెప్పాడు అని చెప్పుకొచ్చింది ప్రియమణి. అప్పటి వరకు నేను ఏ సి నిమాలోనూ బికినీ, స్విమ్ సూట్ లాంటివి వేసుకోలేదు. దాంతో ఒకసారి ట్రై చేద్దామని ఒకే చెప్పా ఈ సీన్ తర్వాత నాపై చాలా కామెంట్స్ వచ్చాయి. విపరీతంగా ట్రోలింగ్స్ చేశారని తెలిపింది.

## వరుస సినిమాలతో..

అప్పటి వరకు సాధారణ పాత్రలు చేసి న నన్ను.. ప్రేక్షకులు కొత్తగా చూడటం తోనే ఇలా జరిగింది ప్రియమణి క్లారిటీ ఇచ్చింది.. నటిగా ఉన్నప్పుడు పరిస్థితి డిమాండ్ చేస్తే అలాంటి డ్రెస్ వేసుకోక తప్పదు. అలాగని మన కంఫర్ట్ ని పక్కన పెట్టకూడదు , ఇప్పుడు బికినీ వేసుకో మంటే మాత్రం చేయను అంటూ తేల్చి చెప్పేసింది. ఇక ప్రస్తుతం ప్రియమణి నటించిన విజయ్ 'జన వాయగన్ ' రిలీజ్ కు రెడీగా ఉంది. అయితే అది కోర్టు కేసులు, సెన్సార్ వివాదంతో వాయిదా పడుతోంది. అంతే కాకుండా జీడీఎస్, గోల్మాల్ సినిమాల్లో ప్రియమణి నటిస్తోంది..

# బాక్సాఫీస్ వద్ద ఈసారి యుద్ధమే..

## 'ఉస్తాద్ భగత్ సింగ్' డబ్బింగ్ మొదలుపెట్టిన పవర్ స్టార్!

పవర్ స్టార్ పవర్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మాస్ ఎంటర్టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద తన ప్రతాపాన్ని చూపేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఈ మూవీపై అంచనాలు తారా స్థాయికి చేరాయి. ఈ సినిమా విడుదలకు కేవలం ఇక 12 రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ల వేగాన్ని అమాంతం పెంచేసింది.

## డబ్బింగ్ మొదలుపెట్టిన పవర్ స్టార్

పవన్ కళ్యాణ్ ఈ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులను ఈరోజే ప్రారంభించారు. దీనికి సంబంధించి ఒక ఫోటోను మేకర్స్ సోషల్ మీడియా పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ విపరీతంగా వైరల్ అవుతోంది. గబ్బర్ సింగ్ తర్వాత పవన్-హరీష్ కాంబినేషన్ కావడంతో, ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ డైలాగ్ డెలివరీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈసారి కేవలం వినోదం మాత్రమే కాదు.. బాక్సాఫీస్ వద్ద యుద్ధం కూడా ఉంటుంది అన్నట్లుగా హరీష్ శంకర్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.






# అప్పుడు తాత.. ఇప్పుడు నేను..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ బెంగళూరులోని కిమ్స్ ఆస్పత్రి ప్రత్యేక విభాగం భూమి పూజకు అతిథిగా హాజరయ్యారు. కన్నడిగులు ఆయనకు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను ఎన్టీఆర్‌తోపాటు ఆస్పత్రి యాజమాన్యం గుర్తు చేసుకుంది. తారక్ మాట్లాడుతూ 'కర్ణాటకకు వచ్చిన ప్రతిసారీ అమ్మమ్మ ఇంటికి వచ్చినట్లుగా ఉంటుంది. 1983 మార్చి 20వ తేదిన తాతగారు ఇక్కడ భూమి పూజ చేశారు. మళ్లీ 43 ఏళ్ల తర్వాత అదే మార్చి నెలలో నేను కూడా ఆ కార్యక్రమంలో భాగం కావడం ఆనందంగా, పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నా. తాతయ్య ఆశీస్సుల వల్లే ఇది సాధ్యమైంది. అందరూ కూడా వాహనాలను నడిపే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలి' అని అన్నారు. 25 ఏళ్ల తర్వాత తారక్ ఏంటి అని ఓ డాక్టర్ ప్రశ్నించగా 67 అంటూ నవ్వుతూ అన్నారు. యాక్టర్ కాకుండా డాక్టర్ అయితే ఏ స్పెషలిస్ట్ అయ్యేవారు అని అడగ్గా 'నాకు చిన్న పిల్లలంటే చాలా ఇష్టం. చిన్న పిల్లల డాక్టర్‌ని అయ్యేవాడిని' అని సమాధానమిచ్చారు. ఎన్టీఆర్ రాకను తెలుసుకున్న అభిమానులు ఆస్పత్రి వద్దకు భారీగా తరలివచ్చారు. కారులోంచి తారక్ అభిమానులకు అభివాదం చేశారు. చెవికి రింగ్‌తో కొత్త లుక్‌లో ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' సినిమా చేస్తున్నారు. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్నారు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861